www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 224 శుక్రవారం, ఏప్రిల్ 25, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



## ఉగ్రదాడి మృతులకు సిఎం రేవంత్ రెడ్డి నివాళి..

**హైదరాబాద్,ఏప్రిల్24:** పహల్గామ్ ఉగ్రదాడి మృతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మశాంతి కోసం బంజారాహిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో గురువారం సిఎం, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, ఎఐసిసి ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు, ఎంపిలు రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ ఉగ్రదాడిలో 28 పర్యాటకులు ప్రాణాలు కోల్పోగా.. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.కాగా, జపాన్ పర్యటన ముగించుకుని నిన్న సిఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ చేరుకున్న సిఎం రేవంత్ కు పలువురు ఎంపిలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు.



### నరమేధం సృష్టించిన వారిని

# వదలబోం

- వారికి అండదండగా ఉన్న వారినీ వదలం
- ప్రపంచదేశాలకు అర్థమయ్యేలా మోడీ హెచ్చరిక

**పాట్నా,ఏప్రిల్2:** కాశ్మీర్‌లో నరమేథం సృష్టించిన ముష్కరులను, వారికి అండగానిలిచిన వారిని వదిలి పెట్టబోమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలకు భారత్ హెచ్చరిక అర్థం అయ్యేలా ఇంగ్లీష్‌లో కూడా మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ సాధారణంగా హిందీలో ప్రసంగిస్తుంటారు. అంతర్జాతీయ వేదికలపైనా ఇదే భాషలో భారత వైఖరిని స్పష్టం చేస్తుంటారు. కానీ, నేడు బిహార్‌లో నిర్వహించిన ఓ సభలో మాత్రం అరుదైన రీతిలో ఒక్కసారిగా తన ప్రసంగాన్ని హిందీ నుంచి ఆంగ్లంలోకి మార్చారు. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. ఇంగ్లీష్‌లోనూ హెచ్చరించడం గమనార్హం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన బలమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు సూటిగా చేరవేసేందుకు ఆంగ్లంలో ప్రసంగించినట్లు- తెలుస్తోంది. ఇండియా విల్ ఐడెంటిఫై, ట్రాక్ అండ్ పనిష్ ఎవ్రీ టెర్రరిస్ట్ అండ్ దేర్ బ్యాకర్స్' అంటూ ప్రధాని మోదీ ఆంగ్లంలో స్పష్టం చేశారు. బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడతాం. ఉగ్రవాదంతో దేశ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. ఉగ్రవాదాన్ని శిక్షించకుండా వదిలిపెట్టబోం. బాధితులకు న్యాయం చేకూరేలా అన్ని విధాలా ప్రయత్నిస్తాం. ఈ విషయమై దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందని అంటూ ప్రధాని మోదీ ఇంగ్లీష్‌లో పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి వేళ భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు. కేవలం ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసేందుకే మోడీ ఆంగ్లలో ప్రసంగించినట్లు అర్థం అవుతోంది.



## స్కూటీలు..తులం బంగారం ఏమాయె

- ప్రజలు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ
- వరంగల్ పర్యటనలో కవిత విమర్శలు

**వరంగల్,ఏప్రిల్24 :** వరంగల్ గడ్డ అంటే ఉద్యమాల గడ్డని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని.. వరంగల్ లో సభ పడితే విదేశాల్లో ఉన్న వాళ్ళు కూడా వచ్చి మద్దతు తెలిపారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తు

వివరాలు 2లో

### ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా

# ఏరిపారేయాలి

- వారిటపట్ల కనికిరం చూపడంలో అర్థం లేదు
- అమాయకులను పొట్టన పెట్టుకున్న వారిని వదలకూడదు
- మధుసూధనరావు కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఓదార్పు



**నెల్లూరు,ఏప్రిల్24 :** ఉగ్రవాదుల ఏరివేతలో కనికరం ఉండరాదని, వారిని క్షమించరాదని డిప్యూటి సిం పవన్ కళ్యాణ్ అన్నారు. వారికి మతం,మానవత్వంవ లేదన్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదనరావుకు డిప్యూటీ-సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. గురువారం కావలి చేరుకున్న పవన్.. నేరుగా మధుసూదనరావు ఇంటికి వెళ్లి.. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆపై కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో కిరాతకంగా తూటాలు పేలిస్తే, దేశ వ్యాప్తంగా మధుసూదనరావుకు నివాళులర్పించారన్నారు. ఈ సంఘటనను కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేకపోతున్నారని తెలిపారు. వారితో మాట్లాడినప్పుడు... ఆయన భార్య, పిల్లలు ఏం జరిగింది.. ఎలా జరిగిందో చెప్పారన్నారు.

వివరాలు 2లో



### ఉగ్రవాద నిరోధక చర్యలకు

# పూర్తి మద్దతు

- పహల్గామ్ దాడి హేయమైన చర్య
- అఖిలపక్ష సమావేశం తీవ్రంగా ఖండన
- భవిష్యత్‌లో మళ్లీ దాడులు జరక్కుండా చర్యలు
- విపక్షాల సూచనకు ప్రభుత్వం అంగీకారం

**న్యూఢిల్లీ,ఏప్రిల్24:** ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో

వివరాలు 2లో

### గోదావరి -బనకచర్లను

# ఆపండి

- నదీ యాజమాన్య బోర్డులకు ఇఎన్‌సి లేఖ




**హైదరాబాద్,ఏప్రిల్24:** గోదా వరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు తెలంగాణ నీటిపారుదల శాఖ ఇంజనీర్-ఇన్-చీఫ్ లేఖ రాసింది. గోదావరి - బనక చర్ల లింక్ విషయంలో ఏపీ ముందు కెళ్లకుండా చూడాలని లేఖలో పేర్కొంది. ఎలాంటి అనుమతుల్లేకుండా ప్రాజెక్టు చేపడుతున్నారని గతంలో తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం తెలిపామని ఈఎన్సీ వెల్లడించింది. పనులు విభజన చట్టం, -ట్రైబ్యునల్ అవార్డులకు విరుద్ధమని... తెలంగాణకు నష్టం జరుగుతుందన్న ఈఎన్సీ తెలిపింది. ఈ నెల ఏడో తేదీన జరిగిన జీఆర్ఎంబీ సమావేశంలోనూ ఈ అంశాన్ని ప్రస్తావించా మంది. ప్రతిపాదన ఇంకా ప్రాథమిక దశలోనే ఉందని ఆ రోజు జీఆర్ఎంబీ ఛైర్మన్, ఏపీ సభ్యులు సమాధానం ఇచ్చారని తెలిపింది. కానీ, మరుసటి రోజే గోదావరి - బనకచర్ల లింక్ కోసం ఏపీ ప్రభుత్వం

వివరాలు 2లో



## తెలంగాణలో ముదురుతున్న ఎండలు

- సాధారణం కంటే పెరగనున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,ఏప్రిల్24:** తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా ఉండే వీలుందని వెల్లడించింది. ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంది. చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది. ఉత్తర, దక్షిణ ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు,

వివరాలు 2లో

### బిఆర్ఎస్ ధరణితో

# రైతులకు తీవ్ర నష్టం

- భూభారతితో పారదర్శక విధానం
- దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం
- అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం



**సిద్దిపేట,ఏప్రిల్24:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా

వివరాలు 2లో

## హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు

**హైదరాబాద్,ఏప్రిల్24:** హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు కలకలం రేపుతున్నాయి. ఏకకాలంలో ఏకంగా 13 మంది హవాలా ఆపరేటర్లపై అధికారులు దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే పలువురుని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, గతంలోనూ దేశవ్యాప్తంగా హవాలా వ్యాపారులపై ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఢిల్లీ, జైపూర్, బెంగాల్, కోల్‌కతాలోనూ దాడులు చేశారు. తనిఖీల్లో భారీ మొత్తంలో హవాలా డబ్బుని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

## తెలంగాణలో ముదురుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి)

మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

## గోదావరి -బనకచర్లను ఆపండి

(మొదటి పేజీ తరువాయి)

జలహారతి కార్పొరేషన్ ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలంగాణ ఈఎన్సీ పేర్కొంది. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి ఏపీని నిలువరించాలి. పోలవరం ప్రాజెక్టు, తాడిపూడి ఎత్తిపోతల పథకాలపై ఇందుకు సంబంధించిన ఎలాంటి టెండర్ల ప్రక్రియ చేపట్టవద్దు. కృష్ణా జలాలకు సంబంధించి - ట్రైబ్యునల్ లో వాదనలు జరుగుతు ఒడగా... జలాల మళ్లింపు కోసం ఉత్తర్వులు ఇవ్వరాదు. ఏపీ జారీ చేసిన జలహారతి కార్పొరేషన్ ఉత్తర్వులను నిలిపివేసేలా చూడాలని తెలంగాణ ఈఎన్సీ లేఖలో స్పష్టం చేసింది.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత సెర్చ్

### - ఎదురు కాల్పుల్లో జవాన్ మృతి

**శ్రీనగర్,ఏప్రిల్24:** జమ్మూ కాశ్మీర్‌లోని ఉధంపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. గురువారం ఉదయం భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో జవాను మరణించాడు. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం.. జిల్లాలోని దూదు-బసంత్‌గఢ్ ప్రాంతంలో కాల్పులు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందడంతో సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. దట్టమైన అడవి ప్రాంతం కావడంతో ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భద్రతా బలగాలు తీవ్రంగా శ్రమిస్తున్నారని.. ప్రస్తుతం ఎన్‌కౌంటర్ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు బలగాలు సెర్చ్ ఆపరేషన్ ముమ్మరం చేశారు.

## యూఎస్ పర్యటన రద్దు చేసుకుని వచ్చిన రాహుల్

**న్యూఢిల్లీ,ఏప్రిల్24:** పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ సభ్యుడు రాహుల్ గాంధీ అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు. గురువారం ఉదయం న్యూఢిల్లీలో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ-(సిడబ్ల్యూసి) సమావేశానికి రాహుల్ గాంధీ చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ అమెరికా పర్యటన రద్దు సంబంధించిన ప్రకటనను ఎక్స్ లో పోస్ట్ చేశారు. మంగళవారం జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో కనీసం 26 మంది మరణించారు. ముఖ్యంగా, పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సౌదీ అరేబియా పర్యటనను, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా అమెరికా పర్యటనను రద్దు చేసుకున్నారు.

## చంచల్‌గూడా జైలుకు అఘోరీ శ్రీనివాస్

**హైదరాబాద్,ఏప్రిల్24:** అఘోరీ శ్రీనివాస్‌ను మహిళా జైలుకు తరలించారు. ఉమెన్ ట్రాన్స్ జెండర్ కావడం తో చంచల్ గూడ మహిళా జైలుకు పోలీసులు తరలించారు. యూపీలో అరెస్ట్ చేసిన అఘోరని బుధశారం హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. అఘోరీ ప్రస్తుతం చంచల్ గూడ మహిళా జైలులో ఉన్నారు. మరో వైపు వర్షిణిని భరోసా సెంటర్‌కు తరలించినట్లు సమాచారం. రిమాండ్ నేపథ్యంలో అఘోరి శ్రీనివాస్‌ను ముం దుగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిన పోలీసులు, అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఆయనను ట్రాన్స్ జెండర్ ఫీమేల్‌గా గుర్తించారు. దాంతో కంది సబ్ జైలు అధికారులు జైలులోకి ప్రవేశానికి నిరాకరించారు. దానితో పోలీసులు శ్రీనివాస్‌ను మరోసారి వైద్య పరీక్షల కోసం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య నివేదిక ఆధారంగా ఆయనను ఏ జైలుకు తరలించాలన్న దానిపై

# ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వాళ్లు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని మండిపడ్డారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా సరే నిర్దాక్షిణ్యంగా ఏరేయాలి, మనకి కనికరం ఎక్కువైపోయింది అని అన్నారు. తాను మాట్లాడలేక పోతున్నానని.. రేపో, ఎల్లుండో మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని తెలిపారు. శుక్రవారం వైజాగ్ కూడా వెళ తున్నానని చెప్పారు. ఎంత శాడిస్టికల్‌గా, మెతడాలికల్‌గా, కోల్డ్ బ్లెడెడ్‌గా చంపేశారన్నారు. కాశ్మీర్ రెండేళ్లుగా ప్రశాంతంగా ఉందనే ఇంతటి దారుణానికి, కిరాతకానికి పాల్పడ్డారని మండిపడ్డారు. సమ్మర్‌లో షూటింగ్ కోసం కాశ్మీర్‌కు చాలా సార్లు వెళ్లానని.. అక్కడ పరిస్థితులు తనకు తెలుసన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పవన్ వెంట మంత్రులు ఆనం, నాదెండ్ల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు కావ్యా కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జాతీయనేత మధుకర్ ఉన్నారు.కాగా.. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మధుసూదన్‌రావు ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డ మధుసూదన్ ఫ్యామిలీతో కలిసి పహల్గామ్ విహారాయాత్రకు వెళ్లారు. అయితే ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అతడు మృతిచెందాడు. బుధవారం రాత్రి మధుసూదన్ మృతదేహాన్ని చెన్నై ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా కావలికి తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపించారు. ఇక పెహల్గామ్ ఉగ్రదాడిలో మరో ఏపీ వాసి కూడా ప్రాణాలు కోల్పోయాడు. విశాఖకు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఉగ్రమూకల దాడిలో మృతిచెందాడు.

# ఉగ్రవాద నిరోధక చర్యలకు పూర్తి మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన అఖిలపక్ష సమావేశం వివరాలను కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. జమ్మూకశ్మీర్ ఆర్థిక వ్యవస్థ పుంజుకుని, పర్యాటకం వృద్ధి చెందుతున్న సమయంలో స్థానిక పరిస్థితులను ప్రభావితం చేసే లక్ష్యంతోనే పహల్గాం ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటన, తదనంతరం తీసుకున్న చర్యలను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అఖిలపక్ష నేతలకు వివరించారు. ఉగ్రదాడికి దారితీసిన లోపాలు, అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యల గురించి ఇంటెలిజెన్స్ బ్యూరో, కేంద్ర హోంశాఖ అధికారులు వివరించారు. ఉగ్రవాదంపై పోరులో ప్రభుత్వం వెన్నంటే ఉన్నట్లు అన్ని పార్టీల నేతలు చెప్పారని కిరణ్ రిజిజు తెలిపారు. పార్లమెంట్ సముదాయంలోని భవనంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు- మౌనం పాటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. పహల్గాం ఉగ్రదాడిని అందరం ముక్తకంఠంతో ఖండించాం. కేంద్రం తీసుకునే ఏ చర్యకై-నా పూర్తి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చినట్లు రాహుల్ గాంధీ తెలిపారు. కశ్మీర్‌లో శాంతియుత పరిస్థితుల కోసం కేంద్రం తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశామని మల్లికార్జున ఖర్గే అన్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ప్రభుత్వం వెన్నంటే ఉన్నాం. ప్రధాని మోదీ వీలైనంత త్వరగా అన్ని పార్టీల అధ్యక్షులతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశామని టిఎంసి నేత సుదీప్ బందోపాధ్యాయ అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ప్రాంతంలో అమాయక పౌరులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్ని పార్టీల నేతలు ముక్తకంఠంతో ఖండించారు. ఈ ఘటన నేపథ్యంలో దేశ రాజకీయ వర్గాలన్నీ భద్రతా అంశంపై ఒక్కటై చర్చలకు సిద్ధమయ్యాయి. భవిష్యత్తులో ఇటు-వంటి దాడులు మరలా జరగకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలపై చర్చించారు. హోం మంత్రి అమిత్ షా ఉగ్రదాడి జరిగిన తీరును వివరాయించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ చర్యలను సమావేశంలో పాల్గొన్న నేతలకు తెలిపారు. దేశ భద్రత విషయంలో అన్ని రాజకీయ పార్టీలు ఒకటిగా ఉండాలని సమావేశం సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. మొత్తంగా ఈ సమావేశం దాదాపు రెండు గంటలు జరిగింది. ఈ సమావేశంలో ఉగ్రదాడులను అఖిలపక్ష పార్టీలు ఖండించాయి.

# స్కూటీలు..తులం బంగారం ఏమాయె

(మొదటి పేజీ తరువాయి)



చేసారు. వరంగల్ జిల్లాలో ఆమె పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఆమె ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆపై మీడియాతో ముచ్చటించారు. తెలంగాణ ఉనికిని కోల్పోతున్న సమయంలో కేసీఆర్ పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంతో అందరినీ ఒక్క తాటికి పైకి తెచ్చి తెలంగాణ ను ఉనికి కాపాడాడన్నారు. 2001లో కేసీఆర్ పెట్టిన తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల్ని మోసం చేసిందని.. స్కూటీలు ఇస్తామని విద్యార్థులు మోసం చేసారని అన్నారు. అలాగే బంగారం ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేసారని తెలిపారు. ఇలా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే మహిళలు సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. తెలంగాణ తలపై కాళేశ్వరం నిర్మించి రైతన్నకు మరోసారి ఇచ్చిన కేసీఆర్ కు మద్దతుగా రైతన్నలు పెద్ద ఎత్తున సభలో పాల్గొనలన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీలో 12 మంది చనిపోతే ఒత్తిడి మేరకు మాత్రమే తెలంగాణ ఇచ్చిందని, ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసం చేస్తుంది కుట్రలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆ కుట్రలన్నిటిని పటాపంచలు చేయాలంటే ఈ సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు. కేసిఆర్ మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించే లాగా రిజర్వేషన్ తీసుకువచ్చిన ఘనత ఉందని, ఎల్కతుర్తి సభలో ప్రత్యేక మహిళా గ్యాలరీలను ఏర్పాటు- చేస్తున్నమని, సభకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అవ్విడా తెలిపారు. కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్.. ప్రజలకు నీ మోసం ఏంటో తెలిసిపోయిందని, 16 నెలల్లోనే మీరు ఏమి చేయలేరని తెలంగాణ ప్రజలకు తేలిపోయిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకుల్లారా అవాకలు చెవాకులు పేలుస్తున్నారు. మా సభలో పల్లీలు, బఠానీలు అమ్ముకునే అంత మంది కూడా మీరు ఉండరు. అవాకులు, చివాకులు పేలిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. రూపాంతరం చెందడం అనేది సర్వసాధారణం.. టీ-ఆర్ఎస్ బీఆర్ఎస్ గా రూపాంతరం మాత్రమే చెందింది.. పార్టీ మారలేదని ఆవిడ మాట్లాడారు.

# హైదరాబాద్‌లో వరుస ఈవెంట్స్

### ● నిఘా హెచ్చరికలతో భద్రత కట్టుదిట్టం

**హైదరాబాద్,ఏప్రిల్24 :** కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర నిఘావర్గాల హెచ్చరికతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. నిఘా హెచ్చరికలతో పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకమైన ఈవెంట్లు ఉన్న తరుణంలా సెక్యూరిటీని అలర్ చేసింది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో భారత్ సమ్మిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్-2025 ఈవెంట్లు ఉండటంతో పోలీసు వర్గాలు పటిష్టమైన నిఘా ఏర్పాటు- చేస్తున్నారు. భారత్ సమ్మిట్ లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరమైన అంశాలపై చర్చ జరగనుంది. ఈ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా మిస్ వరల్డ్ పోటీ-లకు 140 దేశాల నుంచి కం-టె-స్టెంట్స్ హాజరవుతారు. ఇవన్నీ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలు కావడంతో పోలీస్ యంత్రాంగానికి సవాల్ గా మారింది. ఈ కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా హెచ్ఐసీసీ, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు-చేయను న్నారు. కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తం అయ్యింది. దీంతో కౌంటర్ ఇంటెలిజెన్స్ సహా అన్ని విభాగాలు అప్రమత్తం అయ్యాయి. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలన్న హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తోంది. ఈ క్రమంలో సీఎస్ శాంతికుమారి రాష్ట్ర పోలీస్ యంత్రాంగాన్ని అలర్ట్ చేశారు. నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేసిన సందర్భంగా డీజీపీ జితేందర్ రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులకు పలు అంశాలపై సూచనలు చేశారు. హైదరాబాద్‌లో ఇప్పటికే - టె-ర్రరిస్టుల దాడులకు గురైన ప్రాంతాలు సహా పర్యాటక ప్రాంతాల్లో భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేశారు. కౌంటర్ ఇం-టె-లిజెన్స్ ద్వారా వివరాలు సేకరిస్తున్నారు. అనుమానితులు, సమస్యాత్మక

# బిఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు. భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

# రెండుమూడు వారాల్లో కాళేశ్వరం నివేదిక

### ● సిద్ధం చేస్తున్న జస్టిస్పినాకి చంద్రఘోష్

**హైదరాబాద్,ఏప్రిల్24:** కాళేశ్వరం కమిషన్ ఫైనల్ రిపోర్టు రెండు మూడు వారాల్లో పూర్తి కానుంది. ప్రస్తుతం కమిషన్ విజిలెన్స్ రిపోర్టును స్టడీ చేస్తోంది. ఇప్పటి వరకు వివిధ కోణాల్లో ఇంజినీర్లను, నిర్మాణ సంస్థలను ప్రశ్నించి వారి వద్ద నుంచి అఫిడవిట్లను స్వీకరించిన కమిషన్ త్వరలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోపాటు- అప్పటి మంత్రులు హరీశ్ రావు, ఈటల ను ప్రశ్నించే అవకాశం ఉందని తెలుస్తోంది. అక్రమాలపై



విచారణ కోసం గత ఏడాది మార్చి 12న జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. వివిధ కారణాలతో విచారణ ఆలస్యం అవుతుండటంతో ఇప్పటికే పలుసార్లు కమిషన్ గడవును పొడిగించగా ఈ నెలాఖరుతో గడువు ముగియనుంది. ఈనేపథ్యంలో మరోసారి ప్రభుత్వం కమిషన్ గడవు పొడిగించ నున్నట్లు- సమాచారం. అయితే ప్రస్తుతం విచారణ కీలక దశకు చేరుకుంది. కమిషన్ తుది దశ విచారణను ఇవాళ ప్రారంభించింది. ఇప్పటికే అధికారులు, నిర్మాణ సంస్థలు, నిపుణులను ప్రశ్నించిన కమిషన్ దాని ఆధారంగా 400 పేజీల నివేదికను సిద్ధం చేసినట్లు- తెలిసింది. దాదాపు 90 శాతం రిపోర్టు పూర్తిచేసిన కమిషన్ ఎన్‌డీఎస్ఏ ఫైనల్ రిపోర్టు కోసం ఎదురుచూస్తున్నట్లు- సమాచారం. ఈ మేరకు తది నివేదిక కోసం ఎన్డీఎస్ఏకు మరోసారి లేఖ రాసింది. ఆ నివేదిక మరో మూడు వారాల్లో వచ్చే అవకాశం ఉంది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వానికి

# మహదేవపురంలో అక్రమ నిర్మాణం..!



### అనుమతి G+2 నిర్మాణం G+4, పెంట్ హౌజ్. నోటీసులు ఇవ్వగలం.. నిర్మాణ పనులను ఆపలేం అంటున్న టౌన్ ప్లాన్.

**కుత్బుల్లాపూర్ : ఏప్రిల్ 24 (పీపుల్స్ న్యూస్)** అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం, అక్రమ సంపాదన కు అలవాటు పడడం వలన రోజురోజుకు అక్రమ నిర్మాణాలు శరవేగంగా పూర్తి చేసుకుంటున్నాయి. జిహెచ్ఎంసి సర్కిల్ 26 గాజులరామారం పరిధిలోని మహదేవపు రంలోనే నవీన్ వైన్స్ వెనుకాల అక్రమ నిర్మాణం అధికారుల కే సవాలుగా మారింది. సదరు నిర్మాణదారుడు టౌన్ ప్లానింగ్ నుండి G+2 నిర్మాణానికి అనుమతులు తీసుకొని, ఆపై G+4 తో పాటు ఒక భారీ పెంట్ హౌస్ నిర్మిస్తున్నారు. సదరు నిర్మాణదారునికి ఇటీవల ఒక నోటీసు మాత్రమే ఇచ్చారు.

OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION — TG-bPASS

TG-bPASS - BUILDING PERMIT ORDER

To,
Smt. MADDIRALA BHAGAWATH GEETHA
W/o M. SHEKAR
PLOT NO. 155, SRI KRISHNA NAGAR COLONY, SURARAM VILLAGE, QUTHBULLAPUR MANDAL, MEDCHAL-MALKAJGIRI DIST.

| | |
|---|---|
| Application No / Permit No | 437106/GHMC/16317/2024 |
| Permit No. | 437106/8652/GHMC/2024 |
| Date | 03-10-2024 |

Sir/Madam,

Sub: Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor to an extent of 167.22 Sq.Meters (200.0 Sq.Yds)situated at Plot No: T-66, Locality: MAHADEVAPURAM RESIDENTIAL PROJECT PHASE-III, Survey No: 329/4 & 329/5, Gajularamaram(V), Gajularamaram Circle 26, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) - Building Permission-Instant Approval issued - Reg

Ref:
1. Your Application dated: 03-10-2024
2. G.O.Ms.No.168, MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | |
| 1 | Name | Smt MADDIRALA BHAGAWATH GEETHA | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey No | 329/4 & 329/5 | Plot No | T-66 |
| 2 | Approved LRS | LRS/1407/699/C-15/NZ/GHMC/2008 | | |
| 3 | Street/Road | N/A | Locality | MAHADEVAPURAM RESIDENTIAL PROJECT PHASE-III |
| 4 | Village Name | Gajularamaram | | |
| 5 | Circle Name | Gajularamaram Circle 26 | | |
| 6 | Mandal Name | Quthbullapur | | |

### 4 అంతస్తులు నిర్మించేవరకు అధికారులు నిద్రపోతున్నారా..!


మహదేవపురంలో జరుగుతున్న నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ నుండి కేవలం రెండు అంతస్తులకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. కానీ నిత్యం అటువైపే రాకపోకల కొనసాగించే టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులకు, ఇతర సిబ్బందికి రోడ్డు పక్కన నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం ఎందుకు వారి కంటపడలేదా..! లేక లంచాల మత్తులో కళ్ళు మూసుకుపోయాయా అన్న చర్చ ప్రజల్లో ఉంది. ఆదిలోనే అక్రమ నిర్మాణాలను గుర్తించి అడ్డుకోవలసిన అధికారులే అదనంగా నాలుగైదు అంతస్తులు వేసేంత వరకు అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ నిర్మాణంపై అనేక ఫిర్యాదులు అధికారులు అందినప్పటికీ నాలుగు అంతస్తులు నిర్మించిన తర్వాత ఒకే ఒక్క నోటీసు అక్రమ నిర్మాణానికి అందజేశారు. అక్రమ నిర్మాణం 80 శాతం పూర్తయిన తర్వాత నోటీసులు అందజేయడం వెనక మతలపు ఏమిటని ప్రజలు అడుగుతున్నారు. బాధ్యత కలిగిన అధికారులైతే ఆదిలోనే అక్రమ నిర్మాణాన్ని గుర్తించి నిర్మాణ పనులను నిలిపివేయాల్సిన వారు, ఏకంగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉండే సమయాలలో నోటీసులు ఇవ్వడం దీనికి సంకేతమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

### టౌన్ ప్లానింగ్ అధికారులే అక్రమార్కులకు సలహాలు..!?

అక్రమ నిర్మాణాలను కట్టడి చేయవలసిన అధికారులే... అడ్డగోలుగా డబ్బులు సంపాదించేందుకు అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారు. నామమాత్రపు అనుమతులు నిర్మాణాధరులకు ఇచ్చి, ఆపై అంతస్తుల పెంచుకోమని ఉచిత సలహాలు ఇస్తూ అడ్డదారుల్లో లక్షల్లో పోగేసుకుంటున్నారు. ఈ కారణంతోనే అక్రమ నిర్మాణాల జోలికి అధికారులు వెళ్లడం లేదని పుకారు ప్రజల్లో ఉంది. బాధ్యత కలిగిన టౌన్ ప్లానింగ్ అధికారులు అయితే ప్రభుత్వ ఆదాయానికి సహకరించాల్సిన వారు , వ్యక్తిగత ఆదాయాన్ని పెంచుకుంటూ ఆస్తులు కూడబెడుతున్నట్లు ప్రజల విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం మోపి ప్రభుత్వ ఖజానాను నింపాలని ప్రజలు కోరుతున్నారు.

### మొదటి నోటీస్ ఇచ్చాం : తుల్జా సింగ్

మహదేవపురంలో జరుగుతున్న అక్రమ నిర్మాణం తమ దృష్టికి వచ్చింది. క్షేత్రస్థాయిలో అనుమతులను పరిశీలించగా అదనంగా అంతస్తులు పెంచినట్లు స్పష్టమైనది. దీంతో మొదటి నోటీసు యజమానులకు అందజేశాము. కానీ పనులు ఆపేందుకు తమ వద్ద తగిన సిబ్బంది లేరు. అక్రమ నిర్మాణాలపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూనే ఉన్నాము. మహదేవపురం నవీన్ వైన్స్ ప్రాంతంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాన్ని స్పెషల్ ట్రాన్స్పోర్ట్ అధికారులకు పంపించాము. త్వరలో వారు అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకుంటారు.



తుల్జా సింగ్ గాజులరామారం సెక్షన్ ఆఫీసర్

## పహల్గామ్ ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య

**-రంగాపురం మాజీ ఎంపీటీసీ ఆకుతోట లక్ష్మి**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 24( పీపుల్స్ న్యూస్):** అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకొని వారి ప్రాణాలను బలిగొన్న ఉగ్ర మూకల అనాగరిక చర్య మానవత్వానికి మచ్చ అని, మతం పేరు అడిగి, అమాయక ప్రజలపై కాల్పులు జరిపిన మతోన్మాద చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు రంగాపురం మాజీ ఎంపీటీసీ ఆకుతోట లక్ష్మి అన్నారు. గురువారం ఆమె జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో గల తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉగ్రవాదం, మతోన్మాదం రెండు దేశానికి ప్రమాదకరమని, ఉన్మాదులకు మతం ఉండదని, మతం ముసుగులో ఉన్మాదంతో దేశంలో అలజడిని సృష్టించడమే వీరి లక్ష్యమని, ఇటువంటి శక్తులను కఠినంగా శిక్షించాలని ఆమె కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పఠాన్ కోట్, పుల్వామా దాడుల జాబితాలో పహల్గామ్ దాడిని చేర్చకుండా..దాడికి పాల్పడిన దోషులను అత్యంత కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ..గాయపడిన వారు తొందరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు.

## ప్రతి ఒక్కరూ దాన గుణం కలిగి ఉండాలి

**తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్**




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రతి ఒక్కరూ దాన గుణం కలిగి ఉండాలని బీసీ ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ అన్నారు. ఎన్ ఎన్ రెడ్డి టెక్స్ టైల్స్ మెయిన్స్ బోటిక్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీవారి చలివేంద్రం ప్రారంభోత్సవానికి ఆయన తో పాటు న్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ ప్రోపరేటర్ కుశల్ సింహారెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణకోటికి నీరే ఆధారం నీరు లేనిదే జీవం లేదన్నారు. మంటల మండుతున్న ఎండల్లో బాటసారులకు తాగునీరు అందిస్తున్నటువంటి కుశలసింహారెడ్డి కి అభినందనలు తెలిపారు. .ప్రతి యేటా ఈ కార్యక్రమం నిర్వహిస్తూ ఎంతో మంది దాహార్తిని తీరుస్తూ వారి నుంచి ఆశీస్సులు అందుకుంటూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. నీరును వృధా చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టాంప్ మౌలానా , నర్సింగ్ రావు , నేతాజీ నగర్ కాలనీవాసులు కె నరసింహ యాదవ్ , బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాయన్న ముదిరాజ్ , సూర్య చంద్ర రెడ్డి , ఎక్సైడ్ బ్యాటరీ సర్వర్ , కపిల్ చిట్ఫండ్ గ్రూప్ ఆఫ్ మేనేజర్స్ యాదవ్ రెడ్డి , మొగ్రి సత్తయ్య, అశోక్, రమేష్, దేవేందర్, కృష్ణ, ఓంకార్, రాఘవేందర్, రాజ్ కుమార్, కిషన్ పాల్గొన్నారు.

## అన్యాయం జరిగిన కార్మికునికి అండగా ఉంటా

**బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24, (పీపుల్స్ న్యూస్ ) :** అన్యాయం జరిగిన కార్మికునికి అండగా ఉంటానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని "రిషిక్ ఇంజనీరింగ్ సర్వీస్ శ్రీరామ్ నగర్ సూరారం" ఇండస్ట్రియల్ ఏరియా కంపెనీ లో పవన్ కుమార్ కార్మికుడు ఒక కాంట్రాక్టర్ అవినాష్ దగ్గర గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీలో పని చేసేవాడు... కంపెనీ యజమాన్యం పవన్ కుమార్ అనే హెల్పర్ కు గత నెల ఫిబ్రవరి వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేశాడు. ఫిబ్రవరి నెల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ ను అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు పవన్ కుమార్ కు రావాల్సిన ఫిబ్రవరి నెల వేత్తనం ఇప్పించడం జరిగింది... కార్మికుడు పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.

## పోలీస్ కుటుంబాల నుండి సివిల్స్ కు ఎంపికైన వారిని అభినందనలు

**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 24, (పీపుల్స్ న్యూస్ )** పోలీస్ సిబ్బంది కుటుంబాల నుండి సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన ముగ్గురిని రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ అభినందించారు. రాష్ట్ర డిజిపి కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో వీరికి మెంటార్ గా వ్యవహరించిన శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ తో పాటు సిఐడి డి.జి శిఖా గోయల్, అడిషనల్ డిజిపి అనిల్ కుమార్ , ఐజీపీలు ఎం రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సివిల్ సర్వీసెస్ లో 68వ ర్యాంకు సాధించిన జె. సాయి చైతన్య తండ్రి జె.గోవిందు డిచ్ పల్లి లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తుండగా, 225 ర్యాంకు పొందిన ఏ .కౌశిక్ నరసింహ తండ్రి ఏ.వేణుగోపాల్ డిజిపి కార్యాలయంలో డిఎస్పీగా పనిచేస్తున్నారు. 779 ర్యాంకు పొందిన టి .సూర్య తేజ తండ్రి టి .కరుణాకర్ అసెంబ్లీలో చీఫ్ మార్షల్ గా పనిచేస్తున్నారు. పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది కుమారులు సివిల్ సర్వీసెస్ కు ఉత్తమ ర్యాంక్ లతో ఎంపిక కావడం సంతోషం అన్నారు. భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే సేవ చేయాలని డిజిపి సూచించారు.వీరికి మెంటార్ గా వ్యవహరించిన అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్ మాట్లాడుతూ... 68 ర్యాంకు పొందిన జె .సాయి చైతన్య తాను అదిలాబాద్ జిల్లా ఎస్పీగా ఉన్నప్పుడు తన దగ్గర పని చేశారని, వారి అబ్బాయికి మంచిర్యాంకు రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఇతనితో పాటు టి సూర్య తేజకు కూడా తాను గత సంవత్సరం మెంటార్ గా ఉన్నానని అప్పుడు వారు ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ కి ఎంపిక అయ్యారని వివరించారు.



## చోరి కి పాల్పడుతున్న పాత నేరస్తుడు అరెస్టు





**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, ఏప్రిల్ 24, (పీపుల్స్ న్యూస్ )** ఇంట్లో ఎవరు లేని సమయంలో కిటీకి గ్రిల్స్ తొలగించి ఇంట్లో ఉన్న బంగారు,వెండి అభరణాలను దోచుకెళ్ళిన గజ దొంగను జీడిమెట్ల పోలీసులు గురువారం అరెస్టు చేసి అతని వద్ద నున్న రూ.11. 5లక్షల సోత్తు రికవరి చేసి రిమాండ్కు తరలించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, డీఐ కనకయ్యలు వివరాలను వెల్లడించారు. అపూరూపకాలనీకి చెందిన పింటూ అనే వ్యక్తి మార్చి 5వ తేదిన కుటుంబ సభ్యులతో కలిసి వారి సోంత ఊరికి వెళ్ళాడు. మరునాడు ఉదయం సీసీ కెమెరాలను పరిశీలించిన పింటూ ఇంట్లో చోరి జరిగినట్లు గుర్తించారు. వెంటనే విషయాన్ని పింటూ బావ మరిదికి తెలుపగా పింటూ బావ మరిది ఈ విషయమై 6వ తేదిన పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దొంగతనం చేసిన వ్యక్తి బేగరి వేణు గోపాల్ పై 44 కేసులు పిడి యాక్టు ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు 150 సీసీ కెమెరాలను పరిశీలించడంతో పాటు కొన్ని టెక్నికల్ ఆధారలతె దొంగతనం చేసిన వ్యక్తి వేణుగోపాల్ (26), సంపత్ సాయి (20) గా గుర్తించారు. బుధవారం సాయంత్రం వేణు గోపాల్ ను జీడిమెట్ల పోలీసులు అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి రూ.11.5 లక్షల విలువ చేసే బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. కాగా మరో నింధితుడు సంపత్ సాయి పరారీలో ఉన్నాడు. ఈ మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి వేణుగోపాల్ ను రిమాండ్కు తరలించారు. కాగా వేణుగోపాల్ ను రిబమాండ్కు తరలించారు. కాగా వేణుగోపాల్ సైబరాబాద్ పోలీస్టేషన్ పరిధిలో ఇప్పటికే 44 కేసుల్లో నింధితుడిగా ఉండగా గతంలో దుండిగల్ పీఎస్ నుంచి పీడియాక్టు ద్వారా సంవత్సరం జైలు శిక్ష అనుభవించాడు. జీడిమెట్ల పోలీసులు సైతం వేణు గోపాల్ పై పీడియాక్టు కోసం రెకమండ్ చేశారు.

## అట్టారి కాకుండా ఇండియా, పాక్ లను కలిపే సరిహద్దు ఏది




**జమ్మూ కాశ్మీర్:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రదాడి తర్వాత భారత్ పాక్ పై పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ప్రధానమంత్రి నివాసంలో జరిగిన సీసీఎస్ సమావేశం అనంతరం పాకిస్తాన్‌పై ఐదు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో ముఖ్యంగా అటారీ-వాఘా సరిహద్దును పూర్తిగా మూసేయాలని ప్రభుత్వం ఆదేశాల జారీ చేసింది. ఈ సరిహద్దులో జరిగే బీటింగ్ ది రిట్రీట్ వేడుకను కూడా నిలిపేసింది. అంతేకాకుండా, భారత్, పాక్ సరిహద్దులు కలిసే రాష్ట్రాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. అసలు పాకిస్తాన్ సరిహద్దు ఏయే రాష్ట్రాలతో కలుస్తుందో ఈ కథనంలో తెలుసుకుందాం.భారత్-పాకిస్తాన్ సరిహద్దును అంతర్జాతీయ సరిహద్దు అని కూడా పిలుస్తారు. ఇది ఉత్తరాన జమ్మూ కాశ్మీర్ నుంచి భారతదేశంలోని గుజరాత్, పాక్ లోని సింధ్ ప్రావిన్స్‌లోని జీరో పాయింట్ వరకు విస్తరించి ఉంది. భారత్ , పాక్ సరిహద్దు మొత్తం పొడవు 3323 కిలోమీటర్లు. పాకిస్తాన్‌తో సరిహద్దును పంచుకునే భారత రాష్ట్రాలు జమ్మూ-కాశ్మీర్, గుజరాత్, రాజస్థాన్, పంజాబ్. ప్రస్తుతం ఆ సరిహద్దుల వద్ద పరిస్థితి కాస్త ఉద్రుతంగా ఉంది.రాజస్థాన్ సరిహద్దురాజస్థాన్ 1035 కిలోమీటర్ల సరిహద్దు పాక్ తో కలుస్తుంది. రాజస్థాన్‌లోని నాలుగు జిల్లాలు - బార్మర్, జైసల్మేర్, గంగానగర్, బికనీర్ పాకిస్తాన్ సరిహద్దుకు దగ్గరగా ఉన్నాయి. దేశవ్యాప్తంగా భద్రతా ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని ఈ సరిహద్దులో కూడా భద్రతను కట్టుదిట్టం చేశారు. రాజస్థాన్‌లో ముప్పు పొంచి ఉందన్న అనుమానంతో సరిహద్దు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. పాక్ సరిహద్దును కలిసే అన్ని ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించారు.గుజరాత్ సరిహద్దుగుజరాత్ 512 కిలోమీటర్ల సరిహద్దు పాకిస్తాన్ తో ఉంది. గుజరాత్‌లోని కచ్ ప్రాంతంలో 508 కిలోమీటర్ల సరిహద్దు పాకిస్తాన్ సరిహద్దుకు ఆనుకుని ఉంది. ఇది పాకిస్తాన్ చుట్టూ ఉంది. ఈ సరిహద్దులో కూడా సైన్యాన్ని అప్రమత్తం చేశారు.పంజాబ్ సరిహద్దుపాకిస్తాన్ సరిహద్దుతో పంజాబ్ 547 కిలోమీటర్ల సరిమద్దును కలిగి ఉంటుంది. ఈ రాష్ట్రంలో ఆరు సరిహద్దు జిల్లాలు ఉన్నాయి. వాటిలో అమృత్‌సర్, ఫిరోజ్‌పూర్, పఠాన్‌కోట్, తరన్‌తారన్, ఫాజిల్కా, గుర్దాస్‌పూర్ ఉన్నాయి. ఇక్కడ కూడా పోలీసులు, బీఎస్ఎఫ్ అప్రమత్తం అయింది. సరిహద్దు ప్రాంతాల్లో తిరుగుతున్న అనుమానాస్పద వ్యక్తులను విచారిస్తున్నారు.లడఖ్, జమ్మూ కాశ్మీర్‌ఈ రెండు ప్రాంతాలు కూడా పాకిస్తాన్‌తో సరిహద్దును పంచుకుంటాయి. ఇక్కడ భారత్-పాకిస్తాన్ అతి పొడవైన సరిహద్దు ఉంది, దీని పొడవు 1216 కిలోమీటర్లు. జమ్మూలోని పూంచ్, రాజౌరి జిల్లాల నుండి భారత్-పాకిస్తాన్ సరిహద్దు ఉంది. దీనినే లైన్ ఆఫ్ కంట్రోల్ అని అంటారు. ఇక సైన్యం ప్రతి కదలికను నిశితంగా పరిశీలిస్తున్నారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే చర్యలు తీసుకుంటారు. భద్రతా కారణాల దృష్ట్యా జమ్మూ-కాశ్మీర్‌లోని అనేక హైవేలను కూడా మూసివేశారు.

## చంద్రుడిపైనే కన్నేసిన చైనా,రష్యా



**చైనా:** భవిష్యత్ అవసరాల కోసం చైనా , రష్యా దేశాలు ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను సిద్ధం చేస్తున్నాయి. అంతర్జాతీయ చంద్ర పరిశోధనా స్థావరం ఏర్పాటులో భాగంగా చంద్రుడిపై ఒక అణు విద్యుత్ కేంద్రాన్ని సంయుక్తంగా నిర్మించాలని ఈ రెండు దేశాలు యోచిస్తున్నాయి.చైనా పరిశోధకులు తెలిపిన వివరాల ప్రకారం, 2028 నాటికి చంద్రుడిపై స్థావరం ఏర్పాటుకు సంబంధించిన సన్నాహాలు ప్రారంభించాలని భావిస్తున్నారు. ఇలాంటి శాశ్వత లేదా దీర్ఘకాలిక స్థావరానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా అత్యంత అవసరం. ఈ అవసరాన్ని తీర్చడానికి అణు విద్యుత్ కేంద్రం అవసరమని వారు పేర్కొన్నారు.ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం అంతరిక్ష ప్రయోగాల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న రష్యాతో కలిసి పనిచేయడానికి చైనా ఆసక్తి చూపుతోంది. రష్యాకు అణు సాంకేతికత .. అంతరిక్షంలో దాని వినియోగంలో అపారమైన అనుభవం ఉంది, ఇది చంద్రుడిపై అణు విద్యుత్ కేంద్రాన్ని స్థాపించడంలో కీలకం కానుంది.అనేది బహుళ దేశాల భాగస్వామ్యంతో కూడిన ఒక ప్రాజెక్టుగా ఆవిష్కరింపబడుతోంది. చంద్రుడిపై పరిశోధనలు చేయడం, వనరులను సేకరించడం, భవిష్యత్ అంతరిక్ష యాత్రలకు ఒక వేదికను నిర్మించడం దీని లక్ష్యం. ఈ అంతర్జాతీయ సహకారంలో భాగంగానే అణు విద్యుత్ కేంద్రం ఏర్పాటు ప్రతిపాదన తెరపైకి వచ్చింది.చంద్రుడిపై అణు విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడం అనేది అనేక సాంకేతిక , కార్యాచరణ సవాళ్లతో కూడుకున్నది. అయితే, దీర్ఘకాలం పాటు చంద్రుడిపై మానవ ఉనికిని కలిగి ఉండటానికి .. పరిశోధనలు విస్తృతంగా నిర్వహించడానికి స్థిరమైన, అధిక శక్తి వనరు చాలా ముఖ్యం. ప్రస్తుతానికి సౌర ఫలకాలు చంద్రుడిపై రాత్రి సమయాల్లో (సుమారు 14 భూమి రోజులు) పనిచేయవు కాబట్టి, అణుశక్తి ఒక సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా పరిగణించ బడు తోంది.చైనా , రష్యా భాగస్వామ్యం చంద్రుడి అన్వేషణలో ఒక ముఖ్యమైన ముం దడుగా పరిగణిస్తున్నారు. ఇది అంతరిక్ష పరిశోధన రం గంలో అంతర్జాతీయ సహకారానికి తెర తీయడంతో పాటు, భవిష్యత్ చంద్ర మిషన్లకు అవసరమైన కీలక మౌలిక సదు పా యాల కల్పనకు మార్గం సుగమం చేస్తుంది.

చంద్రుడిపై అ ణు విద్యుత్ కేంద్రం ఏర్పాటు ప్రణాళికలు విజయవంతమైతే, అది మానవాళి చంద్రుడిపై మరియు అంతకు మించిన అం తరి క్షం లో తన ఉనికిని విస్తరించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తుంది.

## ఒకే జైలుకు నాటి శత్రువులు విజయవాడ జైలులో టెన్షన్



**విజయవాడ:** విజయవాడ జైలు లోపల బయట ఒకటే టెన్షన్ వాతావరణం కనిపిస్తోంది. ఒకప్పుడు కయ్యానికి కాలు దువ్విన ఇద్దరు శత్రువులు అనుకోకుండా విజయవాడ జైలులో రిమాండ్ ఖైదీలుగా ఒకేచోట ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆ ఇద్దరు ఎదురుపడితే ఏమవుతుందో అన్న టెన్షన్ ఎక్కువవుతోంది. పోలీసులు కూడా ఈ విషయాన్ని చాలా సీరియస్ గా తీసుకున్నారని అంటున్నారు.కూటమి ప్రభుత్వ చర్యలతో గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు అరెస్టు అయిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరని వేర్వేరు కేసుల్లో అరెస్టు చేసినా, ఆ ఇద్దరు ఎదురెదురుపడితే ఏమవుతుందోననే చర్చ టెన్షన్ పుట్టిస్తోంది. వాస్తవానికి ఇద్దరి నేపథ్యాలు వేరు అయినా, ఆ ఇద్దరు గతంలో నువ్వెంత అంటే నువ్వెంత అన్నస్థాయిలో సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న వంశీదే పైచేయి కావడంతో ఐపీఎస్ అధికారి పీఎస్సార్ బదిలీపై వెళ్లిపోయారు.అయితే, యాదృచ్ఛికంగా ఈ ఇద్దరు ఇప్పుడు విజయవాడ జైలులో కలుసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. కిడ్నాప్, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి, బెదరింపులు, కబ్జాల కేసుల్లో దాదాపు 70రోజులుగా వంశీ రిమాండ్ లో గడపుతున్నారు. ఇదే సమయంలో ముంబైకి చెందిన సినీ నటి కాదంబరి జెత్వానీని బెదిరించారనే ఆరోపణలతో అరెస్టు అయిన ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులును రిమాండు నిమిత్తం విజయవాడ జిల్లా జైలుకే తరలించారు. ప్రస్తుతానికి ఈ ఇద్దరు కూటమి ప్రభుత్వ బాధితులుగానే పరిగణిస్తున్నా, ఆ ఇద్దరి మధ్య గతంలో జరిగిన వివాదం చర్చనీయాంశంగా మారింది.రాష్ట్ర విభజనకు ముందు పీఎస్సార్ ఆంజనేయులు విజయవాడ కమిషనర్ గా పనిచేశారు. అప్పట్లో టీడీపీ నేత యువనేతగా యాక్టివ్‌గా పనిచేసిన వల్లభనేని వంశీతో పీఎస్సార్ కు విభేదాలు ఉండేవని చెబుతుంటారు. కమిషనర్ స్థాయిలో పీఎస్సాఆర్ మహిళలను వేధిస్తున్నారని, ప్రతిపక్షానికి చెందిన తనకు ఆయనతో ప్రాణహాని ఉందని వంశీ తీవ్ర ఆరోపణలు చేశారని గుర్తు చేస్తున్నారు. ఈ వివాదం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. దీంతో పీఎస్సార్ ఆంజనేయులు కేంద్ర సర్వీసులకు వెళ్లిపోవాల్సివచ్చిందని చెబుతున్నారు. వంశీ, పీఎస్సార్ పరస్పరం ఆరోపణలు చేసుకుని, నువ్వెంత అంటే నువ్వెంత అన్నస్థాయిలో ఢీకొట్టడంతో ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఆ ఇద్దరు తమ శత్రుత్వానికి స్వస్తి చెప్పారా? లేక పాత కక్షలు అలానే మనసులో ఉంచుకున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.శత్రువుకి శత్రువు మిత్రుడు అన్న సామెతలా ఇద్దరూ ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి శత్రువులు మారడంతో ఆ ఇద్దరి మధ్య స్నేహం చిగురించే అవకాశాలు కూడా ఉన్నాయంటున్నారు. గతం గతః అన్నట్లు ఇద్దరు పాత విషయాలను అటకెక్కించే కేసుల నుంచి బయటపడే మార్గాలు అన్వేషించాలని అభిమానులు సూచిస్తున్నారు.

## భారత్ చర్యలకు తోకముడిచిన ఉగ్రవాదులు..

### ఖాళీ అవుతున్న శిక్షణా శిబిరాలు



**పాకిస్తాన్:** పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులను చంపి పాక్ ఉగ్రవాదులు పెద్ద తప్పే చేశారు. ప్రస్తుతం వారి పరిస్థితి అధ్వాన్నంగా మారింది. భారత ప్రభుత్వం ఈ దాడికి దీటైన సమాధానం ఇచ్చేందుకు రెడీ అవుతుందన్న వార్త మన సరిహద్దులు దాటి పాకిస్తాన్‌కు చేరింది. దీంతో పాకిస్తాన్ ఆర్మీతో పాటు ఉగ్రవాదుల్లో కూడా భయాందోళనలు మొదలయ్యాయి. చాలామంది ఉగ్రవాదులు భారత సరిహద్దులు దాటి పారిపోతున్నారు.నివేదికల ప్రకారం.. లాంచ్ ప్యాడ్‌లతో పాటు జైషే మహమ్మద్ ప్రధాన శిక్షణ శిబిరం, ప్రధాన కార్యాలయం కూడా ఖాళీ అయ్యాయి. ఒకవేళ భారత్ వైపు నుంచి లాంచ్ ప్యాడ్ ల మీద వైమానిక దాడులు జరిగితే వాటిని కాపాడుకోవడానికి ఈ చర్యలు తీసుకుంటున్నారు. జైషే ఇప్పటికే తన ప్రధాన కార్యాలయాన్ని ఖాళీ చేసింది. ఇది మామూలు కార్యాలయం కాదు.. సుమారు18 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఒక పెద్ద స్థావరం. ఇక్కడ వేలాది మంది ఉగ్రవాదులు ఒకేసారి శిక్షణ పొందొచ్చు.పహల్గామ్ దాడి జరిగి 24 గంటలు గడవకముందే, భారత్ పాకిస్తాన్‌పై కఠిన చర్యలు తీసుకోవడం ప్రారంభించింది. సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపేసింది. సరిహద్దులను మూసేసింది. ఈ చర్యలన్నింటినీ చూస్తుంటే, ఎప్పుడైనా భారత్ తమపై దాడి చేయవచ్చుని ఉగ్రవాదులు భయపడుతున్నారు. అందుకే 24 గంటల్లో ప్రధాన కార్యాలయంలోని అనేక భవనాలు ఖాళీ అయ్యాయి.

జైషే కమాండర్లను కూడా వేర్వేరు సురక్షిత గృహాలకు తరలించారు. కేవలం బహావల్‌పూర్‌లోనే కాకుండా, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వా, పీఓకే నుంచి కూడా స్థావరాలు ఖాళీ అయ్యాయి. ఉగ్రదాడి జరిగినప్పటి నుండి సైన్యం, పోలీసులు నిరంతరం గాలింపు చర్యలు నిర్వహిస్తున్నారు. సైన్యం అనేక బృందాలను ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి.

# పాక్ మాజీ మంత్రి కొత్త రకం మేకపోతు గాంభీర్యం

**జమ్ముకశ్మీర్:**జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటన ఒక్కసారిగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ కాల్పుల్లో 26 మంది మృతి చెందారు. ఈ దాడిని అత్యంత తీవ్రంగా పరిగణించిన భారత ప్రభుత్వం.. దౌత్యపరంగా సంచలన నిర్ణయాలే తీసుకుంది. అంతకంటే ముందు పాక్ మాజీ మంత్రి ఎక్స్ వేదికగా రెండు పోస్టులు పెట్టారు.అవును... పహల్గాంలో ఉగ్రదాడి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిన సంగతి తెలిసిందే. ఇలా దాడి జరిగిన కొద్దిసేపటికే.. పాక్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ప్రతినిధి సంస్థ టీ.ఆర్.ఎఫ్. బాధ్యత వహించింది. మరోపక్క దాడి వెనుక ఉన్నట్లు భావిస్తున్న ముగ్గురు అనుమానితుల స్కెచ్ లను భారత భద్రతా సంస్థలు విడుదల చేశాయి.. వీరంతా పాకిస్థాన్ జాతీయులే!ఈ సమయంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇందులో భాగంగా.. దాడి చెసిన వారిని నిర్మూలించడంతోనే భారత్ ఆగదని.. సరిహద్దు అవతల నుంచి కుట్రను రూపొందించిన వారిని లక్ష్యంగా చేసుకుంటుందని పరోక్షంగా ఎవరికి వార్నింగ్ ఇవ్వాలో వారికి వార్నింగ్ ఇస్తూ ప్రతిజ్ఞ చేశారు. వారిని



వెంటాడి చంపుతామని అన్నారు.ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మాజీ మంత్రి, ఇమ్రాన్ ఖాన్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి ఫవాద్ హుస్సేన్ అన్నారు. ఈ సమయంలో ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. పాక్ రాజకీయ పార్టీలన్నీ కలిసి ఉంటామని చెబుతూ.. భారత్ యుద్ధ చర్యలు తీసుకోదని భావిస్తున్నట్లు చెబుతూ.. రెండు పోస్టులు పెట్టారు.ఇందులో భాగంగా... "పాకిస్థాన్ రాజకీయంగా విడిపోయింది కానీ.. మనం ఒక దేశ ంగా ఐక్యంగా ఉన్నాము. భారత్ మనపై దాడి చేసినా, బెదిరించినా.. అన్ని గ్రూపులు (పీఎమెల్-ఎన్, పీపీపీ, పీటీఐ, జేయూఐ)... మన మాతృభూమిని రక్షించుకోవడానికి పాక్ జెండా కింద కలిసి ర్యాలీ చేస్తారు" అని స్పందించారు.

ఇదే సమయంలో... ఉగ్రదాడి అనంతరం భారత్ లో జరుగుతున్న పరిణామాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారో ఏమో కానీ.. మోడీ సర్కార్ నుంచి సమ్యమనం ఆశిస్తూ మరో పోస్ట్ పెట్టడం గమనార్హం.ఇందులో భాగంగా... "భారత మంత్రివర్గం తన భద్రతా సమావేశాన్ని ముగించింది.. కూల్ హెడ్స్ గెలుస్తాయని, అధికారులు మీడియా ఆజ్యం పోసిన యుద్ధానికి లొంగి లక్షలాది మంది ప్రాణాలను పణంగా పెట్టరని ఆశిద్దాం" అని రాసుకొచ్చారు.

దీంతో.. లోపల భయం పెట్టుకుని పైకి ఇలాంటి కబుర్లు చెప్పడాన్ని మేకపోతు గాంభీర్యం అంటారంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు .ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే... ఈ పాక్ మాజీ మంత్రి ట్వీట్లలో ఎక్కడా పహల్గాం ఉగ్రదాడి గురించి నేరుగా ప్రస్తావించడం కానీ.. ఆ ఉగ్రదాడిని ఖండించడం కానీ.. ఇది పాక్ చర్య కాదు అని కానీ చెప్పకపోవడం గమనార్హం.

# ఇంకా అదే భ్రమల్లో వైసీపీ మార్చడం ఎవరి వల్లా కాదా



**అమరావతి:**మిన్ను విరిగి మీద పడుతుంటే.. ఎవరైనా అలెర్ట్ అవుతారు. అంతర్గత చర్చలద్వారానో.. తప్పులు సరిచేసుకోవడం ద్వారానో తమను తాము సరిచేసుకునే ప్రయత్నాలు చేస్తారు. అయితే.. ఘనత వహించిన వైసీపీ నాయకులు మాత్రం దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఎదురు దాడి చేయడం.. తప్పించుకునే పన్నాగాలు పన్నడంలోనేవైసీపీ నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. తాజాగా మద్యం కుంభకోణం వ్యవహారంలో వైసీపీకి ఉచ్చు బిగిస్తోంది.మద్యం కుంభకోణంలో వేల కోట్ల రూపాయల సొమ్ములు చేతులు మార్చడంలోను, ప్రజలను దోపిడీ చేయడంలోనూ కీలకంగా వ్యవహరించిన వారి అనుపాన్లను సర్కారు గుర్తిస్తోంది. అరెస్టులు చేస్తోంది. విచారణ కూడా ముమ్మరంగా సాగుతోంది. ఇక, ముంబైకి చెందిన నటి జత్వానీ కేసులో సీనియర్ ఐపీఎస్ అధికారి సీతారామాంజనేయులును కూడా.. సీఐడీ అధికారులు అరెస్టు చేశారు. ఆమెను ఉద్దేశ పూర్వకంగానే ఏపీకి తీసుకువచ్చి.. ఇబ్బంది పెట్టారని.. కేసులు పెట్టారని కూడా గుర్తించారు.ఈ క్రమంలోనే సీతారామంజనేయులును జైలుకుకూడా పంపించారు. ఇంత జరుగుతున్నా.. వైసీపీలో ఎక్కడా మార్పు రావడం లేదు. పైగా.. ఎదురు దాడి.. పరనిందల ప్రోగ్రామ్స్‌లోనే నాయకులు ఆరితేరు తున్నారు. ఇదంతా రాజకీయ కుట్ర, పథకాలనుంచి తప్పించుకునేందుకు ప్రభుత్వం ఆడుతున్న ఆట.. అంటూ.. వైసీపీ నాయకులు.. వ్యాఖ్యానిస్తున్నారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు సహా.. పలువురు నాయకులు ఇవే వ్యాఖ్యలు చేస్తున్నారు.అయితే.. ఇప్పటికే.. చుట్టూ ఉచ్చు బిగిస్తున్న దరిమిలా.. వాస్తవాలను గ్రహించడంలో వైసీపీ నాయకులు వెనుకబడుతున్నారన్న చర్చ జరుగుతోంది. ఇంకా ఏవో భ్రమల్లోనే బతుకుతున్నారన్న చర్చ కూడా సాగుతోంది. వాస్తవాలను గుర్తించకపోతే... ప్రజలు సైతం ఛీత్కరించుకుంటారన్న విషయం.. గత ఎన్నికల్లోనే రుజువైంది. అయినా.. వైసీపీ నాయకులు మాత్రం మారకపోవడం గమనార్హం. ఎవరికి వారు.. ఇంకా భ్రమల్లోనే ఉంటే.. ప్రజలు ఆ భ్రమల నుంచి ఎప్పుడో బయట పడ్డారని అంటున్నారు పరిశీలకులు. ఇప ్పటికైనా వాస్తవాలు గ్రహిస్తే.. చెబుతున్నారు.

# బహ్రెయిన్‌లో చిక్కుకున్న కేరళవాసికి విముక్తి..

### 42 ఏళ్ల తర్వాత కన్న కొడుకును చూసుకున్న తల్లి

**కేరళ :**జీవితాన్ని వెతుక్కుంటూ 1983లో బహ్రెయిన్ వెళ్లిన కేరళకు చెందిన గోపాలన్ కు ఊహించని కష్టం ఎదురైంది. అక్కడ ఆశ్రయం ఇచ్చిన యజమాని చనిపోవడంతో ఆయన పాస్‌పోర్ట్ కూడా పోయింది. దీంతో దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఆయన బహ్రెయిన్‌లోనే చిక్కుకుపోయారు. అయితే, 'ప్రవాసీ లీగల్' అనే సంస్థ సాయంతో ఆయన ఎట్టకేలకు ఆయన తన స్వదేశానికి తిరిగి రాగలిగారు. దీంతో 42 ఏళ్లుగా తన కొడుకు కోసం ఎదురుచూస్తున్న 95 ఏళ్ల తల్లి కళ్లలో ఆనందం నిండింది.కేరళలోని ఓ మారుమూల గ్రామానికి చెందిన గోపాలన్ చంద్రన్ మంచి జీవనోపాధి కోసం 42 ఏళ్ల క్రితం బహ్రెయిన్ వెళ్లారు. అక్కడ ఓ యజమాని వద్ద పనిచేస్తూ కొంతకాలం సంతోషంగానే



ఉన్నారు. కానీ, విధి వక్రించడంతో ఆయనకు ఆశ్రయం ఇచ్చిన యజమాని అనారోగ్యంతో మరణించారు. ఆ సమయంలో చంద్రన్ తన పాస్‌పోర్ట్‌ను కూడా పోగొట్టుకున్నారు. దీంతో ఆయనకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. పాస్‌పోర్ట్ లేకపోవడంతో స్వదేశానికి తిరిగి రాలేక, బహ్రెయిన్‌లో ఉండలేక నానా ఇబ్బందులుపడ్డాడు.

గత కొన్నేళ్లుగా చంద్రన్ బహ్రెయిన్‌లో ఒంటరిగా, నిస్సహాయంగా జీవిస్తున్నారు. ఆయన దుస్థితి 'ప్రవాసీ లీగల్' అనే స్వచ్ఛంద సంస్థకు తెలియడంతో వారు సాయం చేసేందుకు ముందుకొచ్చారు. ఈ సంస్థ బహ్రెయిన్‌లోని భారతీయ ఎంబసీతో సంప్రదించి చంద్రన్‌కు కొత్త పాస్‌పోర్ట్, ఇతర ప్రయాణ ఏర్పాట్లు చేసింది. ఎట్టకేలకు 42 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. చంద్రన్ క్షేమంగా తన స్వదేశానికి చేరుకున్నారు.40ఏళ్ల తర్వాత తన కొడుకును చూసిన 95 ఏళ్ల తల్లి ఆనందానికి అవధుల్లేవు. కళ్లనిండా నీళ్లతో కొడుకును హత్తుకుని ఆమె ఎంతో భావోద్వేగానికి లోనయ్యారు. చంద్రన్ తిరిగి రావడంతో ఆయన స్వగ్రామంలో సంబరాలు చేసుకంటున్నారు. ఇన్నేళ్ల తర్వాత మునిగిపోయారు.

# ఆడపిల్లను కనడమే పాపమా ఓ మృగాడి ఆకృత్యానికి మహిళ బలి




**కొమరంభీం జిల్లా :**వినా స్త్రీ యా జననం నాస్తి.. వినా స్త్రీ యా గమనం నాస్తి.. వినా స్త్రీ యా జీవం నాస్తి.. వినా స్త్రీ యా సృష్టి యేవ నాస్తి.. ఈ పద్య భావం అందరికీ తెలిసే ఉంటుంది. స్త్రీ లేకపోతె జననం లేదు, స్త్రీ లేకపోతె గమనం లేదు.. స్త్రీ లేకపోతె జీవం లేదు, స్త్రీ లేకపోతె సృష్టే లేదు.. పుస్తకాల్లో చదివిన దానికంటే కూడా సినిమా డైలాగ్ గానే అందరికీ బాగా గుర్తు ఉండి ఉంటుంది. కానీ మగాడి పుట్టుకకు కారణమైన స్త్రీ మూర్తిని కనడానికి మాత్రం.. కాలయముడిలా మారిపోతున్నారు కొందరు మృగాళ్లు.తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఆడపిల్లలు పుట్టడమే తప్పు.. అనేట్టు పలు ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఇటువంటి ఓ బాధాకర ఘటన తెలంగాణలోని కొమరంభీం జిల్లా కాగజ్‌నగర్ మండలం వంజిరిలో జరిగింది. గ్రామానికి చెందిన డోకే జయరామ్ అనే వ్యక్తికి ఇద్దరు భార్యలు ఉన్నారు. మొదటి భార్యకు ఒక అమ్మాయి పుట్టిన తర్వాత మగబిడ్డ కోరికతో రెండో పెళ్లి చేసుకున్నాడు. రెండో భార్య భానక్కకి కూడా ఇద్దరు అమ్మాయిలే పుట్టడంతో, అతనికి మళ్లీ నిరాశ వచ్చింది. దీంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి.

ఈ క్రమంలోనే నిన్న ( ఏప్రిల్ 23, 2025 ) రాత్రి ఇద్దరి మధ్య తీవ్ర వివాదం జరిగింది. కోపంతో జయరామ్ తన భార్య భానక్క తలపై వ్యవసాయ పనికి వాడే పలుగుతో కొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే చనిపోయింది. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు.

ఆడపిల్ల పుట్టడం అనేది శాపం కాదు.. అది ఓ గొప్ప వరం అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని పలువురు సామాజిక కార్యకర్తలు పిలుపునిస్తున్నారు. కుటుంబంలోని వారంతా ఆడపిల్లలపై గౌరవం, ప్రేమ చూపాలని కోరుతున్నారు. అప్పుడే ఇలాంటి దారుణాలు తగ్గుతాయని.. మనమంతా కలిసి ఆడపిల్లలను ఆదరించి, రక్షించాల్సిన అవసరం ఉందని పిలుపునిస్తున్నారు. గత కొన్ని ఏళ్లల్లో తెలంగాణలో ఆడపిల్లల సంఖ్య క్రమంగా తగ్గుతోందని చెబుతున్నారు. పలు జిల్లాల్లో 1000 మంది అబ్బాయిలకు 850 మంది కన్నా తక్కువ ఆడపిల్లలే పుడుతున్నారని స్పష్టం చేశారు.

# తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ ఎప్పుడో తెలుసా

**హైదరాబాద్:**తెలంగాణ ఇంటర్ బోర్డు పరీక్షల ఫలితాలను అధికారిక వెబ్‌సైట్‌లో ఇటీవల ప్రకటించింది. ఇప్పటికే సప్లిమెంటరీ పరీక్షల తేదీలు పునఃమూల్యాంకనానికి దరఖాస్తు చేసుకో వడానికి చివరి తేదీని కూడా ప్రకటించింది. అయితే.. ఒకటి లేదా రెండు సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించని విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. గత సంవత్సరం సప్లిమెంటరీ పరీ క్షలు మే 24 నుండి జూన్ 2, 2024 వరకు జరిగాయి. పరీక్షలకు దరఖాస్తు ప్రక్రియ ఏప్రిల్ 25న ప్రారంభమైంది మరియు ఫలితాలు జూన్‌లో విడుదల చేశారు.ఈ ఏడాది ఇంటర్ పరీక్షలు మార్చి 6 నుంచి మార్చి 25 వరకు జరిగాయి. మొదటి సంవత్సరం పరీక్షలు మార్చి 5న ప్రారం భమవగా, రెండవ సంవత్సరం పరీక్షలు మార్చి 6న ప్రారంభమయ్యాయి. ఫలితాలు ఏప్రిల్ 24న ప్రకటించారు. ఈ సంవత్సరం తొలి ఏడాది విద్యార్థులలో 66.89% మంది ఉత్తీర్ణులయ్యారు, రెండో ఏడాది 71.37% ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలు 2025లో బాలికలు మరోసారి అబ్బాయిల కంటే మెరుగ్గా రాణించారు. పరీక్షలకు హాజరైన 5,08,582 మంది విద్యార్థులలో 74.21% మంది బాలికలు ఉత్తీర్ణులైతే, 57.31% మంది అబ్బాయిలు ఉత్తీర్ణులయ్యారు.



మొదటి ఏడాది పరీక్షలు రాసిన 4,88,430 మంది విద్యార్థులలో 73.83% మంది అమ్మాయిలు ఉత్తీర్ణులయ్యారు, బాలురు 57.83% మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. రెండేళ్లలో అమ్మాయిల ఉత్తీర్ణత అధికంగా ఉంది. ఇంటర్ మొదటి సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ (ఉదయం 9 గంటల నుంచి 12 వరకు)మే 22 (గురువారం)... సెకండ్ లాంగ్వేజ్ పేపర్-1 మే 23 (శుక్రవారం) ... ఇంగ్లీష్ పేపర్ -1మే 24 (శనివారం)... మాథ్స్ పేపర్ -1ఏ/ బోటనీ పేపర్ -1/ పొలిటికల్ సైన్స్ పేపర్-1మే 25 (ఆదివారం)... మాథ్స్ పేపర్ - 1బీ/ జువాలజీ పేపర్ -1/ హిస్టరీ పేపర్-1మే 26 (సోమవారం)... ఫిజిక్స్ పేపర్- 1/ఎకానమిక్స్ పేపర్- 1మే 27 (మంగళవారం)... కెమిస్ట్రీ పేపర్- 1 / కామర్స్ పేపర్ 1మే 28 (బుధవారం)... పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ - 1 / బ్రిడ్జ్ కోర్సు మ్యాథ్స్ పేపర్ -1(బైపీసీ విద్యార్థులకు)మే 29 (గురువారం)... మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్- 1/జియోగ్రఫీ పేపర్- 1ఇంటర్ సెకండియర్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ ఇలా.. ( పరీక్ష మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30గంటల వరకు)మే 22 (గురువారం)... సెకండ్ లాంగ్వేజ్ పేపర్-2మే 23 (శుక్రవారం) ... ఇంగ్లీష్ పేపర్ -2మే 24 (శనివారం)... మాథ్స్ పేపర్- 2ఏ/ బోటనీ పేపర్ -2/ పొలిటికల్ సైన్స్ పేపర్-2 మే 25 (ఆదివారం)... మాథ్స్ పేపర్- 2బీ/ జువాలజీ పేపర్ - 2/ హిస్టరీ పేపర్-2మే 26 (సోమవారం)... ఫిజిక్స్ పేపర్- 2/ఎకానమిక్స్ పేపర్-2మే 27 (మంగళవారం)... కెమిస్ట్రీ పేపర్ -2 / కామర్స్ పేపర్-2మే 28 (బుధవారం)... పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2 / బ్రిడ్జ్ కోర్సు మ్యాథ్స్ పేపర్ -2(బైపీసీ విద్యార్థులకు)మే 29 (గురువారం)... మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-2/జియోగ్రఫీ పేపర్-2

# కామినేని రాయబారం ఫలించేనా



**కృష్ణాజిల్లా:**ఉమ్మడి కృష్ణాజిల్లా కైకలూరు ఎమ్మెల్యే, బీజేపీ సీనియర్ నాయకుడు కామినేని శ్రీనివాసరావు.. రాయబార రాజకీయాలు చేస్తున్నారని తెలిసింది. పార్టీ కీలక నాయ కుడితో ఆయనకు ఉన్న సంబంధ బాంధ వ్యాల నేపథ్యంలో కూటమి సర్కారులో మం త్రి పీఠం కోసం ఆయన ప్రయత్నాలు ము మ్మరంగా సాగిస్తున్నట్టు తెలుస్తోంది. దీనిపై బీజేపీలో అగ్రనాయకుడు ఒకరు జోక్యం కూడా చేసుకున్నట్టు సమాచారం. ఇది బహిరంగ రహస్యమేనని అంటున్నారు.అయితే.. క్లారిటీ రాకపోయినా.. కామినేనిని మంత్రివర్గంలోకి తీసుకుంటారన్న చర్చ మాత్రం సాగుతుండ డం గమనార్హం. 2014-19 మధ్య ఉన్న టీడీపీ-బీజేపీ ప్రభుత్వంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా కామినేని చక్రం తిప్పారు. కానీ, తాజాగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం సామాజిక వర్గాల ప్రభావం కారణంగా బీసీ నాయకుడికి బీజేపీ ఈ పదవిని ఇప్పించింది. ఇప్పుడు కూడా అదే శాఖను బీజేపీ నాయకుడు సత్యకుమార్ యాదవ్ చూస్తున్నారు.అయితే.. బీజేపీ బలమైన మద్దతు ఉన్న నేపథ్యంలో తమకు రెండు పదవులు ఇవ్వాలన్న చర్చ ఉంది. దీనిపై అంతర్గంగా కొన్నాళ్లుగా చర్చ సాగుతోంది.

## తెంచుకునే సమయం భారత్ లో పాక్ 'ఎక్స్' సస్పెండ్

**జమ్ముకశ్మీర్:**జమ్ముకశ్మీర్ లోని పహల్గాంలో పర్యాట కులపై భీకర ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడి వెనుక పాక్ ప్రేరేపిత, ప్రోత్సాహిత ఉగ్రవాదుల పనే అని భారత్ నమ్ముతోంది! ఈ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే భారత్.. పాక్ తో దౌత్య సంబంధాలకు



సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంది.ఇందులో భాగంగా... పాకిస్థాన్ ఏమాత్రం ఊహించని విధంగా, గతంలో ఎన్ని దాడులు జరిగినా భారత్ ఆ దిశగా అడుగులు వేయని విధంగా తాజాగా సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపేయాలని ఢిల్లీ నిర్ణయించింది! ఇదే సమయంలో తాజాగా మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇందులో భాగంగా పాక్ అధికారిక ఎక్స్ ఖాతాను భారత్ నిలిపేసింది!అవును... పాకిస్థాన్ ప్రభుత్వానికి చెందిన అధికారిక ఎక్స్ ఖాతాను భారత్ లో నిలిపేశారు. ఈ మేరకు భారత్ లో ఆ అకౌంట్ ను నిలిపేయాలని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ.. సోషల్ మీడియా సంస్థ ఎక్స్ ను కోరింది. ఈ అభ్యర్థనను పరిగణలోని తీసుకున్న 'ఎక్స్'.. పాకిస్థాన్ ప్రభుత్వ అకౌంట్ ను భారత్ లో సస్పెండ్ చేసింది.కాగా... పెహల్గాం ఉగ్రదాడి వెనుక పాక్ హస్తం ఉందని కేంద్రం బుధవారం పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్ పౌరులు తక్షణం భారత్ ను వీడాలను తేల్చి చెప్పింది. ఇదే సమయంలో.. ప్రత్యేక వీసాదారులు 48 గంటల్లో భారత్ ను వీడాలని ఆదేశించింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి మిక్రమ్ మిస్త్రీ వెల్లడించారు.ఇదే సమయంలో.. అట్టారీ - వాఘా ల్యాండ్ క్రాసింగ్ ను తక్షణమే మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ సిబ్బంది సంఖ్య 55 నుంచి 30కి తగ్గించింది! భారత్ లో పర్యటిస్తున్న పాకిస్థాన్ జాతీయులకు అనుమతులు రద్దు చేసింది. ఈ నేపథ్యంలోనే పాక్ అధికారిక 'ఎక్స్' అకౌంట్ ను ఇక్కడ తీసుకుంది.

## మళ్లీ మూడు రోజుల పాటు వర్షాలు..



**హైదరాబాద్:**వడదెబ్బలతో వణికిస్తున్న మండే ఎండలు, మరోవైపు వర్షాలు.. తెలంగాణలో ఇప్పుడు ఇదే వాతావరణం ఉంది. ఒకవైపు ఉష్ణోగ్రతల పెరుగుదల, ఎండల హెచ్చరి కలతో పాటు వర్షాలు కురుస్తాయని కూడా భారత వాతవరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికలు జారీ చేసింది. తెలంగాణలోని పలు జిల్లాలతో పాటు హైదరాబాద్ నగరంలో మూడు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. భారత వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం, ఏప్రిల్ 24 నుండి 26 వరకు తెలంగాణలోని పలు జిల్లాలు, హైదరాబాద్ నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. పలు ప్రాంతాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వానలు కూడా పడతాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. హైదరాబాద్ నగరంలో మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో మేఘావృత వాతావరణం ఉంటుంది. వర్షాల కారణంగా ఉష్ణోగ్రతలు కొంత తగ్గే అవకాశముంది. ఏప్రిల్ 24 నుంచి 26వ తేదీ వరకు నగరంలో వర్షం కురిసే అవకాశముంది. ఈ క్రమంలోనే ఎల్లో అలర్ట్ ప్రకటించారు. వర్షాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. సాధారణంగా ఉష్ణోగ్రతలు 36-40 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశముందని ఐఎండీ తెలిపింది.తెలంగాణలో మూడు రోజులు ఎండలతో పాటు వర్షాలు కూడా కురవనున్నాయి. యాదాద్రి, మహబూబ్ నగర్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సిద్ధిపేట, మెదక్, జనగామ జిల్లాల్లో ఈ ఆకస్మిక వర్షాలు పడే అవకాశముంది. హైదరాబాద్ నగరంలోని చాలా ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశాలున్నాయి. అలాగే, ఉత్తర తెలంగాణ జిల్లాలకు హెచ్చరికలు జారీ చేశారు.

## ఉదయం నడక.. చర్మాన్నీ మెరిపిస్తుంది

**హైదరాబాద్:**ఉదయం నడక శరీరానికి అనేక ప్రయో జనాలను చేకూరుస్తుందని మనకు తెలుసు. మొత్తం శారీరక ఆరోగ్యానికి నడక చాలా మం చిది. ఉదయం ఎండలో నడవడం వల్ల విటమిన్ డి లభిస్తుంది. వేసవిలో ఎక్కువ నీరు తాగడం వల్ల వచ్చే ఇబ్బందులను నివారిం చడానికి తెల్లవారుజామున నడక మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. కానీ నడక వల్ల చర్మ



ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని మీకు తెలుసా?చర్మ ఆరోగ్యం:ఉదయం నడక వల్ల చర్మంపై గణనీయమైన ప్రయోజనాలు కనిపిస్తాయి. ప్రతిరోజూ నడక శరీరంలో రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. శరీరంలోని అన్ని భాగాలకు రక్తం సక్రమంగా ప్రవహించడం వల్ల చర్మంలో మార్పులు వస్తాయి. ఉదయం నడకలో ఎంత చెమట పడుతుందో, అంత విష పదార్థాలు బయటకు వెళ్లిపోతాయి. విష పదార్థాలు బయటకు వెళ్లిపోవడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది.ఉదయాన్నే లేవగానే కొంతసేపు నడవడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. రోజంతా చురుగ్గా ఉంటారు. పగటిపూట చురుగ్గా ఉండటం వల్ల రాత్రి శరీరానికి విశ్రాంతి అవసరం. రాత్రి త్వరగా నిద్రపోతారు. మంచి నిద్ర చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన అంశం. జీర్ణక్రియ మెరుగుపడుతుంది: శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లకపోవడం వల్ల చర్మ ఆరోగ్యం దెబ్బతింటుంది.

## గుమ్మడికాయ జ్యూస్ లో నిమ్మరసం కలిపి తాగితే ఏమౌతుంది



**హైదరాబాద్:**ఎండాకాలంలో చాలా రకాల ఆరోగ్య సమస్యలు మనల్ని చుట్టుముడతాయి. ముఖ్యంగా శరీరం చాలా తొందరగా వేడి ఎక్కుతుంది. అంతేనా, జీవక్రియ దెబ్బతీస్తుంది. ఆకలి తగ్గిపోతుంది. దీనికి ప్రధాన కారణం ఈ సీజన్ లో శరీరం పోషకాలు కోల్పోతుంది. బాడీ డీ హైడ్రేట్ అవుతుంది.మరి, ఈ సమస్యలు తగ్గాలంటే ఒకే ఒక్క పరిష్కారం ఉంది. ప్రతిరోజూ ఉదయాన్నే బూడిద గుమ్మడికాయ జ్యూస్ తాగితే చాలు.అందులోనూ ఒక స్పూన్ నిమ్మరసం చేర్చి తాగితే మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయట. మరి, రోజూ ఈ జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో చూద్దాం..ప్రతిరోజూ ఉదయాన్నే బూడిద గుమ్మడికాయ జ్యూస్ తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్ అన్నీ బయటకు వెళ్లిపోతాయి. మన జీవక్రియను మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుంది. శరీరంలో వేడిని తగ్గిస్తుంది. బాడీని కూల్ చేస్తుంది. జీర్ణ వ్యవస్థను శుభ్రపరుస్తుంది. ఇక, ఈ జ్యూస్ లో నిమ్మకాయ రసం కూడా కలపడం వల్ల దానిలోని విటమిన్ సి, సిట్రిక్ యాసిడ్ తో జీర్ణ వ్యవస్థను శుభ్రపరిచే ప్రభావాన్ని పెంచుతుంది. అంతేకాదు, ఫ్యాటీ లివర్ సమస్యను కూడా తగ్గిస్తుంది.

## పహల్గామ్‌లో దాడి.. పాక్‌కు అమెరికా ఇచ్చిన ఆయుధాలు




**పాకిస్తాన్ :**పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో చాలా మంది భారత్ పాకిస్తాన్‌పై దాడి చేసి ప్రతీకారం తీర్చుకోవాలని కోపంతో మోదీ ప్రభుత్వాన్ని కోరుతున్నారు. పాకిస్తాన్ తరచూ ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడుతున్నందున వారు కోరుకునే దానిలో న్యాయం లేకపోలేదు. గతంలో కూడా పాకిస్తాన్ భారత్‌పై దుస్సాహసానికి పాల్పడినప్పుడల్లా తగిన గుణపాఠం చెప్పింది. ఒకప్పుడు అమెరికాతో మంచి సంబంధాలు ఉన్న పాకిస్తాన్, ఆ సమయంలో అమెరికా నుంచి అత్యాధునిక సైనిక ఆయుధాలను కొనుగోలు చేసేంది.అమెరికా పాకిస్తాన్‌కు కొన్ని పవర్ ఫుల్ ఆయుధాలను అందించింది. వాటిని ఎవరూ నాశనం చేయలేరని అమెరికా గట్టిగా నమ్మింది. కానీ, భారత్ అమెరికా ఆ వాదనలను తప్పు అని నిరూపిస్తూ ఆ ఆయుధాలను నేలకూల్చింది. ఇది ప్రపంచవ్యాప్తంగా పాకిస్తాన్‌కు అవమానాన్ని కలిగించడమే కాకుండా, అమెరికా ప్రతిష్టను కూడా దిగజార్చింది. మరి భారత్ ఒకే దెబ్బతో కూల్చివేసిన ఆ ఆయుధాలు ఏమిటో తెలుసుకుందాం.పాటన్ ట్యాంక్‌రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అంటే 1965లో భారత్-పాక్ మధ్య జరిగిన ట్యాంకుల యుద్ధం ప్రపంచంలోనే అతిపెద్ద పోరాటంగా పరిగణిస్తారు. పాకిస్తాన్ వద్ద అత్యాధునిక అమెరికన్ పాటన్ ట్యాంకులు ఉండగా, భారత్ వద్ద బ్రిటన్‌లో తయారైన సెంచూరియన్, రెండవ ప్రపంచ యుద్ధం నాటి షెర్మాన్ ట్యాంకులు మాత్రమే ఉన్నాయి. 1965 యుద్ధంలో పాకిస్తాన్ ఫస్ట్ ఆర్మ్‌డ్ డివిజన్ దాదాపు 200 ట్యాంకులతో భారతదేశంపై దాడి చేసింది. శత్రువు ట్యాంకులు, సైన్యం భారత సరిహద్దుల్లో 10-12 కిలోమీటర్ల వరకు చొచ్చుకు వచ్చేశాయి. ఆ సమయంలో భారత సైన్యం పాకిస్తాన్‌ను తరిమికొట్టింది. వీర అబ్దుల్ హమీద్ తన జీప్‌తో పాకిస్తాన్ ఎప్పటికీ నాశనం చేయలేని ఆ ట్యాంకులను పేల్చివేశాడు. ఇది ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేసింది.పీఎన్ఎస్ ఘాజీఅలాగే డిసెంబర్ 1971లో భారత్, పాక్ మధ్య యుద్ధం ప్రకటించారు. రెండు దేశాలకు చెందిన సైన్యం ముఖాముఖి నిలబడ్డాయి. ఈ యుద్ధం కేవలం ఆకాశం, భూమిలోనే కాకుండా సముద్రంలో కూడా జరిగింది. ఆ సమయంలో పాకిస్తాన్ వద్ద అమెరికా లీజుకు ఇచ్చిన అత్యాధునిక జలాంతర్గామి పీఎన్ఎస్ ఘాజీ ఉంది.

## రెంటికీ చెడ్డ రేవడులు ఏం చేస్తున్నారు



**ప్రకాశం జిల్లా:**పార్టీలు మారడం.. రాజకీయ నేతల లక్షణంగా మారిపోయిన ఈ రోజుల్లో.. ఎవరు ఏ పార్టీలో ఉన్నారన్నది.. అప్పటికి వారు కప్పుకొన్న జెం డాలను బట్టి.. అనుసరించే విధానాలను బట్టి.. నిర్ణయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికి చాలా మంది నాయకులు అలవాటు పడ్డారు. ఇలా చేసుకుని కొందరు మంత్రులుగా చలామణి అవుతున్నారు. మరికొందరు ఎటూ కాకుండా కూర్చుకుంటున్నారు. ఇలాంటివారిలో ప్రముఖం గా వినిపిస్తున్న పేరు ఆమంచి కృష్ణమోహన్ సోదరులు.ఉమ్మడి ప్రకాశం జిల్లా చీరాల, గిద్దలూరు నియోజకవర్గాలు సహా.. కొన్ని చోట్ల ఆమంచి బ్రదర్స్‌కు మంచి పేరుంది. ఇది వారిని గత ఎన్నికల వరకు కాపాడింది. 2014లో ఇండిపెండెంటుగా స్వతంత్ర పార్టీ పేరుతో పోటీ చేసినా.. ఆమంచిని విజయం దక్కించుకునే దిశగా అడుగులు వేయించింది. కానీ, 2019కి వచ్చే సరికి ఆయన పార్టీ మారారు. వైసీపీ పంచన చేరారు. కానీ, ప్రజలు అంగీకరించలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 151 సీట్లు వైసీపీకి ఇచ్చిన ప్రజలే ఆమంచికి మాత్రం చోటు పెట్టలేదు.ఇక, గత ఎన్నికల్లోనూ.. ఆమంచికి వైసీపీ టికెట్ ఇవ్వలేదు. దీంతో ఆయన బయటకు వచ్చారు. కాంగ్రెస్ పంచన చేరారు. కానీ, అక్కడ కూడా ఫలితం దక్కలేదు. అసలు ఏమీ లేని కాంగ్రెస్‌లో చేరి.. ఏదో సాధించాలని సొంత హవాతో అయినా.. గెలుపు గుర్రం ఎక్కుదామని భావించినా.. ఆయన పాచిక పారలేదు. ఆయన సోదరుడు స్వాములు(శ్రీనివాసులు) పరిస్థితి కూడా అలానే తయారైంది. ఈయన వైసీపీని కాదని.. జనసేనలోకి వెళ్లారు. కోరుకున్న టికెట్ ఇవ్వలేదన్న బాధతో బయటకు వచ్చారు.ఇప్పుడు ఈ ఇద్దరు సోదరుల పరిస్థితి అడకత్తెరలో ఉన్నట్టు వారి అనుచరులు చెబుతున్నారు. ఎటూ వెళ్ల లేని పరిస్థితి. అలాగని రాజకీయాలను వదిలేయలేని పరిస్థితి ఇద్దరు సోదరులను వెంటాడుతోంది. వెళ్లా లని అనుకుంటే.. వైసీపీ అవకాశం ఇస్తుంది. కానీ, అక్కడ చెప్పినట్టు వినాలన్న షరతు వెంటాడుతోంది. ఇది నచ్చకే బయటకు వచ్చారు. ఇప్పుడు మరోసారి వెళ్లి చేతులు కాల్చుకునే పరిస్థితి లేదు. పోనీ.. కాంగ్రెస్‌లోనే ఉందామంటే.. అసలు ఈ పార్టీ మరింత దిగజారిందన్న చర్చ ఉంది. సో.. మొత్తానికి ఆమంచి సోదరుల పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడి అయిందన్న ప్రచారం మాత్రం జరుగుతోంది.

## 'కలిమా' పారాయణం చేసి తప్పించుకున్న ప్రొఫెసర్



**జమ్ముకశ్మీర్:**జమ్ముకశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. గాయపడినవారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. మరికొంతమంది పారిపోయి తప్పించుకున్నారు. ఈ సమయంలో ఉగ్రవాది మతోన్మాదాన్ని క్యాష్ చేసుకుని ఓ ప్రొఫెసర్ తప్పించుకున్నారు. ఇందులో భాగంగా.. దాడి సమయంలో ముష్కరుడి ముందు ఆయన 'కలిమా' పారాయణం చేశారు.అవును... పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నుంచి తృటిలో తప్పించుకున్నారు అస్సాంకి చెందిన ప్రొఫెసర్. ఈ సమయంలో ఆయన తప్పించుకున్న విధానాన్ని, జరిగిన మొత్తం సంఘటనను వివరించారు. ఇందులో భాగంగా... కలిమా పారాయణం చేయడం తనకు తెలియడం కలిసివచ్చిందని.. అదే తన ప్రాణాలు కాపాడిందని ఆయన అన్నారు. మృత్యువు తనకు చాలా దగ్గరగా వెళ్లడం చూసినట్లు తెలిపారు.అస్సాం యూనివర్శిటీలోని బెంగాలీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న దేబాషిష్ భట్టాచార్య తాజాగా పహల్గాంలో తనకు ఎదురైన మరణ భయాన్ని వెల్లడించారు. ఆయన తన ఫ్యామిలీతో కలిసి బెసరన్ లోయను సందర్శించడానికి వెళ్లినట్లు తెలిపారు. ఆ సమయంలో అకస్మాత్తుగా ఉగ్రవాదులు అక్కడికి చేరుకున్నారని.. మతం ఏమిటని అడిగి కాల్చడం మొదలుపెట్టారని తెలిపారు.

## చర్లపల్లి వెళ్లాల్సిన అవసరం లేని రైళ్లు ఇవే



**సికింద్రాబాద్ :**సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను విమానాశ్రయం తరహాలో ఆధునికీక రిం చేలా పనులు జరుగుతున్నాయి. కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఈ క్రమ ంలోనే పనులకు ఆటంకం కలుగుతుందని కొన్ని ప్లాట్ ఫామ్స్ మూసేశారు. చాలా వరకు రైళ్లను నాంపల్లి, కాచిగూడ, లింగంపల్లి, చర్లపల్లికి మార్చారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి అతి తక్కువ రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. ప్రస్తుతం వేసవికాలం కావడం, సెలవులుండటంతో ఇది ప్రత్యేక రైళ్లను నడిపే సమయం. వాటినుంచి దక్షిణ మధ్య రైల్వేకు అత్యధిక ఆదాయం ప్రతి ఏడాది సమకూరుతోంది. తాజాగా 16 ప్రత్యేక రైళ్లను సికింద్రాబాద్ నుంచే అందుబాటులోకి తెచ్చారు. వీటికోసం ఇతర రైల్వేస్టేషన్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఏయే రైళ్లు సికింద్రాబాద్ నుంచి నడుస్తున్నాయనే విషయాన్ని తెలుసుకుందాం.కాచిగూడ నుంచి మధురైకి (07191) మే 12వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు ప్రతి సోమవారం ఒక ప్రత్యేక రైలు నడుస్తుంది.రామేశ్వరం నుండి కాచిగూడకు (07192) మే 14వ తేదీ నుంచి జూన్ 4వ తేదీ వరకు ప్రతి బుధవారం ప్రత్యేక రైలు నడుస్తుంది.పైన పేర్కొన్న రైళ్లు కాకుండా చర్లపల్లి నుంచి బయలుదేరే ప్రత్యేక రైళ్లు ఇవేకాకినాడ-లింగంపల్లి ప్రత్యేక రైలు (07446) ఉదయం 7.20 గంటలకు చర్లపల్లి నుంచి బయల్దేరి 9.15 గంటలకు లింగంపల్లి చేరుకుంటుంది.లింగంపల్లి - కాకినాడ ప్రత్యేక రైలు (07455) 6.30 గంటలకు లింగంపల్లి నుంచి బయలుదేరి 7.30 గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ మార్పు జూన్ 1 వరకు కొనసాగుతుంది. అలాగే చర్లపల్లి నుంచి భువనేశ్వర్ వరకు కూడా ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు.చర్లపల్లికి ప్రయాణికులు సత్వరమే చేరుకునే తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రత్యేక బస్సులను నడుపుతోంది. ఇకనుంచి ప్రతి పది నిముషాలకు ఒక బస్సు సికింద్రాబాద్ నుంచి చర్లపల్లికి బయలుదేరుతుంది. అలాగే చర్లపల్లి నుంచి సికింద్రాబాద్ వరకు కూడా ప్రతి పది నిముషాలకు బస్సు బయలుదేరుతుంది.

# అప్పుడేం చేశినవ్ స్మితా సబర్వాల్‌పై మరో నేత గరం గరం



**హైదరాబాద్:**హైదరాబాద్ కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారానికి సంబంధించి ఓ చిత్రాన్ని ఎక్స్ వేదికగా రీట్వీట్ చేయడంతో వివాదం ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌ను వీడటం లేదు. ఇప్పటికే ప్రభుత్వానికి సంబంధించిన కొందరు, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మరికొందరు ఆమెపై విమర్శలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. పోలీసులు నోటీసులు జారీ చేయడంతో వారి ఎదుట హాజరై విచారణకు సహకరించినట్లు స్మితా సబర్వాల్ వెల్లడించిన విషయం తెలిసిందే.తాజాగా, స్మితా సబర్వాల్‌పై మరో కాంగ్రెస్ నేత సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంలో బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలా మాట్లాడుతున్నారని స్మితా సబర్వాల్ ను ప్రశ్నించారు కాంగ్రెస్ నేత గజ్జెల కాంతం. అంతేగాక, ఆమెపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. 'ఆమె ఏం యాక్షన్ చేస్తుందబ్బా.. ఆమె ఐఏఎస్ అధికారిణి' అని ఆయన వ్యంగ్యంగా స్పందించారు.కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారానికి సంబంధించి ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ సోషల్ మీడియా రీట్వీట్లను ఆయన ప్రస్తావించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నాటి ప్రభుత్వ నిర్ణయాలను ఎందుకు ప్రశ్నించలేదన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో 13 లక్షల చెట్లను నరికిందని గజ్జెల కాంతం ఆరోపించారు. ఆ చెట్లను నరికి వేసినప్పుడు స్మితా సబర్వాల్ ప్రభుత్వాన్ని ఎందుకు ప్రశ్నించలేదని ఆయన నిలదీశారు. సోషల్ మీడియా పోస్టులు ఎందుకు పెట్టలేదని గజ్జెల కాంతం ప్రశ్నించారు.హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ (%ూఎఖ ఝఎఫ్ఘుతీఝశ్రీ%)కు గచ్చిబౌలి పోలీసులు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఓ ట్వీట్‌ను రీట్వీట్ చేసిన క్రమంలో ఆమెకు ఏప్రిల్ 12న పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై స్మిత ఎక్స్ వేదికగా స్పందించారు. పోలీసులకు పూర్తిగా సహకరించినట్లు స్మిత సబర్వాల్ తెలిపారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా పోలీసులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చినట్లు వెల్లడించారు. తాను రీపోస్టు చేసినట్లే రెండు వేల మంది చేసినట్లు చెప్పారు. వాళ్లందరిపైనా ఇలాంటి చర్య తీసుకుంటున్నారా? అని ప్రశ్నించారు. చట్టం అందరికీ సమానమా ఎంపిక చేసిన వారినే టార్గెట్ చేస్తున్నారా? అని స్మితా సబర్వాల్ నిలదీశారు.కంచగచ్చిబౌలిలో వన్యప్రాణుల పరిస్థితి ఇదంటూ వైరల్ అయిన నకిలీ ఫొటోను ఆమె సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేయడంతో పోలీసులు నోటీసులు ఇచ్చారు. ఈ క్రమంలో శనివారం గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు ఆమె విచారణకు హాజరై స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ తర్వాత సోషల్ మీడియా వేదికగా ఈ మేరకు స్పందించారు.ఈ నేపథ్యంలోనే స్మితా సబర్వాల్ చేసిన ట్వీట్‌పై సీఎం సీపీఆర్వో అయోధ్య రెడ్డి బోరెడ్డి కౌంటర్ ట్వీట్ చేశారు. 'ఆ ఐఏఎస్ అధికారి 'దృష్టికోణం'లో మార్పు ఎందుకొచ్చినట్లు? అధికార మార్పిడి జరిగితే అభిప్రాయాలూ మారొచ్చా?' అని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు.'అప్పుడు ఎలాంటి అనుమతులు లేకుండా అడవులను నరికేయించిన, వన్యప్రాణులను తరిమిన వీరే. . ఇప్పుడు తప్పు పట్టడంలో మర్మం ఏందో అసలు ఏడుపు వన్య ప్రాణుల కోసమా అధికారం కోల్పోయిన వారి కోసమా.ఇవీ కొన్ని ఉదాహరణలు అంటూ సీఎం సీపీఆర్వో ఘాటుగా స్పందించారు.

# సస్పెన్షన్ పై దువ్వాడ ఎమోషనల్ జగన్ నిర్ణయం



**అమరావతి:**ఏపీలో ఉత్తరాంధ్ర వైసీపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన దువ్వాడ శ్రీనివాస్ ను తాజాగా ఆ పార్టీ సస్పెండ్ చేసింది. వ్యక్తిగత కారణాలతో ఆయన్ను సస్పెండ్ చేశారు. దీనిపై ఇవాళ దువ్వాడ శ్రీనివాస్ స్పందిస్తూ ఓ వీడియో రిలీజ్ చేశారు. ఇందులో వైసీపీ నిర్ణయంపై ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఈ నెల 22న వైసీపీ తనను సస్పెండ్ చేసినట్లు చేసిన ప్రకటనపై ఆ పార్టీ ఉత్తరాంధ్ర నేత దువ్వాడ శ్రీనివాస్ స్పందించారు. వైసీపీ ప్రకటనపై తాను స్పందించాల్సిన అవసరం ఉందని భావిస్తూ వీడియో విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా వైసీపీలో ఈ హోదా తనకు ఇచ్చిన జగన్ కు ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ కోసం తాను చాలా కష్టపడ్డానని, పార్టీ గొంతై మాట్లానని, పార్టీలో ఉంటూ ప్రత్యర్థులపై విమర్శలు చేశానన్నారు. కానీ ఇప్పుడు వ్యక్తిగత కారణాలు చూపుతూ సస్పెండ్ చేశారని తెలిసిందన్నారు.ఇందుకు పార్టీ తనకు అందించిన సహకారం, రాజశేఖర్ రెడ్డితో అడుగు వేసిన తాను, జగన్ తో నడుస్తున్న తాను, తన హృదయంలో జగన్ స్థానం సుస్థిరం అన్నారు. రాజకీయ క్రీనీడలో తాను బలైనట్లు భావిస్తు న్నట్లు తెలిపారు. పాతికేళ్లుగా ప్రజా జీవితంలో ఉన్న తాను, ప్రజాసేవనే పరమావధిగా భావించిన తాను ఏరోజూ పార్టీకి ద్రోహం చేయలేదని, లంచాలు తీసుకోలేదని, అవినీతి చేయ లేదని, భూకబ్జాలు చేయలేదన్నారు.జరిగిన పరిణామాన్ని తాను స్వీకరిస్తున్నట్లు దువ్వాడ తెలిపారు. సస్పెన్షన్ అనేది తాత్కాలిక విరామమే అన్నారు. విరామం ఎరుగక పనిచేయాలన్న గురజాడ అప్పారావు చెప్పిన ఓ మాటను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాను అలాగే విరామం లేకుండా తనను నమ్ముకున్న ప్రజలు, గ్రామాల కోసం రెట్టింపు ఉత్సాహంతో పనిచే స్తానన్నారు. తన అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తన అభిమానులంతా ధైర్యంగా ఉండాలని కోరా రు.గ్రామ గ్రామాన మళ్లీ తిరుగుతానని, ప్రతీ ఇంటికి తాను వస్తానని దువ్వాడ తెలిపారు. ప్రజలతో నేరుగా సంబంధాలు ఉన్న తాను ఎవరినీ వదిలిపెట్టే పరిస్థితి లేదన్నారు. కష్టపడి పని చేస్తానని, అన్నింటికీ కాలమే తీర్పు చెప్తుందని తాను నము ్మతానన్నారు. ఇంతవరకూ ఈ గౌరవం ఇచ్చిన ప్రజలందరికీ, ముఖ్యంగా టెక్కలి ప్రజలకు సాష్టాంగ ప్రణామాలు చేస్తా నన ్నారు. ఊపిరి ఉన్నంతవరకూ మీ సేవలో నిమగ్నం అయి ఉం టానని, తన అవసరం ఎక్కడ ఉంటే అక్కడ ప్రత్యక్షమైన ప్రతీ ఒక్క రికీ ఉపయోగపడేందుకు కృషి చేస్తానన్నారు. వైసీపీలో పని చేసే అవకాశం ఇచ్చిన జగన్ కు మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

# కావలికి ఉగ్రదాడి మృతుడు మధుసూదన్ పార్థివదేహం..

### ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



**జమ్మూ కాశ్మీర్:**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో 27 మంది ప్రాణాలు కోల్పోవడం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. చనిపోయిన వారిలో ఏపీకి చెందిన వారు కూడా ఉన్నారు. ఈ దుర్ఘటనలో విశాఖకు చెందిన చంద్రమౌళి.. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇం జినీర్ మధుసూదన్‌రావు మృతి చెందారు. అయితే మధుసూదన్ భౌతికకాయాన్ని బుధవారం రాత్రి చెన్నై ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి గురువారం ఉదయం రోడ్డు మార్గంలో కావలికి తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.నేడు కావలిలో ప్రభుత్వ లాం ఛనాలతో ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. మధుసూదన్ పార్థివదేహం చూసేందుకు ప్రజలు భారీగా చేరుకుంటున్నారు. అంత్యక్రియల ఏర్పాట్లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పర్యవేక్షిస్తుండగా.. మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరి నారాయణ భౌతిక కాయానికి నివాళి అర్పించారు. అంత్యక్రియలలో జిల్లాలోని ఎమ్మెల్యేలు, అధికారులు, ముఖ్య నేతలు పాల్గొననున్నట్టు సమాచారం.ఇక ఇప్పటికే ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించారు. అంతే కాకుండా పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు.మధుసూదన్ కుటుంబ నేపథ్యం..మధుసూదన్ తండ్రి తిరుపాల్, తల్లి పద్మావతి స్థానికంగా నివసిస్తూ.. బస్టాండ్‌లో అరటిపళ్లు, టెంకాయల వ్యాపారం చేస్తున్నారు. వీరికి ముందుగా ఇద్దరు కుమార్తెలు జన్మించగా మూడో సంతానంగా మధుసూదన్‌రావు పుట్టారు. అన్నితరగతుల్లో మంచి మార్కులు తెచ్చుకున్న మధుసూదన్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. ఐబీఎం క ంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా చేరారు. వృత్తిరీత్యా 12 ఏళ్ల క్రితమే బెంగళూరులో స్థిరపడ్డ ఆయన అక్కడ సొంతింటిని కూడా నిర్మించుకున్నారు.సమ్మర్ ట్రిప్ లో భాగంగా తన భార్య, కుమార్తె, కుమారుడుతో కలసి కాశ్మీర్ పర్యటనకు వెళ్లారు. కానీ ఊహించని రీతిలో ఉగ్రవాదుల దాడిలో హతమయ్యారు. అయితే మధుసూదన్ మృతి చెందిన విషయాన్ని అతని తల్లితండ్రులకు చెప్పలేదని.. కేవలం గాయలైనట్టు చెప్పారని అంటున్నారు.

ఇక చివరికి చానిపోయాడన్న వార్త తెలియడంతో వారి కు టుంబ సభ్యులతో పాటు స్థానికంగా కూడా విషాద ఛాయలు అలుముకున్నాయి.

# తిరుమల భద్రతా లోపాలపై కేంద్రం ఆరా



**తిరుమల:**తిరుమలలో భద్రతా లోపాల పై కేంద్రం ఆరా తీసింది. కొంత కాలంగా చోటు చేసుకుం టున్న వరుస పరిణామాల పైన స్పందించాలని సూచించింది. తిరుమలలో భద్రతా వైఫల్యాల పైన తిరుపతి ఎంపీ గురుమూర్తి కేంద్రానికి ఫిర్యాదు చేసారు. తక్షణం జోక్యం చేసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన కేంద్రం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాసింది. ఈ ఫిర్యాదుల పైన పూర్తి నివేదిక ఇవ్వాలని కోరారు. తిరుమలలో భద్రత పైన ఎంపీ చేసిన ఫిర్యాదు..తీసుకుంటున్న చర్యల పైన నివేదిక ఇవ్వాలని అందులో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

కేంద్రం జోక్యం కోరుతూ తిరుమలలో వరుసగా జరుగుతున్న భద్రత వైఫల్యాలపై కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరుతూ.. ప్రధానమంత్రి, హోం మంత్రి, హోంశాఖ కార్యదర్శికి వైయస్ఆర్‌సీపీ ఎంపీ గురుమూర్తి లేఖ రాశారు. "వైకుంఠ ఏకాదశి రోజున ఆరుగురు భక్తులు తొక్కిసలాటలో చనిపోయారు. అన్నదానం క్యూ కాంప్లెక్స్‌లో భక్తులను నియంత్రించలేక తొక్కిసలాట జరిగింది. నాన్ వెజ్ పదార్థాలను కొండ పైకి తీసుకెళ్లి తిన్న ఘటనలు జరిగాయి" అని లేఖలో ఆయన పేర్కొన్నారు."మద్యం, గంజాయి మత్తులో ఓ వ్యక్తి.. సులభంగా అలిపిరి చెక్ పాయింట్‌ను దాటుకొని వెళ్లి భక్తులను గాయపరిచారు. పవిత్రమైన పాప వినాశనం డ్యామ్‌లో నిబంధనలకు విరుద్ధంగా బోట్లను తిప్పారు. మార్చి 31న మతిస్థిమితం లేని వ్యక్తి బైక్ పై తిరుమల కొండపైకి చేరుకున్న విషయాన్ని లేఖలో వివరించారు.టీటీడీ పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. దానివల్లే సమన్వయ లోపం, భద్రత లోపం తలెత్తిం దని ఎంపీ పేర్కొన్నారు. తిరుమల జాతీయ ప్రాధాన్యత కలిగిన పవిత్ర పుణ్యక్షేత్రం. వరుసగా జరుగుతున్న భద్రతా వైఫల్యంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు. భక్తుల రక్షణకు అవసరమైన భద్రతా ఏర్పాట్లను మెరుగుపర్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని, కాని రెడ్ బుక్ రాజ్యాంగంపై దృష్టి సారించిన ప్రభుత్వం పాలనపై పట్టు కోల్పోయిందని పేర్కొన్నారు.తిరుమలలో భద్రతా లోపాలు భక్తుల జీవితాలను ప్రమాదంలో పడేయడంతో పాటు, వెంకటేశ్వర స్వామి వారి ఆలయ పవిత్రతను తీవ్రంగా దెబ్బతీశాయని తెలిపారు. ప్రస్తుత టీటీడీ పాలక మండలి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. దీని పైన స్పందించిన కేంద్రం ఇప్పుడు సీఎస్ కు లేఖ రాసింది.

# కీలక వ్యాఖ్యలు చేసిన సజ్జల



**జమ్మూ కాశ్మీర్:** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో శాంతి ర్యాలీ చేపట్టారు. కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ చేపట్టారు.పార్టీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, పార్టీ ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నారాయణమూర్తి, అధికార ప్రతినిధులు కారుమూరి వెంకటరెడ్డి, శివశంకర్, నాగార్జున యాదవ్ మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, చల్లా మధుసూదన్ రెడ్డి, పుత్తా ప్రతాప్ రెడ్డి, మంగళగిరి ఇన్‌ఛార్జి దొంతిరెడ్డి వేమారెడ్డి, అనుబంధ సంఘాల నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.తాడేపల్లి కేంద్ర కార్యాలయం నుంచి భరతమాత విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అమరుల కుటుంబాలకు సంఘీబావంగా సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వైయ స్ఆర్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మీడియాతో మాట్లాడారు.

## దళితుడిపై దాడిని ఖండిస్తు జై భారత్....





**ఏర్పేడు మండలం:**తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, కృష్ణాపురం గ్రామం తిరుపతి వాస్తువులైన సుగుణమ్మ పిలుపుమేరకు ఏర్పేడు మండలం, ముసలిపేడు గ్రామ నివాసి అయిన తోకల సురేష్ కృష్ణాపురం గ్రామానికి వెళ్ళగా అక్కడ ఉన్న సర్పంచ్ ముదిరాయిలు, వారి కుమారులు, అనుచరులు సుగుణమ్మ కారును ఎందుకు ధ్వంసం చేస్తున్నారని అడగగా,, తోకల సురేష్ పైన అనుచితంగా దుర్భాషలాడుతూ మాలనా కొడకా నీకెందుకు రా అంటూ విచక్షణ రహితంగా కాళ్లు, చేతుల మీద మారణాయుధులతో విచక్షణ రహితంగా కొట్టి గాయపరిచి చంపడానికి ప్రయత్నించగా సురేష్ చేతులు రెండు విరిగినాయి, కాళ్లకు బలమైన గాయాలు అయినాయి. వెంటనే గవర్నమెంట్ రోయ్ హాస్పిటల్లో చేర్పించాము,ఈ విషయంపై తిరుపతి జిల్లా జై భారత్ టీం రజిని, మహేష్ లు రేణిగుంట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది, దీనికి సంబంధించి ప్రెస్ మీట్ కూడా అందించడం చేసాము, నిందితులకి చట్టపన్న ఎస్సీ /ఎస్టీ అటాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తుంది. జై భారత్ బాధితులకు అండగా ఉంటామని తెలియజేశాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి జిల్ల కే హెఛ్డి రజిని, మహేష్,లక్ష్మణ్...

## బాధిత కుటుంబ నికి అర్థక సహాయం అందించిన సంద్రుగు సతీష్



**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 24:**చేగుంట మండల కేంద్రంలో ఇటీవల ప్రమాద వశాత్తు చెరువు లో పడి మృతి చెందిన గోరెంట్ల వెంకటేశం కుటుంబాని సంద్రుగు సతీష్, పరామర్శిం చారు.వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు సంద్రుగు సతీష్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంద్రుగు శ్రీకాంత్,మ్యాకల రవి,శ్రీనివాస్,యశ్వంత్, వెంకటేష్, సాయికుమార్,భాస్కర్,సతీష్, ఫణి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష

**మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**



**మానకొండూర్ తేదీ 24 ఏప్రిల్:** గులాబీ జెండానే తెలంగాణకు శ్రీరామరక్ష అని ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన వస్తే బాగుండని ముక్తకంఠంతో కోరుకుంటు న్నారని,కాంగ్రెస్ ప్రభుత్వానికి 20 నెలల్లోనే ఎదురుగాలి మొదలైందని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.మండలంలోని 33 గ్రామాల నుంచి ఆర్టీసీ బస్సుల ద్వారా ఒక్కో గ్రామం నుంచి 50 మందిని సభకు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.బీఆర్ఎస్ రజతోత్సవ సభ దేశాచరిత్ర లోనే పెద్ద సభ అని, బీఆర్ఎస్ నాయకులు,అభిమానులు, ఊరూవాడా ఉప్పెనల కదిలి రావాల ని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిద్ధం వేణు, మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి బీఆర్ఎస్ నాయకులు చెరుకుపెల్లి రాజిరెడ్డి, ఉడుతల వెంకన్న, గుండ ముత్తయ్య, కముటము రాములు, ఏనుగుల బుచ్చయ్య,బిల్లవేని పర్శరాం, ఎర్రవెల్లి మల్లయ్య,గొట్టేపర్తి పర్శరాం,దోంతుల శంకర్,కొమ్ము కనకయ్య, రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడికి నిరసనగా పట్టణ కేంద్రంలో బిజెపి ర్యాలీ



**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 24:**చేగుంట మండల కేంద్రంలో బిజెపి నాయకులు నిరసన ర్యాలీ చేపట్టారు, కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ, బ్యాడ్జీలు ధరించి, జాతీయ జెండాలు, బిజెపి జండాలు పట్టుకుని నిరసన తెలిపారు, పట్టణ కేంద్రంలో పాకిస్తాన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు, అనంతరం పహిల్గాం మృతులకు సంతాపం తెలిపి, ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూపాల్, ప్రధాన కార్యదర్శి నర్సిములు,ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్ణం గణేష్ రవికుమార్,అసెంబ్లీ కో కన్వీనర్ గోవిందు, టెలికాం బోర్డు మెంబర్ బాలచందర్, బీజేవైఎం మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్,గొల్లపల్లి మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, మాజీ సర్పంచ్ రఘువీర్ రావు, హరి శంకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాత, మండల మహిళా అధ్యక్షురాలు లావణ్య,కావేటి వెంకటేష్, జుకంటి శోభన్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జి.ఎం కు కృతజ్ఞతలు తెలిపిన డిప్యూటేషన్ ఉద్యోగులు...



**సత్తుపల్లి ఏప్రిల్ 24:**సింగరేణి స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం నుండి డిప్యూటేషన్ పై సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి,కిష్టారం ఓసి,జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్ వచ్చే విధంగా తగు చర్యలు తీసుకున్న జనరల్ మేనేజర్ శాలెం రాజు గారికి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగులు అదేవిధంగా డిప్యూటేషన్ ఉద్యోగు లకు స్పెషల్ ఇన్సెంటివ్ ఇప్పించుటకు సహకరించిన కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి. యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ కు సత్తుపల్లి ఉద్యోగులు,నాయకులు , కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి

**బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనంజయ నాయుడు డిమాండ్**



**నడిగూడెం :**త్వరలో కేంద్రం చేపట్టనున్న జనగణన లో కులగణన చేపట్టి ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళధనుంజయ నాయుడు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో బీసీ నాయకులతో కలిసి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో.... ఐదు శాతం కూడా లేని వారికి పది శాతం రిజర్వేషన్ కల్పించడం ఏమిటని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లు శాపంగా మారాయని 2021 నుంచి జీవో నెంబర్ 33 ద్వారా తెలంగాణలో ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ అమలు కావడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాజకీయా లను గత కొంత కాలంగా నిశితంగా పరిశీలిస్తే.... బీసీ ఉద్యమా లు ఊపందుకున్న విషయం స్పష్టం అవుతుందని, గతంతో పోలిస్తే బీసీల మధ్య మానసికమైన ఐక్యత ఏర్పడిందని అది ఉద్యమ రూపం దాల్చితే ఫలితాలు ఎంతో సంతృప్తికరంగా ఉంటాయని, బీసీ ఉద్యమం అంటే ఏ ఒక్కరికో వ్యతిరేక ఉద్యమం కాదని అది కేవలం బీసీల హక్కుల సాధన కోసం చేస్తున్న ఉద్యమాలు అని, ఇప్పుడు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అలాగే అన్ని రాజకీయ పార్టీలు అన్నీ బీసీ ఉద్యమకారులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి జనగణలలో కుల గణన చేపట్టి ఏ జనాభా నిష్పత్తి ఎంత ఉంటే వారికి అంతే నిష్పత్తిలో రాజకీయ రిజర్వేషన్ ఏర్పాటు చేయడమే పరిష్కారం మార్గం అని అలా చేయకపోతే ఈ స్వతంత్ర భారతదేశంలో ఓబీసీలు మోసపోయిన ప్రజలు గానే చరిత్రలో మిగిలిపోతారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో త్వరలో అన్ని జిల్లాల్లో జనగణనలో కులగణన చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించనునట్లు ధనుంజయ నాయుడు తెలిపారు. ఆయన వెంట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఇనుగుర్తి వెంకటరమణాచారి నియోజకవర్గ అధ్యక్షుడు నిగిడాల వీరయ్య మహిళా విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు మండవ నాగమణి నాయకులు యలగొండ నాగేశ్వరరావు ఉన్నారు

## హిందూ సమాజాన్ని కాపాడండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ కు వినతిపత్రం..



**తిరుపతి జిల్లా:**సీఎం చంద్రబాబు నాయుడు మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి పొన్నా రవికుమార్. జాన్ బెన్నీ లింగం అనే క్రిస్టియన్ పాస్టర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మేం తలుచుకుంటే ఏమైనా చేయగలము అనే సంకేతాలను ఇస్తు హిందూ సమాజాన్ని ఊచ కోత కోస్తామని బెదిరిస్తున్నాడు. విభజిత కష్టాల్ని ఇప్పుడిప్పుడే అధిగమిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో మతాల మధ్య చిచ్చుపెట్టి శాంతియుత వాతావరణా న్ని కలుషి తం చేసి రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవ డానికి మతం ముసుగులో ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు అలాం టి మత ప్రచారం చేసే జాన్ బెన్నీ లింగం మరియు అజయ్ కుమార్ వీళ్లకు గల గత నేరచరిత్ర దృశ్య ముఖ్యమంత్రి మరియు హిందువులపై హిందూ సమాజానికి ఉన్న ముప్పును తొలగించడానికి తగిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరడమైనది. ఇందుకు స్థానిక తిరుచానూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ గారు స్పందించి మాపై ఆఫీసర్లతో మాట్లాడి వాళ్ల మీద కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ పాడిపేట పంచాయితీ ప్రధాన కార్యదర్శి పొన్న రవికుమార్, బిజెపి మండల అధ్యక్షులు విజయకుమార్, ముని కృష్ణారెడ్డి, జానకిరామ్, మునికృష్ణ నాయుడు, శ్రీనివాసులు నాయుడు, కమలాకర్ రాజు, శాంతి రెడ్డమ్మ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలి

**..... వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విజయలక్ష్మి**



**నేరేడుచర్ల :**దేశభద్రతకు పెను సవాల్ గా మారిన ఉగ్రవాదాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూకటి వేళ్లతో పెకిలించాలని వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి డిమాండ్ చేశారు.గురువారం సాయంత్రం నేరేడుచర్లలో వాసవీ మరియు వనితా క్లబ్ ల ఆధ్వర్యంలో పహల్గామ్ లో టూరిస్టులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులను నిరసిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ఉగ్ర మూకలు సైనికుల ముసుగులో టూరిస్టుల వద్దకు వచ్చి కాల్పులు జరిపి 27 మంది అమాయకులను పొట్టన పెట్టుకోవడం పిరికి పందల చర్య అని అభివర్ణించారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను పట్టుకొని ఉరితీయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టి ఉగ్రవాదాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణ ,డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్తా లక్ష్మణ్, జిల్లా సాంప్రదాయాల ఇన్చార్జి వీరవల్లి శ్రీలత, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీ నరసింహారావు, వాసవి మరియు వనిత క్లబ్ అధ్యక్షులు ఐత సుమన్ గరిణె జ్యోతి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు, సభ్యులు మురారి శెట్టి రమేష్, గుండా సత్యనారాయణ, ఊటుకూరు నటరాజ్, గజ్జల కోటేశ్వరరావు, పాల్వాయి గోపాలకృష్ణ, నీలా శ్రీనివాస్, పివిటి, గరిణె వాసు, గుంటూరు శ్రీను, వీరవల్లి కోటేశ్వరరావు, మా శెట్టి మోహన్, కట్టమూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల కాల్పుల వెనుక పాకిస్తాన్ కుట్ర

**హిందూ ముస్లింల పేరిట మారణ హెూమం సృష్టించేందుకు పన్నాగం**
**పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి**



**పులివెందుల:**భారత పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిగిన ఘటనలో దాని వెనుక పాకిస్తాన్ హస్తము ఉందని పిసిసి డెలిగేట్ వేలూరు శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పులివెందుల పట్టణం లోని వారి కార్యాలయంలో మాట్లాడుతూ కాశ్మీర్ లో జరిగినటువంటి టెర్రరిస్ట్ దాడిలో దాదాపు 30 మంది యాత్రికులు మరణించడం చాలా బాధాకరం అని అన్నారు.గత 5రోజుల క్రితమే పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్ పాకిస్తాన్ ఓవర్సీస్ సమ్మెట్ స్టేట్ మెంట్ చూస్తే భారతదేశాన్ని ఏ విదంగా అస్థిరపర్చాలని కుట్ర కనబడుతుం దన్నారు. హిందువులు, ముస్లింలు కలిసి ఉండలేరు అని పాకిస్తాన్ లో అన్న మాటలను ఈరోజు కాశ్మీర్ లో టెర్రరిస్ట్ దాడుల ద్వారా రుజువుచేయాలని చూస్తున్నారన్నారు. కాబట్టి భారతదేశ ప్రజలందరు ఖండించాల్సిన అవసరం వచ్చిందన్నారు. "బటేంగే తో కటేంగే" అనేది ఇవాలా నిజం అని యాత్రికులను ఏ మతం అని అడిగి మరి చంపడం ద్వారా హిందూ ముస్లింల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కుట్ర కనబడుతుందన్నారు. కాబట్టి పాకిస్తాన్ లాంటి శక్తులు మన దేశాన్ని మతాల పేరు మీద విభజించాలని చూస్తున్నారు అన్నారు మృతుల కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల అండగా నిలబడాలని ఉగ్రవాదం పోరుపై యావత్ భారతదేశం కలిసికట్టుగా పోరాల్సిన అవసరం ఉందని, భవిష్యత్తులో ఇలాంటి ఘటన జరగకుండా, అమాయక ప్రజల ప్రాణాలు కోల్పోకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## జమ్ము కాశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

**ఐఎఫ్ టియు జాతీయ కన్వీనర్ షేక్ షావలి**



**మేడ్చల్ జవహర్ నగర్ :**జమ్మూకశ్మీర్ లోని, పహల్గాం, బైసారన్ లో మంగళవారం రోజున పర్యాటకులపై లష్కర్ ఏ తోయిబా అనుబంధ సంస్థ రెసిస్టేన్స్ ఫ్రంట్ అనే ఉగ్రవాద సంస్థ జరిపిన కాల్పులను భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ) జాతీయ కన్వీనర్ షేక్ షావలి నేడొక పత్రిక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. 28 మందిని పొట్టన పెట్టుకొని, 20 మంది తీవ్ర గాయలకు కారణమైన మతోన్మాద ఉగ్రవాదుల చర్యలు ఏ రూపంలో ఉన్న తీవ్రంగా ఖండించాలని ప్రజలు, ప్రజాస్వామిక వాదులకు విజ్ఞప్తి చేశారు. మతం ముసుగులో ఇలాంటి అమానుష, దుర్మార్గమైన రెచ్చగొట్టే చర్యలతో ఉన్మాద, పైశాచిక దాడులకు పాల్పడుతున్న ఉగ్ర మూకలకు వ్యతిరేకంగా యావత్ ప్రజానీకం సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఉగ్ర దాడిలో మరణించిన కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని పంపిన పత్రిక ప్రకటనలో తెలియజేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు, ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలను అన్నిరకాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పర్యాటకులకు సరైన భద్రతా సౌకర్యాలను కల్పించడంలో విఫలమైన కేంద్ర మంత్రి అమిత్ షా నే నైతిక బాధ్యత వహించి, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## కామ్రేడ్ సంజయ్ మృతికిసంతాపం ప్రకటించిన సత్తుపల్లి సిపిఐఎంఎల్(మార్క్సిస్ట్-లెనినిస్ట్)మాస్ లైన్




**సత్తుపల్లి ఏప్రిల్ 24:**అమర్లపూడి శరత్ మాట్లాడుతూ శుక్రవారం పొలిట్ బ్యూరో సభ్యుడు టీ యు సి ఐ కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ సంజయ్ సింఘ్వి ముంబైలోని హిందూజా ఆసుపత్రిలో మరణించారన్నారు. ఆయన మృతికి సంతాపం ప్రకటించారు.ఈ సందర్భంగా టియుసిఐ జిల్లా కోశాధికారి ఏ శరత్ మాట్లాడుతూ ఆయన ఇంటర్నేషనల్ కోఆర్డినేషన్ ఆఫ్ రివల్యూషనరీ పార్టీస్ అండ్ ఆర్గనైజేషన్స్ (ఐ కార్) యొక్క ఆసియా కో-ఆర్డినేటర్ సేవలందించి అసలైన కు అంతర్జాతీయ సంబంధాలను నెలకొల్పారని అన్నారు . కాకర్లపల్లి హమాలీ కార్మికులతో నివాళు లర్పించడం జరిగింది.ప్రారంభం నుండి ఆయన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (TUCI) జనరల్ సెక్రటరీగా ఉన్నారు. కామ్రేడ్ సంజయ్ 40 సంవత్సరాలకు పైగా విప్లవాత్మక కమ్యూనిస్ట్ ఉద్యమంలో చాలా చురుకుగా ఉన్నారు.కామ్రేడ్ సంజోయ్ మరణం మన కార్మిక ఉద్యమానికి మరియు మన దేశ విప్లవాత్మక కమ్యూనిస్ట్ ఉద్యమానికి మరియు అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర నష్టం. వాటిల్లుతుందని అన్నారు ఆయన మృతికి టి యు సి ఐ సత్తుపల్లి ఏరియా కమిటీ నుంచి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తోంది, కామ్రేడ్ సంజయ్ కలను నెరవేర్చడానికి క కార్మిక వర్గం దృఢ నిశ్చయంతో ప్రమాణం చేయాలని - స్వేచ్ఛాయుత, స్వతంత్ర, ప్రజాస్వామ్య మరియు సోషలిస్ట్ భారతదేశం. నెలకొల్పటమే సంజయ్ సింగ్ కి ఇచ్చే నిజమైన ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ వాసం శ్రీను మట్టా కృష్ణ అంజి అంజన్ రావు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

# కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ

## జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ నిరసన దీక్ష



**రావులపాలెం:**డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజ కవర్గం రావులపాలెం మండలంలో కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో గురు వారం రావులపాలెంలో నిరసన దీక్షలు చేపట్టారు. జనసేన పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మూడు రోజులపాటు చేపట్టిన నిరసన లలో భాగంగా రావులపాలెంలో కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ అధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ముందుగా ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి తాపం తెలియజేసి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబాలుమృతుల కుటుంబాలకు ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని బండారు శ్రీనివాస్ తెలిపారు.దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు దాడి చేసిన వారిని గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నేత బండారు సంజీవ్, కొత్తపేట రావుల పాలెం ఆత్రేయపురం ఆలమూరు మండలాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో మృతులకు సంతాపం తెలిపిన ఎమ్మెల్యే సత్యానందరావు




**కొత్తపేట:**డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట మండలం కాశ్మీర్ పహల్ గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి వాడపాలెం కార్యాలయం వద్ద కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సంతాప సభ నిర్వహిం చారు.మృతుల కుటుంబాలకు ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు.అలాగే మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సత్యానందరావు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష ఫలితాలలో కోట నందూరు జడ్.పి.హెచ్ స్కూల్ మండల ఫస్ట్ లంక పూర్ణిమ.





**కోటనందూరు:**10వ తరగతి పరీక్ష ఫలితాలలో కోటనందూరు మండలంలో లంక పూర్ణిమ 581 మార్కులతో ప్రథమ స్థానం సాధించింది. కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం, కోటనందూరు మండలం కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదివిన పూర్ణిమ కు మండల ఫస్ట్ రావడంతో హై స్కూల్ చైర్మన్ చొదక శ్రీను, ప్రధానోపాధ్యాయుడు ఎస్ వేణు గోపాల్,ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారుఈ సందర్భం గా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ కోటనందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 97 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 85 మంది ఉత్తీర్ణులైనట్లు వీరిలో ఏడుగురు విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించినట్లు తెలియజేశారు. లంక పూర్ణిమ 581, సుర్ల స్వాతి 565, సిద్ధాద్రి అవినాష్ 554,బైరా దుర్గాప్రసాద్ 553, కీర్తి దుర్గా నందిని 545, మాతిరెడ్డి దుర్గాప్రసాద్ 530 కంబాల దుర్గా నందిని 507 మార్కులు సాధించారని తెలియజేశారు.ం

# పేకాట స్థావరాలపై దాడి.. 12 మంది అరెస్ట్..



**ఆత్మకూరు/నెల్లూరు బ్యూరో :** ఆత్మకూరు నియోజకవర్గం అనంతసాగరం మండల పరిధిలోని బొమ్మ వరం గ్రామం వద్ద జూదం ఆడుతున్నారన్న సమాచారం మేరకు సీఐ గంగాధర్ రావు మరియు మర్రిపాడు ఎస్ఐ కాసులు శ్రీనివాసరావు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో 12 మందిని అదుపులోకి తీసుకోని వారి వద్ద నుండి 5 బైకులు మరియు 69,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

# ఉగ్రదాడి మృతులకు ప్రభుత్వ విప్ కాలవ నివాళి



**రాయదుర్గం:** జమ్మూకాశ్మీర్ లోని పెహల్గామ్ లో ఉగ్రదాడిలో మరణించిన 28మంది భారత పౌరులకు టిడిపి ఘన నివాళి సమర్పించింది. ప్రభుత్వ విప్ రాయ దుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అధ్యక్షతన గురువారం రాయదుర్గం పట్టణంలోని ఒకటవ వార్డులో జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశంలో ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ మౌనం పాటించారు. భారత పర్యాటకులపై ఉగ్రవాదుల దుశ్చర్యను కాలవ తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఇది పిరికిపందల చర్యగా ఆయన అభివర్ణించారు. ఎన్డీయే పాలనలో కాశ్మీర్లో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడం పెట్టుబడులు పెరిగి రాష్ట్ర అభివృద్ధికి అడుగులు పడుతుండటాన్ని జీర్ణించుకోలేక పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు ఈ విధంగా పర్యటకులపై విజ్ఞత రహితంగా దాడులు చేయటం సహించరాని నేరమన్నారు. భారత్ ఎప్పుడూ ప్రపంచ శాంతినే కోరుకుంటోందన్నారు. ఉగ్రవాదులు ప్రయోగించిన ప్రతి తూటాకు తగిన సమయంలో భారత్ తప్పక సమాధానం ఇస్తుందని హెచ్చరించారు.

# పదో తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించిన అంబేద్కర్ గురుకుల విద్యార్థులు

**కోటనందూరు:**పదో తరగతి పరీక్ష ఫలితాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం తుని లో కొత్తూరు లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయంలో 2024-25 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు 75 మంది పరీక్షలకు హాజరు కాగా 71 మంది ఉత్తీర్ణు అయ్యారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో బి నిఖిల్568, డి దినేష్ 567, ఎస్ దయాసాగర్ 563 మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారని తెలియజేశారు. వీరితో పాటు 13 మంది విద్యార్థులు 500 పైబడి మార్కులు సాధించినట్లు తెలియజేశారు. విప్పర్తి రాజేష్ 556, బద్దా నరేష్ 554, గంటేటి అఖిలాష్ 551, బూర్లి రత్న క్రాంతి కుమార్ 551, జర్తా శివతేజ 547, దాడికొండ ప్రవీణ్ శరత్ తేజ 538, దడాల అఖిల్ 516, కుసిరెడ్డి లోవ వెంకట బాలాజీ 511, మొర్ల సుధీర్ 508, అనుకుల క్రాంతి 505 మార్కులు సాధించినట్లు తెలియజేశారు. వీరిని ప్రిన్సిపాల్ విశ్వేశ్వరరావు తో పాటు ఉపాధ్యాయులు, గురుకుల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తల్లిదండ్రులు, ఉన్నతాధికారులు తదితరులు అభినందించారు.







# పినపళ్ల కు రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు

## అమరావతిలో అవార్డు అందుకున్న సర్పంచ్ సుభాష్




**ఆలమూరు :**డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం పినపళ్ళ గ్రామ పంచాయతీకి రాష్ట్ర ఉత్తమ పంచాయతీ అవార్డు దక్కింది. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేటగిరిలకు సంబంధించి పలు పంచాయతీ లకు ఈ అవార్డులను జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అమరావతిలో గురువారం అందించారు. పేదరిక నిర్మూలన,జీవనోపాధి విభాగంలో పినపళ్లకు ఈ అవార్డు దక్కింది.పంచాయతీరాజ్‌రూరల్,డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశి భూషణ కుమార్ , పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ ల చేతుల మీదుగా సర్పంచ్ సుభాష్ తో పాటు గ్రామ కార్యదర్శి షణ్ముఖ వీర్రాజు ఈ అవార్డును అందుకున్నారు. 2021 లో ప్రతిష్టాత్మంగా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ నుంచి సుభాష్ సర్పంచ్‌గా గెలుపొందారు. అప్పటి నుంచి పినపళ్ల గ్రామాభివృద్ధికి విశేష కృషిచేస్తూ వస్తున్నారు. ఇప్పటికే లక్షలాది రూపాయలతో గ్రామాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లారు. యువకుడైన సుభాష్ తనకున్న రాజకీయ పరిజ్ఞానం తో పాలకులు,ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ గ్రామాభివృద్ధికి తగిన నిధులు రాబట్ట గలుగుతున్నారు. గత రెండు ఏళ్లుగా ఈ గ్రామపంచాయతీ అభివృద్ధికి సంబంధించి పలు సర్వే బృందాలు ఈ గ్రామం వచ్చి పరిశీలించాయి. చివరకు అభివృద్ధితో పాటు ఆ గ్రామ పరిధిలో గల ఓ.ఎన్జీసి, ఫ్యాక్టరీ ద్వారా జీవనోపాధి అవకాశాలు మెరుగు పడడంతో ఆ విభాగం నుంచి ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డు రావడానికి సహకరించి న కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, ఆలమూరు ఎంపీడీవో, ఇన్చార్జి డీఎల్పీఓ ఎ. రాజు, ఇతర అధికారులకు,ఓ.ఎన్జీసి, ఫ్యాక్టరీ యాజమాన్యానికి, గ్రామస్తులకు సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు.

# హద్దులు చూపించాలని ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ధర్నా..

## వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ రూరల్ కమిటీ...





**నెల్లూరు బ్యూరో :** బద్వేల్ మండలం సి కొత్తపల్లె రెవెన్యూ సర్వేనెంబర్ 55 లో 4 ఎకరాల 73 సెంట్లు అద్దులు చూపియ్యాలని స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు వ్యవసాయ కార్మిక సంఘం బద్వేల్ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి వెంకటేష్ మాట్లాడుతూ బద్వేల్ మండలంలో సి కొత్తపల్లె రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 55 లో నాలుగు ఎకరాల 73 సెంట్లు గాను రెండు ఎకరాలు మాత్రమే కనపడుతుంది మిగతా భూమి ఎవరు ఆక్రమించుకున్నారు ఎవరు కబ్జా చేసినారు ఎట్లా పోయింది అద్దులు చూపించాలని అదేవిధంగా చర్లపల్లి రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 17 79 బార్ ఒకటిలో గతం సోమశిల మునగ ప్రాంత వాసులకు 80 మందికి అదేవిధంగా బద్వేలు వీఆర్ఏలకు 32 మందికి అదేవిధంగా మరియు ఇతరులకు కొన్ని డిఫారాలు గత ప్రభుత్వం 1994 సంవత్సరంలో డిపారాలు మంజూరు చేయటం జరిగింది. ఒక వీఆర్ఓ నాయకత్వాన బద్వేలు మండలం చెన్నంపల్లి వీఆర్ఓ గా పనిచేసే ట్రాన్స్ఫర్ అయిన ప్రతాపరెడ్డి పేరుతో అదే విధంగా నాగభూషణం రిటైర్డ్ అయినా అదే విధంగా బద్వేల్ లో పనిచేసే ట్రాన్స్ఫర్ అయి రిటైర్డ్ తాశీల్దారు గారు వీళ్ళ పేర్లతో సంతకాలు ఫోర్ జీలో గా చేసుకొని మనకు ప్రాంత వాసుల స్థలాలపై అదేవిధంగా గతంలో పనిచేసే హైకోర్టు ద్వారా ఇచ్చినటువంటి అనుబంధాలపై వీఆర్ఓ గా పని చేసిన వ్యక్తి ప్రోత్సాహంతో అందరితోపాటు ఆయనకు ఉన్న అనుబంధాలు చేపించుకొని అమ్ముకొని కొన్ని అనుబంధాలు అమ్ముకోలేక రూపంలో పడి ఉన్నాయి ఆయనకు కూడా కొంతమంది అమ్ముకుంటూ రగిలిపోతున్న వీఆర్ఓ ఒక వీఆర్ఓ పని చేసిన సమయంలో పంచాయతీ చేసి ఆయన కూడా కొన్ని స్థలాలు అమ్ముకొని వెళ్లడం జరిగింది వీటన్నిటిపై విచారించి స్థానికంగా ఉన్నటు వంటి వారికి పరిశీలించాలని కోరుతూ లేని పక్షములో హైకోర్టు ను వేయడానికి వారిని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అధ్యక్షులు సరస్వతి పుష్ప మరియమ్మ మేరమ్మ బీబీ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మెరిసిన అల్లిపూడి కేజీబీవి విద్యార్థినీలు









**కోటనందూరు:**కాకినాడ జిల్లా, తుని నియోజకవర్గం కోటనందూరు మండలం, అల్లిపూడి కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం విద్యార్థులు పదవ తరగతి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మెరిశారు. పరీక్షల కు 39 మంది విద్యార్థినులు హాజరు కాగా 37 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 95.1 ఉత్తీర్ణత శాతం రాగా, అన్నంరెడ్డి అలేఖ్య 573, పెదపాత్రుని లిఖిత 563, గొంప లలితాదేవి 558 వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచారు. పాఠశాల కు ప్రథమ స్థానాలు 33,ద్వితీయ స్థానాలు 04, 500కు పైగా 16 మంది విద్యార్థినిలు లకు వచ్చాయి.అధిక మార్కులు సాధించిన విద్యార్థిని లను జిల్లా, అడిషనల్ ప్రాజెక్ట్ కో- ఆర్డినేటర్ శ్రీ వేణు గోపాలరావు,జిల్లా అధికారిణి జిసిడిఓ ఉమా మహేశ్వరి, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మండల విద్యాశాఖాధి అధికారులు ఏవిఎస్ శ్రీనువాస్ , వెంకటరామ శేఖర్ లు , కేజీబీవీ ప్రిన్సిపాల్ జి.రాజేశ్వరి మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థినులందరు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులానికి ఎస్బిఐ వారు వోల్టాస్ ప్యూరిపై ఫ్రిజ్ బహుకరణ




**కోటనందూరు:** కాకినాడ జిల్లా, తుని నియోజ కవర్గం తుని మండలం తుని లోవ కొత్తూరు లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాని కి (బాలుర) తుని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు కూలింగ్ వాటర్ మరియు హాట్ వాటర్ ప్యూరిపై చేసే వోల్టాస్ ఫ్రిజ్ ను బహుకరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ని పురస్కరించుకొని గురుకులానికి విచ్చేసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది రీజనల్ మేనేజర్ వడ్డమాని సత్యనారాయణ ఆర్బిఓ తుని, కుంచే యశ్వంత్ ఆ డబ్ల్యూ ఏ, సందీప్ పిజివిస్ గురుకులానికి విచ్చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ప్రిన్సిపాల్ కనిగిరి విశ్వేశ్వరరావుకు మరియు సిబ్బంది, విద్యార్థులకు ఈ ఫ్రిడ్జ్ ను బహుకరించారు. అనంతరము ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు వేసవి తాపాన్ని తీర్చడం కోసం స్టేట్ బ్యాంకు వారు ఫ్రిడ్జ్ ను బహుకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారిని ఘనంగా సత్కరించారు.

# యనమల రామకృష్ణుడుని తుని చాంబర్స్ ఆఫ్ కామర్స్ ఘనంగా సత్కరించింది....



**కోటనం దూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామ కృష్ణుడిని తుని చాంబర్ ఆఫ్ కామర్స్ ఘనంగా సత్కరించింది యనమల 42సంవత్సరాల రాజకీయ ప్రస్థానం పూర్తయిన సందర్భంగా ఇవాళ చాంబర్ ప్రతిని ధులు తేటగుంట క్యాంప్ కార్యా లయంలో యనమలను మర్యాదపూర్వకంగా కలిశారు. చాంబర్ తరఫున యనమలను సత్కరించి మెమోంటో బహుకరించారు. ఈకార్యక్రమంలో చాంబర్ మాజీ అధ్యక్షుడు కుసుమంచి సుబ్బారాయులు, కార్యదర్శి పెనుగొండ రాజా బాబు,సూరిశెట్టి రామచంద్రరావు,కుందెం ముసేశ్వరావు, తటవర్తి రాజా,లలిత శేఖర్, కుక్కడపు బాలాజీ, దంతులూరి బాబు,కుసుమంచి సత్యనారాయణ, పాల్గొన్నారు.యనమలతో పేరాబత్తుల భేటీ తెలుగు దేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడిని తేటగుంట క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## కన్నుల పండువగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం..



**పుల్కల్/ప్రతినిధి ఏప్రిల్ 24:** సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని పెద్దారెడ్డిపేట గ్రామంలో వెలసిన తుల్జాభవాని మాత 32వ వార్షిక మహోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా చివరి రోజైన గురువారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అలయ పూజారి నర్సమాంబ అధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహించారు. ఉదయం నుండి అమ్మవారి కుంకుమార్చన, పుష్పర్చానతో పాటు వేద బ్రాహ్మణులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో శివ పార్వతుల పల్లకి సేవా చేశారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. జోగిపేటకు చెందిన ప్రముఖ వ్యాపారి సార శివకుమార్ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఉత్సవాలుకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన సదాశివపేట పట్టణానికి చెందిన చిందికేరి సత్తీష్ కుమార్ కవిత దంపతులకు ఆలయ నిర్వహకులు శ్రీ నర్సమాంబ శాలువాతో సన్మానించారు.


## రామ్ చందర్ రాజనర్సింహ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన

### చౌటకూర్ మండల మైనార్టీ అధ్యక్షుడు మౌలానా



**చౌటకూర్/24:** ఆందోల్ శాసనసభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ సోదరుడు రామచందర్ రాజ నర్సింహ జన్మదినం సందర్భంగా చౌటకూర్ మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండి మౌలానా భానుచందర్ రమేష్ పుల్కల్ మండల్ యూత్ అధ్యక్షుడు గాండ్ల విక్రమ్ గురువారం హైదరాబాద్లోని ఆయన నివాసా నికి వెళ్లి శు భాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేపించి శాలువా యాలతో సత్కరించారు

## చౌటకూర్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నత్తి దశరథ్



**చౌటకూర్// ఏప్రిల్ 24:** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండల కేంద్రంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ ఆదేశాను సారం జోగిపేట్ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి నత్తి దశరథ్ గురువారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యం ఉత్పత్తులను కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని సూచించారు రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు అతి త్వరలో పెన్షన్ 4000 కు పెంపు ఇందిరమ్మ ఇల్లు పార్టీలక తీతంగా ఇవ్వబోతున్నామన్నారు ఆందోల్ నియోజకవర్గాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు కార్యక్రమం లో మండల ఉపఅధ్యక్షుడు రామ గౌడ్ గ్రామ అధ్యక్షుడు రమేష్ మైనార్టీ ఉపాధ్యక్షుడు కైసర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దప్పు శంకర్ సీనియర్ నాయకులు గోవర్ధన్ ముదిరాజ్ కిషోర్ గౌడ్ నాగమయ్య పంతులు శీను లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు

## సూరారం గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం



**సదాశివపేట:** సంగారెడ్డి జిల్లా సదాశివ పేట మండలంలో సూరారం గ్రామ పంచాయతీ సెక్రెటరీ శిరీష మేడం స్పెషల్ ఆఫీసర్ రాకేష్ కుమార్ మాట్లాడుతూ చెత్త ఎక్కడ పడితే అక్కడ వెయ్యొద్దు అలా వేస్తే మనకు రోగాలు వచ్చే అవకాశాలు ఉంటాయి పంచాయతీ ట్రాక్టర్ బండిలో చెత్త వెయ్యాలి పల్లె ప్రగతి దేశాన్ని ప్రగతి ప్రజాస్వామ్యం చరిత్రలో పంచాయతీలకి ఒక ప్రత్యేక స్థానం గ్రామపంచాయతీ సంక్షేమ నిర్వహణ దేశానికే పల్లె ప్రగతి అభివృద్ధికి ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎంపీటీసీ మాజీ ముక్దం పటేల్ మన్నె సత్తయ్య ఫీల్డ్ అసిస్టెంట్ రాజు గొల్ల నరసింహులు లక్ష్మయ్య లింగం బందయ్య ప్రదీప్ దేవదాస్ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# అన్యాయం జరిగిన కార్మికునికి అండగా నిలుస్తున్న

## -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి....

**కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని "రిషిక్ ఇంజనీరింగ్ సర్వీస్ శ్రీరామ్ నగర్ సూరారం" ఇండస్ట్రియల్ ఏరియా కంపెనీ లో పవన్ కుమార్ కార్మికుడు ఒక కాంట్రాక్టర్ అవినాష్ దగ్గర గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పని చేసేవాడు... కంపెనీ యజమాన్యం పవన్ కుమార్ అనే హెల్పర్ కు గత నెల ఫిబ్రవరి వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో డ్యూటీ మానేయడం జరిగింది ఫిబ్రవరి నెల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ ను అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు...వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ కాంట్రాక్టర్ అవినాష్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు పవన్ కుమార్ కు రావాల్సిన ఫిబ్రవరి నెల వేత్తనం ఇప్పించడం జరిగిందికార్మికుడు పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగి నా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు..

# ఇళ్లలో చోరీలు చేస్తున్న ఘరానా దొంగ అరెస్ట్

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 24**

ఇళ్లలో చోరీలు చేస్తున్న దొంగను జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు సీఐ గడ్డం మల్లేష్ గురువారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. 23.4.2025న, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పోలీసులు గృహ చోరీ కేసులలో పేరుమోసిన నిందితుడిని అరెస్టు చేసి, నిందితుడి వద్ద నుండి సుమారు ?11.5 లక్షల విలువైన దొంగిలించబడిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. సీసీటీవీ ఫుటేజ్ విశ్లేషణ, సాంకేతిక ట్రాకింగ్ , అనుమానిత డేటాబేస్ ధృవీకరణతో కూడిన నిశితమైన దర్యాప్తు ద్వారా ఈ కేసును చేదించినట్లు ఆయన పేర్కొన్నారు. మరో నిందితుడు సంపత్ సాయి పరారీలో ఉన్నట్లు తెలిపారు. 06.03.2025న ఉదయం 10 గంటలకు జీడిమెట్ల నివాసి అయినా రాతన్ చంద్రమండల్ నుండి జీడిమెట్ల పోలీసులకు తన బావమరిది పింటూ ఇంట్లో దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు వచ్చింది. ప్రధాన ద్వారం దగ్గర ఉన్న పక్క కిటికీని పగలగొట్టి, ? 10 లక్షల విలువైన బంగారం , వెండి ఆభరణాలను అపహరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదును సవాలుగా



తీసుకున్న జీడిమెట్ల పోలీసులు దాదాపు 160 కిలోమీటర్లకు పైగా ఉన్న సీసీటీవీ ఫుటేజ్ లు పరిశీలించి, అనుమానిత డేటాను ధ్రువీకరించి దొంగను పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుల వివరాలు సూరారం లో నివాసముండే బేగరీ వేణు కుమార్ వయస్సు (26), వృత్తి ఆటో డ్రైవర్. ఇటీవల ఇతను జీడిమెట్ల, బాచుపల్లి, ఘట్కేసర్ పోలీస్టే షన్ల పరిధిలో పలు దొంగతనాలు చేసినట్లు విచారణలో తేలింది. అదేవిధంగా నిందితుడు , అతని సహచరులు గతంలో సైబరాబాద్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో 30 కి పైగా గృహ చోరీ కేసుల్లో పాల్గొని అనేకసార్లు జైలుకు వెళ్లారు. నిందితుడు పోక్సో చట్టం కేసుతో పాటు ఎన్ డి పి ఎస్ చట్టం కేసులో కూడా ముద్దాయిగా ఉన్నాడు గతంలో సైబరాబాద్ పోలీసులు ప్రివెంటివ్ డిటెన్షన్ (%ూణ%) చట్టం కింద అతన్ని అదుపులోకి తీసుకుని ఒక సంవత్సరం జైలుకు పంపారు. నిందితుని వద్దనుండి ? 11.5 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, నికర నగదు, నేరాలకు పాల్పడిన నిందితుడు ఉపయోగించిన జూపిటర్ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ జోన్ డీసీపీ కె. సురేష్ కుమార్, బాలానగర్ డివిజన్ ఏసీపీ కె. హనుమంతరావు, పోలీస్ ఇన్స్పెక్టర్ జి. మల్లేష్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఎస్. కనకయ్య, సిసిఎస్ బాలానగర్ పోలీస్ ఇన్స్పెక్టర్ రాజు, బాలానగర్ ఎస్. శ్యామ్ బాబు SIP, CCS బాలానగర్ SIP పోచయ్య, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్–,సైబరాబాద్ జీడిమెట్ల పోలీసులు సుబ్బా రావు, ఆంజనేయులు , రాజ్కుమార్ పర్యవేక్షణలో ఈ కేసును విజయవంతంగా చేదించినట్లు తెలిపారు. ఈ కేసును చేదించిన అధికారులకు సైబరాబాద్ కమిషనర్తో ప్రశంసా పత్రం అందజేయడంతో పాటు రివార్డులు ఉంటాయని సీఐ గడ్డం మల్లేష్ తెలిపారు.

# నిరుపేదలకు వరం... ముఖ్యమంత్రి సహాయ నిధి....

**చింతల్ :** గురువారం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన దాదాపు 60 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 21.41 లక్షల రూపాయల విలువగల చెక్కులను కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకురాలు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేద లకు వరం సీఎం సహాయనిధి ఒక వరమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు కె. ఎం.గౌరిష్, జగన్, మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, రఫీ, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఎత్తరి మారయ్య, పాక్స్ డైరెక్టర్



పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, గుమ్మడి మధుసూదన్ రాజు, గుబ్బల లక్ష్మీనారాయణ, అడ్వకేట్ కమలాకర్, సిద్దిక్, కుంట సిద్దిరాములు, నదీం రాయ్,



తెలంగాణ సాయి, ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, కూన వెంకటేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, యేసు, ఇస్మాయిల్, చెట్ల వెంకటేష్, బస్వరాజ్, సదానంద్ చారి, మధు, నార్లకంటి బాలయ్య,ఆంజనేయులు,వెంకటేష్, ప్రసాద్, రంజాన్, మహిళా అధ్యక్షురాలు సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్లడ్ క్యాన్సర్ ఎలా వస్తుంది..? లక్షణాలు ఏమిటి..? ఏమేం చికిత్సలు చేస్తారు..?

ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ బారిన పడి ఏటా ఎన్నో కోట్ల మంది చనిపోతున్నారు.క్యాన్సర్ను ఆరంభ దశలో గుర్తించలేక పోతున్నారు. దీంతో క్యాన్సర్ ముదిరి చివరకు ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే క్యాన్సర్లో అనేక రకాలు ఉంటాయన్న సంగతి తెలిసిందే. అందులో బ్లడ్ క్యాన్సర్ కూడా ఒకటి. దీన్నే లుకేమియా, లింఫోమా, మైలోమా అని పలు రకాల పేర్లతో పిలుస్తారు. క్యాన్సర్లు ఏర్పడే భాగం, కణాలు వృద్ధి చెందే తీరును బట్టి బ్లడ్ క్యాన్సర్ను ఇలా విభజించారు. అయితే బ్లడ్ క్యాన్సర్ వచ్చేందుకు పలు కారణాలు ఉంటాయి. జన్యు సంబంధ లోపాల వల్ల బ్లడ్ క్యాన్సర్ వస్తుంది. కొందరికి పుట్టుకతోనే జన్యు లోపాలు ఏర్పడుతుంటాయి. ఇవి బ్లడ్ క్యాన్సర్కు దారి తీస్తాయి. అలాగే కుటుంబంలో ఎవరికైనా ఈ తరహా క్యాన్సర్ ఉంటే వారి పిల్లలకు లేదా ముందు తరాల వారికి క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఇక ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్నవారికి కూడా క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉంటాయి. అయితే క్యాన్సర్ ఎలా వస్తుంది.. అన్న కారణాలను మాత్రం ఇప్పటికీ పరిశోధకులు సరిగ్గా చెప్పలేకపోతున్నారు. కానీ క్యాన్సర్ వచ్చిందంటే మన శరీరం మనకు ముందస్తుగానే పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది. అవేమిటంటే.. ఉన్నట్లుండి సడెన్గా బరువు తగ్గిపోవడం క్యాన్సర్ ప్రధాన లక్షణాల్లో ఒకటి. ఎలాంటి డైట్ లేదా మెడిసిన్ను వాడకపోయినా ఉన్నట్లుండి సడెన్గా బరువు తగ్గుతుంటే దాన్ని క్యాన్సర్ లక్షణంగా అనుమానించాలి. అలాగే రాత్రి పూట నిద్ర సరిగ్గానే తగినన్ని గంటలపాటు పోయినా కూడా ఉదయం లేవగానే తీవ్రమైన అలసట, నీరసం ఉంటున్నా వాటిని కూడా క్యాన్సర్ లక్షణాలుగానే అనుమానించాలి.లకణాలు..కొందరికి చిన్న పనిచేసినా విపరీతమైన అలసట వస్తుంది. నీరసం కూడా ఉంటుంది. ఇలా తరచూ జరుగుతుంటే దాన్ని క్యాన్సర్గా అనుమానించాలి. అలాగే క్యాన్సర్ ఉన్నవారిలో తరచూ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి తగ్గడమే ఇందుకు కారణం. తరచూ ఇన్ఫెక్షన్లు వస్తూ అవి తగ్గకపోతుంటే దాన్ని కూడా క్యాన్సర్గా భావించాలి. అలాగే బ్లడ్ క్యాన్సర్ ఉన్నవారిలో చాలా సులభంగా రక్త స్రావం అవుతుంది. తరచూ ముక్కు లేదా నోరు నుంచి రక్తం పడుతుంది. చిన్న గాయం అయినా కూడా రక్తస్రావం అధికంగా జరుగుతుంది. ఈ లక్షణాలు ఉంటే అది కచ్చితంగా బ్లడ్ క్యాన్సర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అలాగే క్యాన్సర్ ఉన్నవారికి రాత్రి పూట విపరీతంగా చెమటలు పడుతుంటాయి. శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. శరీరంలో ఆయా భాగాల్లో వాపులు, నొప్పులు వస్తుంటాయి. జ్వరం కూడా ఎక్కువగానే ఉంటుంది.జాగ్రత్త అవసరం..ఈ లక్షణాలు ఎవరిలో అయినా కనిపిస్తుంటే దాన్ని క్యాన్సర్గా అనుమానించాలి. వెంటనే డాక్టర్ను కలిసి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. ఒక



వేళ క్యాన్సర్ ఉన్నట్లు తేలితే ముందుగానే చికిత్స తీసుకుని ప్రాణాలను నిలబెట్టుకోవచ్చు. క్యాన్సర్ను ఆరంభ దశలో గుర్తిస్తే చికిత్స తీసుకోవడం, దాన్ని నయం చేసుకోవడం, మళ్లీ రాకుండా చూసుకోవడం చాలా సులభతరం అవుతుంది. దీంతో ప్రాణాపాయం రాకుండా అడ్డుకోవచ్చు. క్యాన్సర్ కు గాను వైద్యులు వివిధ రకాల చికిత్సలను అందిస్తుంటారు. కీమోథెరపీ, రేడియేషన్ థెరపీ, ఇమ్యూనో థెరపీ, టార్గెటెడ్ థెరపీ, స్టెమ్ సెల్ థెరపీ, యాక్టివ్ మానిటరింగ్, సర్జరీ వంటి చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. డాక్టర్లు క్యాన్సర్ తీవ్రతను బట్టి భిన్న రకాల చికిత్సలను అందిస్తారు. క్యాన్సర్ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే మాత్రం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చికిత్స తీసుకోవాలి. దీంతో ప్రాణాలను కాపాడుకోవచ్చు.

# ఈ మొక్క వేరు చాముండీ దేవి ప్రతి రూపం.. పేదవాడిని ధనవంతుడిగా మార్చే మొక్క ఏమిటో తెలుసా..

హత జోడి ప్రభావం అద్భుతమైనది. దీనిని చాముండి దేవి అవతారంగా భావిస్తారు. ఇది అరుదైన మొక్క. దీనిని కనుగొనడం అంత సులభం కాదు. దీని అద్భుత నివారణలు తంత్ర–మంత్రం,జ్యోతిషశాస్త్రం అనే మూడింటిలోనూ వివరించబడ్డాయి. దీన్ని పొందిన వారు ఖచ్చితంగా ప్రభావవంతమైనవారు అవుతారు. ఎవరికైనా ఈ హత జోడీ మొక్క వేరు ఉన్నవారిపై లక్ష్మీదేవి అనుగ్రహం ఉంటుంది. వారిని ధనవంతులు కాకుండా ఎవరూ ఆపలేరు!హత జోడి పేరులో ఉన్నట్లు రెండు చేతుల జత. అంటే హతజోడి మడచిన చేతుల ఆకారంలో వున్న చాలా అరుదైన మొక్క వేరు. హత జోడి అనేది తంత్రం, మంత్రాలలో ఉపయోగించే అరుదైన వస్తువు, ఇది ఎవరి దగ్గర ఉంటే వారు ధనవంతులు అవుతారని నమ్మకం. ఈ హత జోడి వేరు ఉన్న వ్యక్తి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తుంది. అయితే ప్రస్తుతం ఈ హత జోడి వేరు దొరకడం చాలా అరుదు. హత జోడి అనేది మధ్యప్రదేశ్లోని దట్టమైన అడవులలో, అమర్ కంటక్ కొండలలో కనిపించే అరుదైన చెట్టు వేరు. ఈ వేరు నేపాల్లోని అమర్కంటక్ పర్వతాలు, లుంబినీ నది అడవులలో కూడా కనిపిస్తుంది. ఇది కనిపించడం చాలా అరుదు అని నమ్ముతారు. ఇది ఒక ప్రత్యేక రకమైన చెట్టు వేరు, దీనిని తవ్వినప్పుడు ముందు నుంచి రెండు చేతులు కలిపిన పిడికిలిలా కనిపిస్తుంది. తంత్ర–మంత్రం జ్యోతిషశాస్త్రంలో ప్రభావవంతంగా హత జోడిని హత జోడి , బిర్వా వంటి పేర్లతో కూడా పిలుస్తారు. ఈ అరుదైన మొక్క వేరు మహాకాళి, కామాఖ్య, చాముండి దేవిల రూపమని..దీనిని ఎవరు పొందితే వారి కష్టాలన్నీ పరిష్కార మవుతాయని నమ్ముతారు. దీనిని చాముండి దేవి అవతారంగా భావిస్తారు.దీని వద్ద అసాధారణ శక్తులు ఉన్నాయని నమ్ముతారు. దేశంలోని ప్రసిద్ధ జ్యోతిష్కులు కూడా దీనిని



ఉపయోగిస్తారు. అంతేకాదు ఇది తంత్ర అభ్యాసకులకు కూడా ప్రత్యేకమైనదిగా పరిగణించబడుతుంది. ఇది అనేక తాంత్రిక ఆచారాలలో కూడా ఉపయోగించబడుతుంది.

శుక్రవారం, ఏప్రిల్ 25, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఉగ్రవాదుల ఏరివేతకు కాశ్మీర్‌ను జల్లెడ పట్టాలి !



పర్యాటక స్వర్గధామం అయిన జమ్మూ కాశ్మీర్‌లో నరమేథం సృష్టించడం ద్వారా అక్కడ సాధారణ పరిస్థితులు రాకుండా...సామాన్య జనం అక్కడ లేకుండా..ముఖ్యంగా హిందువులను లేకుండా చేయాలన్న ముస్లిం ఉగ్రవాదుల కుట్రలో భాగమే తాజా నరమేధానికి నిదర్శనం. 370 ఆర్టికల్ రద్దు తరవాత కాశ్మీర్ అభివృద్ధి చెంది, పర్యాటకంగా పునరుత్తేజం పొందడాన్ని ఉగ్రవాదులు, వారికి సహకరిస్తున్న పాక్ జీర్ణించుకోవడం లేదు. ఈ దాడిని ముందే పసిగట్టడంలో కూడా భద్రతాబలగాలు విఫలం అయ్యారు. ఇకపోతే ఇదొక అనుభవంగా, గుణపాఠంగా కాశ్మీర్‌ను మొత్తం మిలిటరీకి అప్పగించాలి. శ్రీలంకలో ఈలం అన్నది లేకుండా చేసేందుకు సైనిక చర్య చేపట్టి విజయం సాధించారు. అనేక దేశాల్లో ఇలాంటి ఆపరేషన్లు జరిగాయి. ఇప్పుడు కాశ్మీర్‌లో జల్లెడ్ పట్టాలి. అణువణువు పరిశీలించాలి.. అక్కడి స్థానికులను రక్షిస్తూనే... కొత్తగా వస్తున్న వారిపై నిఘా పెంచాలి. జల్లెలడ పట్టాలి. లెఫ్ట్ తీవ్రవాదం కన్నా ఇస్లామిక్ తీవ్రవాదం చాలా ప్రమాదకరం. మావోయిస్టులను ఏరివేసే పనిని పక్కన పెట్టి కాశ్మీర్‌లో ఇస్లామిక్ తీవ్రవాదులను ఏరివేసే కార్యక్రమాలను ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో పాక్‌తో సరిహద్దుల్లో భద్రత పటిష్టం చేయాలి. అలాగే ఆక్రమిత కాశ్మీర్‌లో నరమేధానికి శిక్షణ ఇస్తున్న శిబిరాలను లేపేయాలి. అవసరమైతే పాక్ ఆక్మిత కాశ్మీర్‌ను విలీనం చేసుకోవాలి. అందుకు కార్యాచరణ సిద్ధం చేయాలి. భారత్ అంటే బలమేమిటో సత్తా చాటి పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాలి. మాటలతో పాక్ దారికి రాదు. దానికి గట్టిగా ఉద్ది చెప్పేందుకు సైనిక చర్యకు దిగాలి. 2008లో ముంబై దాడి తర్వాత సివిలియన్లపై జరిగిన రెండో అతిపెద్ద ఉగ్రదాడి ఇదే. జమ్మూ కాశ్మీర్ ప్రాంతం పాకిస్తానీ తీవ్రవాదులకు ఇంకా నిలయంగానే ఉందని ఈ సంఘటన చెపుతున్నది. ఉగ్రసంస్థ మతపరమైన లక్ష్యాలను సాధించడానికి లేదా ఒక నిర్దిష్ట మత సమూహానికి వ్యతిరేకంగా దాడులు నిర్వహిస్తోంది. ప్రస్తుతం జరిగిన సంఘటన ఈ రకమైనదే. తహావూర్ హుస్సేన్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించిన తర్వాత దేశంలో ఉగ్రవాద చర్యలు జరిగే అవకాశం ఉందనే సమాచారం కేంద్ర ఇంటెలిజెన్స్ సంస్థ ముందుగానే తెలిపింది. అయితే, కేంద్రం, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వం సున్నిత పర్యాటక ప్రాంతమైన జమ్మూలో ముందుగానే కేంద్ర, రాష్ట్ర బలగాలను అప్రమత్తం చేయడంలో కొంత విఫలమైనట్టు ఒప్పుకోవాలి. ఇప్పటికైనా పర్యాటకులకు ఆటంకం లేకుండా నిరంతర గస్తీని పెంచాలి. బలగాలను ప్రతి గ్రామంలోనూ మొహరించాలి. ప్రపంచంలో ఇస్లామిక్ ఉగ్రవాదం భయంకరమైనదిగా నరరమేథం సృష్టిస్తోంది. దీనిని ప్రపంచ ముస్లింలు కూడా తీవ్రంగా వ్యతిరేకించాలే చర్యలకు పూనుకోవాలి. జమ్మూకాశ్మీర్లో మతపరమైన లక్ష్యాలు సాధించేందుకు ఉగ్రదాడులు జరుగుతున్నాయి. ఇస్లామిక్ టెర్రరిస్ట్ గ్రూపులు అయిన లష్కర్ -ఏ -తోయిబా, జైష్ -ఏ - మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థలు ఈ దాడులు చేస్తున్నాయి. వీరిని ఏరివేసేందుకు ఎలాంటి మీనమేషాలు లెక్కించరాదు. ఎంత కఠినమైన పనయినా వీరిని కలుపు మొక్కల్లా ఏరిపారేయాల్సిందే. రాష్ట్ర ప్రభుత్వానికి ఉగ్రవాదాన్ని అణచివేసే శక్తి లేకపోవడం వల్ల కేంద్ర మిలిటరీ వ్యవస్థ జమ్మూకాశ్మీర్ ప్రాంతాన్ని తమ అధీనంలో ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. పాక్ తన కుయుక్తులను కేవలం ఉగ్రదాడులకే ఉపయోగిస్తోంది. పాక్‌ను ఇక ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మడం కాదు...దానిని అన్ని రకాలుగా నిర్వీర్యం చేయాలి. ఇప్పటికే అనేక మారణహోమాలు సాగాయి. ఇలాగే మిన్నకుంటే మరిన్ని దాడులు జరుగుతాయి. భారత్‌పై కన్నేస్తే అంతే సంగతులు అన్నట్లుగా పరిస్థితులు మారాలి. ఇజ్రాయిల్ తరహా శిక్షణతో సైన్యాన్ని రాటుదేలించాలి. పాక్‌ను ప్రపంచంతో వేరు చేసే అన్ని చర్యలు తీసుకోవాలి. అలాగే భారత్ నుంచి ఎలాంటి సాయం అందకుండా చూడాలి. ఈ క్రమంలో ఇలాంటి టెర్రరిస్టుల దాడులను తీవ్రంగా తీసుకోవాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉంది. తాజా దాడిలో ప్రత్యేకంగా హిందూవర్గంవారిని గుర్తించి మరీ కాల్పులు జరపడం అందరూ ఆలోచించా ల్సిన విషయం. పహల్గాంలో జరిగిన సంఘటనలో బాధితుల ముందు తీవ్రవాదులు చేసిన వ్యాఖ్యలు అత్యంత అమానవీయమైనవి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు వారి వ్యాఖ్యల్లో కనిపిస్తున్నాయి. గత మూడేళ్లుగా కాశ్మీర్ పర్యాటక రంగం పుంజుకుంది. కాశ్మీరీలకు ఉపాధి అవకాశాలు బాగా పెరిగాయి. ఈ తీవ్రవాదులు చేసిన మతాధార మారణకాండ..పుంజుకుంటున్న కాశ్మీర్ ఆర్థిక పరిస్థితిని తిరిగి దెబ్బతీసే అవకాశం ఉంది. అలాగే కాశ్మీర్ పర్యాటక రంగం మళ్లీ దెబ్బతింటే, అది కాశ్మీరీల ఉపాధిపైన తీవ్రమైన ప్రభావం చూపనుంది. ఈ క్రమంలో కేంద్రం తీసుకున్న కొన్ని చర్యలు సమర్థనీయమైనవే. పాక్ పౌరులకు భారత్‌లోకి నో ఎంట్రీ సార్క్ వీసాలన్నీ రద్దుచేయడాన్ని స్వాగితించాల్సిందే. 28మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా హతమార్చడమే కాకుండా ఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారు లేదా, ఆ దేశంతో సంబంధాలున్న స్థానిక ఉగ్రవాదులుగా నిర్ధారణ అయిన నేపథ్యంలో భారత్ ఈ దాడిని తీవ్రంగా పరిగణించింది. సౌదీ అరేబియా పర్యటనను అర్ధంతరంగా కుదించుకుని బుధవారం ఉదయం భారత్ తిరిగివచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ ఉదయంనుంచి కశ్మీర్‌లో పరిస్థితిపైన ఎడతెరిపి లేకుండా కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సాయంత్రం ప్రధాని మోడీ అధ్యక్షతన అత్యవసరంగా సమావేశమైన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సంచలన నిర్ణయాలు తీసుకొంది. సార్క్ ఒడంబడికలో భాగంగా సభ్యదేశమైన పాకిస్థాన్ పౌరులకు జారీచేసిన వీసాలన్నిటినీ రద్దు చేస్తున్నట్లు, ఈ వీసాలున్న పాకిస్థాన్ పౌరులు 48గంటల్లోగా భారత్‌ను వదిలి వెళ్లాలని, ఆ దేశ పౌరులను దేశంలోకి అనుమతించేది లేదని విదేశాంగ శాఖ ప్రకటించింది. ఇప్పటికే సరిహద్దు దాటిన పాక్ పౌరులు మే 1లోగా తిరిగి వెళ్లిపోవాలని ఆదేశించింది. అటారీ వాఘా వద్ద ఇరుదేశాల సరిహద్దుల్లో ఉన్న ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టునుసైతం తక్షణం మూసి వేయాలని నిర్ణయించింది. పాకిస్థాన్ ఉగ్రవాద కార్యకలాపాలకు మద్దతును నిలిపివేసే దాకా సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపి వేయాలని కూడా సమావేశం నిర్ణయించింది. 1960లో ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం సింధు నదితో పాటుగా దాని ఉపనదుల ద్వారా పాక్‌లోని లక్షలాది ఎకరాలకు సాగు నీటితో పాటు పలు ప్రాంతాలకు తాగు నీరు లభిస్తుంది. మన దేశంలోని పాక్ దౌత్య కార్యాలయంలో ఉన్న రక్షణ లేదా, మిలిటరీ సలహాదారులను వెనక్కి పంపించి వేయాలని నిర్ణయించింది. అలాగే పాక్‌లోని మన దౌత్యకార్యాలయంలో ఉన్న ఈ సలహాదారులను కూడా వెనక్కి పిలిపిస్తారు. మే 1నుంచి మొత్తంమీద ఇరు దేశాల హైకమిషన్ కార్యాలయాల్లో సిబ్బందిని ఇప్పుడున్న 55నుంచి 30 కి కుదించాలని నిర్ణయించారు. ఇవ చేస్తూనే కాశ్మీర్‌ను మిలిటరీ కేంద్రంగా మార్చాలి. అక్కడ నిరంతర నిఘా పెంచాలి.

# ట్రంప్ నిర్ణయానికి కోర్టులో చుక్కెదురు


- స్వల్ప కారణాలతో విద్యార్థుల వీసాల రద్దు
- వాటిని పునరుద్ధరిస్తూ న్యాయస్థానం ఆదేశాలు

**వాషింగ్టన్,ఏప్రిల్24:** వీసాల రద్దుతో ఇబ్బంది పడ్డ భారత్ విద్యార్థులకు ఊరట దక్కింది. వీరితో పాటు పలుదేశాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అమెరికాలో ట్రంప్ కార్యవర్గం 133 మంది విద్యార్థులకు నిలిపేసిన ఎస్ఈవీఐఎస్ అంటే స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను న్యాయస్థానం పునరుద్ధరించింది. దీనిలో అధిక మంది భారత్‌కు చెందినవారున్నారు. అమెరికా విదేశాంగశాఖ వీరి వీసాలను రద్దు చేయడంతోపాటు ఎస్ఈవీఐఎస్‌ను టెర్మినేట్ చేయడంపై వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అమెరికాలో చాలామంది భారతీయులు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ అంటే ఓటిపి కింద ఉన్నారు. దీంతో వారికి తాత్కాలికంగా పనిచేసే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా స్టెమ్ సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ చేసిన వారికి ఈ అవకాశం లభిస్తుంది. దాదాపు 36 నెలల పాటు- అక్కడ పని చేయవచ్చు. ఈ సమయాన్ని వారు హెచ్-1బీ వర్క్ వీసా వంటివి సాధించేందుకు వారధిగా వాడుకొంటారు. ఓపీటీ- స్టేటస్ పోతే అమెరికాలో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది. మరోవైపు అక్కడి ప్రభుత్వ ఏజెన్సీల వాదన భిన్నంగా ఉంది. ఈ విద్యార్థులు పలు సందర్భాల్లో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దృష్టిలోపడ్డారని చెబుతున్నాయి. ఈనేపథ్యంలో తాము తాత్కాలికంగా అడ్డుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విద్యార్థులకు ఎటువంటి నేర చరిత్ర లేదు. ఇక ఇమిగ్రేషన్ లాయర్లు మాత్రం ప్రభుత్వ నిర్ణయం సరికాదని పేర్కొం టున్నారు. విద్యార్థులు ఏ తీవ్ర నేరాలు చేయకపోయినా.. వారి లీగల్ స్టేటస్‌లను తొలగిం చారన్నారు.తాజాగా ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే విద్యార్థి వీసాలను రద్దు చేస్తున్నారని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఒక విద్యార్థిపై గృహహింస కేసు నమోదైందని వీసా రద్దు చేశారు. తాజాగా రద్దయిన 327 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే స్వల్ప రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అసలు అమెరికా విదేశాంగ శాఖ వీసాలను రద్దు చేయడానికి సరైన నిబంధనలు కూడా లేవని లాయర్లు పేర్కొంటు-న్నారు. 'క్యాచ్ అండ్ రివోక్' పేరిట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో విద్యార్థి వీసా ఉన్నవారి పరిస్థితిని ఏఐ టూల్స్‌తో సమీక్షిస్తారు. చివరికి వారి సోషల్ మీడియాను కూడా పరిశీలిస్తారు. ఈ ప్రోగ్రామ్ కింద దాదాపు 300 మంది విద్యార్థుల వీసాలు రద్దయ్యాయి. వీరిలో సగం మంది భారతీయులు, చైనీయులు, నేపాలీలు, దక్షిణ కొరియా, బంగ్లాదేశ్ వాసులున్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో తిరకాసులు

- రైతులను నిండా ముంచుతున్న మిల్లర్లు



**ఖమ్మం,ఏప్రిల్24:** జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల తరుగు విషయంలో కొందరు మిల్లర్లు వ్యవహరిస్తున్న తీరు వివాదాస్పదంగా మారుతుంది. రైతుల నుంచి ధాన్యం సేకరణ సమయంలో ఎలాంటి తరుగు తీయొద్దని మంత్రులు, కలెక్టర్సహా అధికారులు స్పష్టంగా చెబుతున్నా మిల్లర్లు పట్టించుకోవడం లేదు. రెండు, మూడు రోజులుగా క్వింటాకు 4 నుంచి 5 కిలోల వరకు తరుగు తీస్తేనే ధాన్యం కొనుగోలు చేస్తామని, మిల్లు దగ్గరకు లోడ్ వచ్చినా తరుగు తీస్తేనే అన్‌లోడ్ చేసుకునేందుకు ఒప్పుకుంటామని మిల్లర్లు కొర్రీలు పెడుతున్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా మిల్లర్లకు భయం కలగడం లేదు. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఖమ్మం జిల్లాలో ఈ సీజన్ లో 1.85 లక్షల టన్నుల సన్న ధాన్యం, 73 వేల టన్నుల దొడ్డు రకం ధాన్యం కలిపి మొత్తం 2.58 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 1,317 మంది రైతుల నుంచి రూ. 24.66 కోట్ల విలువైన 10,628.760 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఇందులో 8,900 టన్నుల సన్న రకం ధాన్యం కాగా, మిగతాది దొడ్డు రకం ధాన్యమని అధికారులు చెబుతున్నారు. రైస్ మిల్లుల దగ్గర, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకంలో తరుగు పేరిట కోతలు లేకుండా పర్యవేక్షణ జరుపుతున్నామని ఒకవైపు ఆఫీసర్లు చెబుతున్నా, తరుగు తీస్తేనే కాంటాలు వేస్తున్నారని రైతులు వాపోతున్నారు. మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని తరలించేందుకు సరైన సమయంలో లారీలు అందుబాటులో ఉండడం లేదు.మరికొన్ని కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు అందుబాటులో లేని కారణంగా ఇప్పటి వరకు కాంటాలు ప్రారంభం కాలేదు. కారేపల్లి మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో మాదారం, సొసైటీ- ఆధ్వర్యంలో విశ్వనాథపల్లి, సీతారాంపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు- చేశారు. విశ్వనాథపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రానికి కొందరు రైతులు మూడు రోజుల కిందనే ధాన్యం తీసుకొచ్చారు. బస్తాలు లేకపోవడంతో నిర్వాహకులు కొనుగోలు ప్రారంభించలేదు. కారేపల్లి సొసైటీ- సిబ్బంది 20 రోజుల కిందనే జిల్లా సివిల్ స్లపై అధికారికి బస్తాలు కావాలని ఇండెంట్ కూడా పెట్టారు. ఇప్పటి వరకు బస్తాలు రాలేదు. గన్నీ బస్తాల కొరతతో కొనుగోలు ప్రారంభించకపోవడంతో కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇకపోతే కొనుగోలు కేంద్రాల్లో తరుగు విషయంలో మిల్లర్లు ఇబ్బంది పెడుతుండడంతో బాధిత రైతులు స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు మిల్లర్లు కూడా తమ పరిస్థితిని సమర్థించుకుంటున్నారు. తాము క్వింటాకు 67 కిలోల బియ్యాన్ని లేవీగా ఇవ్వాల్సి ఉంటుందని, ఈ సీజన్ లో పండిన ధాన్యాన్ని మర ఆడిస్తే 60 కిలోలు మాత్రం బియ్యం వస్తున్నాయని చెబుతున్నారు. ఎక్కువ వేడి కారణంగా బియ్యం నూకగా మారడంతో తాము నష్టపోతున్నామని, ధాన్యం తరుగు తీస్తేనే తమకు గిట్టుబాటు- అవుతుందని అంటున్నారు. ఒకవైపు అకాల వర్షాలతో ఎప్పుడు వాన కురుస్తుందోనన్న భయం ఉండగా, కాంటాలు పూర్తయిన ధాన్యాన్ని తరలించకపోవడంతో వాటిపై పట్టాలు కప్పి అక్కడే నిల్వ ఉంచారు.



# అమెరికాలోనూ కౌలు రైతులకు సమస్యలే

భారత దేశంలోను, అమెరికాలోను కౌలు రైతుల చట్టాలు, సమస్యలు, భూకామందుల దోపిడీ దాదాపు ఒకే విధంగా ఉన్నాయి. అమెరికాలోని వ్యవసాయ కుటుంబాల మొత్తం జనాభా 2 శాతం మాత్రం ఉంటే, భారత దేశంలో 68% ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. అర్ధవలస, అర్ధభూస్వామ్య వ్యవస్థ, పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉన్న వ్యవసాయ వ్యత్యాసం ఇదే. ఉద్యమాలు లేదా వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యల ఫలితంగా పాలక ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, కౌలుదారీ చట్టాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు కౌలుదారీ చట్టాలు చేశాయి. 1950లో తెలంగాణ కౌలుదారీ చట్టం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1956లో చేసిన ఆంధ్రా కౌలుదారీ చట్టం, 2011లో అధీకృత కౌలుదారీ చట్టం, 2019లో వైసిపి ప్రభుత్వం తెచ్చిన పంట సాగుదార్ల రక్షణ చట్టం మొదలైనవి రైతాంగ ఉద్యమాల ఫలితంగా వచ్చినవే. ఈ అన్ని చట్టాలలోనూ కౌలు ఒప్పందం ఉండాలని, సంస్థాగత రుణాలు, పంట నష్టపరిహారాలు పొందటానికి భూయజమాని అనుమతి ఉండాలని పేర్కొన్నాయి. ఆ విధంగా కౌలుదారీ చట్టాలు అలంకారప్రాయంగా మారాయి. అమెరికాలోనూ కౌలు చట్టాలు ఈ విధంగానే ఉన్నాయి.అమెరికా వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం 2017లో 90 కోట్ల ఎకరాల సాగు భూమి ఉంటే, 2024 నాటికి 87 కోట్ల, 60 లక్షలకు తగ్గిందని, తగ్గుదల 3 శాతమని ఎకనమిక్స్ రీసెర్చ్ సర్వీసు ద్వారా తెలియచేయబడింది. 2017 వ్యవసాయ కమతాలు 20 లక్షల 40 వేలు ఉండగా, 2022 నాటికి 20 లక్షల 3 వేలకు తగ్గాయి. 2000 సంవత్సరంలో అమెరికాలో సగటు కమతం భూమి 442 ఎకరాలు కాగా, 2022 నాటికి 441 ఎకరాలకు పెరిగింది. అమెరికాలో 50 ఎకరాల కన్నా తక్కువ భూమి కలిగిన చిన్నకమతాలు 6 లక్షల, 71 వేలు ఉన్నాయి. ఈ కమతాలు సంఖ్య తగ్గటం, మధ్యస్థ భూకమతాలు కూడా తగ్గటం వలన 2 వేల ఎకరాల కన్నా ఎక్కువ భూ విస్తీర్ణం కలిగిన కమతాలు పెరిగి సగటు కమతం భూ విస్తీర్ణం పెరిగింది. సంవత్సరానికి 3 లక్షల 50 వేల డాలర్ల కన్నా తక్కువ ఆదాయం వచ్చిన కమతాలను చిన్న కమతాలు అంటారు. ఇవి మొత్తం కమతాల్లో 86% గా (10 లక్షల 72 వేలు) ఉన్నాయి. సంవత్సరానికి 10 లక్షల డాలర్ల కన్నా ఎక్కువ ఆదాయం పొందే వాటిని పెద్ద కమతాలు అంటారు.

# స్పోర్ట్స్ , బిజినెస్ న్యూస్

## పాకిస్తాన్ కు షాకిచ్చిన భారత్ బీసీసీఐ సంచలన నిర్ణయం



జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడిలో 28 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడుల వెనుక పాకిస్తాన్ హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భారత వెంటనే తగిన చర్యలు తీసుకుంటోంది. భారత భద్రతా వర్గాలు వెంటనే ఉగ్రవాదుల కోసం ఆపరేషన్ మొదలుపెట్టాయి.పాక్ తీరుపై భారత్ మరింత కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే భారత్ పాక్ తో క్రీడా సంబంధాలను పూర్తిగా తెంచుకుంది. ఇకపై పాకిస్తాన్ తో క్రికెట్ ఆడేది లేదని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తెలిపింది. కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా మాట్లాడుతూ.. పాకిస్తాన్ తో ఎటువంటి ద్వైపాక్షిక మ్యాచ్‌లు ఆడదని టీమిండియా నిర్ణయించుకుందని తెలిపారు. చివరిసారిగా భారత్ – పాకిస్తాన్ ద్వైపాక్షిక సిరీస్ 2012–2013లో జరిగింది. పాకిస్తాన్ పరిమిత ఓవర్ల సిరీస్ ఆడటానికి భారత్ లో పర్యటించింది.

ఇక టీమిండియా చివరిసారిగా 2008లో పాకిస్తాన్ లో పర్యటించింది. అప్పుడు ఆసియా కప్ ఆడారు. రాజకీయ, భౌగోళిక వైరుధ్యాల క్రమంలో భారత క్రికెట్ జట్టు పాకిస్తాన్ తో ఎలాంటి సిరీస్ లను ఆడటం లేదు. వెనకనుంచి ఉగ్రవాదాన్ని పెంచుతూ పాకిస్తాన్ కాశ్మీర్‌లో శాంతిని నాశనం చేస్తోందనీ, పర్యాటకులు–స్థానికులలో భయాన్ని రేకెత్తిస్తోందని శుక్లా తెలిపారు. అందుకే తాము ఇకపై పాకిస్తాన్ తో ఎలాంటి ద్వైపాక్షిక సిరీస్ లను ఆడకూడదని నిర్ణయించుకున్నామని తెలిపారు. కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని ఖండిస్తున్నామనీ, బాధితులకు అండగా ఉంటామని తెలిపారు. ఐసీసీ నిబంధనల కారణంగా కేవలం ఐసీసీ టోర్నీలలో మాత్రమే పాకిస్తాన్ తో భారత్ మ్యాచ్ లు ఆడుతుందని తెలిపారు.

అమాయక పర్యాటకులపై జరిగిన దారుణమైన దాడిని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఖండించారు. ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. "నిన్న పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రవాద దాడిలో అమాయకుల ప్రాణాలను కోల్పోవడం క్రికెట్ సమాజాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. బాధపెట్టింది. తరపున ఈ భయంకరమైన, పిరికి చర్యను ఖండిస్తూ, మృతుల కుటుంబాలకు మా సంతాపాన్ని తెలుపుతున్నాం. వారి బాధ, దుఃఖాన్ని పంచుకుంటూ, ఈ విషాద సమయంలో మేము చేయి చేయి కలిపి నిలబడతాము" అని సైకియా అన్నారు.

2008 ముంబై ఉగ్రవాద దాడి తర్వాత భారత గడ్డపై జరిగిన అత్యంత దారుణమైన ఉగ్రవాద దాడి నేపథ్యంలో బుధవారం సాయంత్రం సన్‌రైజర్స్ హైదరాబాద్– ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన ఐపీఎల్ 2025 మ్యాచ్ సందర్భంగా మరణించిన వారి ఆత్మలకు నివాళులర్పించేందుకు బీసీసీఐ చర్యలు తీసుకుంది. రాజీవ్ గాంధీ స్టేడియంలో ఒక నిమిషం మౌనం పాటించారు, రెండు జట్ల ఆటగాళ్, అధికారులు సంతాపం తెలుపుతూ నల్లటి బ్యాండ్లు ధరించారు. బాణసంచా కాల్చడం, చీర్లీడర్ల ప్రదర్శనలు, వేడుకలు జరుపుకోలేదు.

## నీరజ్ చోప్రా ఆహ్వానం తిరస్కరించిన అర్షద్ నదీమ్



పారిస్ 2024 ఒలింపిక్స్‌లో రికార్డుల మోత మోగిస్తూ చరిత్ర సృష్టించిన పాకిస్తాన్ జావెలిన్ త్రో చాంపియన్ అర్షద్ నదీమ్, భారత స్టార్ నీరజ్ చోప్రా ఆహ్వానానికి నో చెప్పాడు. క్లాసిక్ 2025 పాల్గొనడం లేదని స్పష్టం చేశాడు. ఈ అథ్లెటిక్స్ మెగా ఈవెంట్ మే 24న కర్నాటకలోని బెంగళూరులో జరగనుంది. క్లాసిక్ 2025 లో పాల్గొనాలని నీరజ్ చోప్రా పంపిన ఆహ్వానం గురించి నదీమ్ మాట్లాడుతూ.. క్లాసిక్ మే 24న జరుగుతుంది. కానీ నేను మే 22న కొరియాకు వెళ్లాల్సి ఉంది. మే 27 నుంచి 31 వరకు గుమిలో జరగనున్న ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ కోసం నేను శిక్షణ తీసుకుంటున్నాను అందుకే నేను ఎన్సీ క్లాసిక్ 2025 ఈవెంట్ లో పాల్గొనడం లేదు' అని తెలిపాడు.28 ఏళ్ల నదీమ్, టోక్యో 2020 గోల్డ్ మెడలిస్ట్ నీరజ్ చోప్రా ఆహ్వానానికి కృతజ్ఞతలు తెలిపాడు. చోప్రా ఆహ్వానించినందుకు నేను కృతజ్ఞుడి అంటూ పేర్కొన్నాడు. క్లాసిక్‌ను నీరజ్ చోప్రా, స్పోర్ట్స్, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియావరల్డ్ అథ్లెటిక్స్ సంయుక్తంగా నిర్వహించబోతున్నాయి. ఈ ఈవెంట్‌ను మొదట హర్యానాలోని పంచకులా టావ్ దేవీ లాల్ స్టేడియంలో నిర్వహించాలనుకున్నారు. అయితే, లైటింగ్ సమస్యల కారణంగా ఇప్పుడు దీనిని బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో నిర్వహించనున్నారు.నీరజ్, తన మంచి మిత్రుడైన నదీమ్‌ను స్వయంగా ఆహ్వానించిన సంగతి తెలిసిందే. అయితే నదీమ్ గైర్హాజరీతో వారి మధ్య మళ్లీ పోటీ ఆశించిన అభిమానులకు నిరాశే అని చెప్పాలి. కానీ, ఈ ఈవెంట్‌లో పాల్గొనబోయే అంతర్జాతీయ ప్లేయర్లు చాలా మందే ఉన్నారు. గ్రెనెడాకు చెందిన డబుల్ వరల్డ్ చాంపియన్ అండర్సన్ పీటర్స్, రియో 2016 గోల్డ్ మెడలిస్ట్ థామస్ రోహ్లర్ (జర్మనీ), రియో 2016 సిల్వర్ మెడలిస్ట్ జూలియస్ యెగో (కెన్యా), ప్రస్తుత వరల్డ్ లీడర్ కర్టిస్ థాంప్సన్ (అమెరికా) పాల్గొననున్నారు. నీరజ్ కూడా ఈ పోటీలో పాల్గొంటాడు.చోప్రా, మే 16న దోహా డైమండ్ లీగ్‌లో పోటీల తర్వాత భారత్‌కు చేరుకుంటాడు. 2025 సీజన్‌ను దక్షిణాఫ్రికాలోని పోచ్ఫ్ ఇన్విటేషనల్‌లో విజయంతో ప్రారంభించాడు. ఇది ఆయనకు 2024 భువనేశ్వర్ ఫెడరేషన్ కప్ తర్వాత తొలిసారి హోం గ్రౌండ్‌లో పోటీ అవుతుంది.నదీమ్ తిరస్కరణ వెనుక కేవలం షెడ్యూల్ మాత్రమే కాకుండా, భారత్–పాకిస్థాన్ మధ్య ఉన్న దౌత్య సంబంధాలు కూడా ఉన్నాయని చెప్పవచ్చు. నదీమ్, పారిస్ ఒలింపిక్స్‌లో 92.97 మీటర్ల అద్భుత త్రోతో ఒలింపిక్ రికార్డ్ బద్దలు కొట్టి, చోప్రాకు గోల్డ్ మెడల్ దూరం చేస్తూ తాను గెలుచుకున్నాడు. ఇది పాకిస్తాన్‌కు మొదటి వ్యక్తిగత ఒలింపిక్ గోల్డ్ మెడల్ కావడం విశేషం.

## క్రికెట్ చరిత్రలో ఒక్క నోబాల్ కూడా వేయని క్రికెటర్ ఎవరో తెలుసా



క్రికెట్ చరిత్రలో ఎందరో గొప్ప బౌలర్లు తమ అద్భుతమైన బౌలింగ్‌తో ప్రేక్షకులను అలరించారు. అయితే, వారిలో కొందరు మాత్రమే అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నారు. అలాంటి ఒక ప్రత్యేకమైన బౌలరే ఇయాన్ బిషప్. వెస్టిండీస్ తరఫున ఆడిన ఈ ఫాస్ట్ బౌలర్ తన కెరీర్‌లో ఒక్క నోబాల్ కూడా వేయకుండా అందరినీ ఆశ్చర్యపరిచాడు.ఫాస్ట్ బౌలర్లకు నోబాల్స్ వేయడం సర్వసాధారణం. వేగంగా బౌలింగ్ చేసే క్రమంలో ఫుట్‌పాత్ తప్పి నోబాల్ వేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కానీ, ఇయాన్ బిషప్ తన కెరీర్ మొత్తంలో అద్భుతమైన నియంత్రణను కనబరిచాడు. తన కచ్చితమైన ఫుట్‌వర్క్ ,బౌలింగ్ టెక్నిక్‌తో ఒక్కసారి కూడా క్రీజ్‌ను దాటలేదు. ఇది సాధారణ విషయం కానప్పటికీ, బిషప్ దానిని అలవోకగా సాధించాడు.బిషప్ 1989 నుండి 1998 వరకు వెస్టిండీస్ తరఫున ఆడాడు. ఈ కాలంలో అతను అనేక టెస్ట్ మరియు వన్డే మ్యాచ్‌లు ఆడాడు. ఎన్నో కీలకమైన సమయాల్లో జట్టుకు వికెట్లు అందించాడు. తన వేగంతో బ్యాట్స్‌మెన్‌లను భయపెట్టాడు. అయితే, అతని కెరీర్‌లో ఒక్క నోబాల్ కూడా లేకపోవడం అతన్ని మరింత ప్రత్యేకంగా నిలబెట్టింది. ఇది అతని అంకితభావానికి, కఠోర పరిశ్రమకు నిదర్శనం. బౌలింగ్‌లో ఖచ్చితత్వం కోసం అతను ఎంతగా శ్రమించాడో ఈ రికార్డు తెలియజేస్తుంది.క్రికెట్ విశ్లేషకులు మరియు అభిమానులు బిషప్ యొక్క ఈ అరుదైన ఘనతను ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారు. ఫాస్ట్ బౌలర్‌గా ఉండి కూడా ఒక్క నోబాల్ వేయకపోవడం నిజంగా అసాధారణమైన విషయం. లాన్స్ గిబ్స్, డెన్నిస్ లిల్లీ, ఇయాన్ బోథమ్, ఇమ్రాన్ ఖాన్ మరియు కపిల్ దేవ్ వంటి బౌలర్లు సైతం తమ కెరీర్‌లో నోబాల్ వేయలేదు. ఇది నేటి యువ బౌలర్లకు ఒక స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ. తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, బౌలింగ్‌లో ఖచ్చితత్వం సాధించడానికి బిషప్ కెరీర్ ఒక పాఠంలాంటిది. అతని పేరు నిలిచిపోతుంది.

# పసిడి పరుగుకు బ్రేక్ పడింది



**న్యూఢిల్లీ:** పసిడి పరుగుకు బ్రేక్ పడింది నిన్న మొన్నటి వరకు రేసు గుర్రంలా పరిగెత్తిన పుత్తడి ధర బుధవారం ఒక్కసారిగా బ్రేక్ తీసుకుంది. మంగళవారం ఢిల్లీ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో రూ.1,02,100 పలికిన 10 గ్రాముల మేలిమి బంగారం ధర బుధవారం రూ.2,400 పతనమై రూ.99,200కు చేరింది. ఫ్యూచర్స్ మార్కెట్‌లోనూ ఇదే పరిస్థితి. జూన్‌లో డెలివరీ ఇచ్చే 10 గ్రాముల మేలిమి బంగా రం ధర బుధవారం మల్టీ కమోడిటీస్ ఎక్స్ఛేంజిలో (ఎంసీఎక్స్) రూ.1,435 తగ్గి రూ.95,905 వద్ద ట్రేడైంది. అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పుత్తడి ధర దిగొస్తోంది. మంగళవారం రికార్డు స్థాయిలో 3,500.33 డాలర్లకు చేరిన ఔన్స్ (31.10 గ్రాములు) పసిడి ధర బుధవారం 3,300–3,318 డాలర్ల మధ్య ట్రేడైంది. 'పసిడి ధర చాలా బలహీనంగా ఉంది. ఈ నెల 3 తర్వాత ధర ఇంత భారీగా తగ్గడం ఇదే మొదటిసారి. అయితే ఇది స్వల్ప కాలిక దిద్దుబాటు మాత్రమే' అని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ రీసెర్చ్ అనలిస్టు జతిన్ త్రివేది చెప్పారు. వచ్చే కొద్ది రోజుల్లో దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.94,000 నుంచి రూ.98,000 మధ్య ట్రేడయ్యే అవకాశం ఉందని మార్కెట్ వర్గాల అంచనా.అమ్మకాలు కష్టమే: బంగారం ధరలు లక్ష రూపాయలకు అటూఇటూగా కదలాడుతున్న నేపథ్యంలో అమ్మకాల పరిమాణం 9–11 శాతం పడిపోయే అవకాశం ఉందని రేటింగ్ కంపెనీ క్రిసిల్ అంచనా వేసింది. ఈ ప్రభావం ఇప్పటికే పెళ్లిళ్ల సీజన్, ఈ నెల 30న వచ్చే అక్షయ తృతీయ అమ్మకాలపై కనిపిస్తోంది. ప్రధాన నగరాల్లో ఏ నగల షాపు చూసినా బోసిపోయి కనిపిస్తోంది. వచ్చే కొద్ది మంది కూడా కొద్దిపాటి కొనుగోళ్లతోనే సరిపెడుతున్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది పెళ్లిళ్ల సీజన్ అమ్మకాలు 40 శాతం కూడా లేవని వ్యాపారులు చెబుతున్నారు.విలువపరంగా ఓకే: గత ఆర్థిక సంవత్సరం దేశీయ మార్కెట్‌లో పసిడి ధర 25 శాతం పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు చూసినా 20 శాతం పెరిగింది. ఇవే ధరలు కొనసాగితే ఈ ఆర్థిక సంవత్సరం (2025–26) అమ్మకాల పరిమాణం 9–11 శాతం తగ్గినా, అమ్మకాల విలువ మాత్రం గత ఏడాదితో పోలిస్తే 13 నుంచి 15 శాతం పెరిగి రూ.5 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని క్రిసిల్ చెబుతోంది.తగ్గిన ట్రంప్ జోరే కారణం: తాజా పరిణామాల నేపథ్యంలో వాణిజ్య యుద్ధం విషయంలో ట్రంప్ తెగే వర కూ లాగకపోవచ్చనే అంచనాలు పసిడి ధరలపై ప్రభావం చూపాయి. పెట్టుబడుల రక్షణ కోసం నిన్న మొన్నటి వరకు పసిడిని కొనుగోలు చేసిన మదుపరులు బుధవారం ఒక్కసారిగా అమ్మకాలకు దిగారు. అలాగే వడ్డీరేట్లు తగ్గించక పోతే ఫెడ్ చైర్మన్ జెరోం పోవెల్‌ను ఆ పదవి నుంచి పీకి పారేస్తామని కొద్ది రోజుల క్రితం ప్రకటించిన ట్రంప్ మంగళవారం ఒక్కసారిగా ఆలోచనే లేదనడం కూడా మార్కెట్‌కు ఊరట కలిగించింది.

# అణు ఇంధన రంగంలోకి మేఘా

**హైదరాబాద్ :** స్థానిక మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) మరో ఘనత సాధించింది. కంపెనీ అణు ఇంధన రియాక్టర్ల రంగంలోకి ప్రవేశిస్తోంది. న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐఎల్) కర్ణాటకలోని కైగా వద్ద నిర్మించే అణు విద్యుత్ ప్రాజెక్టు ఐదు, ఆరు యూనిట్లకు ఒక్కోటి 700 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉండే రెండు అణు రియాక్టర్లు సరఫరా చేయనుంది.రూ.12,800 కోట్ల ఆర్డర్: ఈ ఆర్డర్ విలువ రూ.12,800 కోట్లని ఎంఈఐఎల్ తెలిపిది. ఎన్‌పీసీఐఎల్ చరిత్రలో ఇంత భారీ ఆర్డర్ జారీ చేయడం ఇదే మొదటిసారి. ఈ బారీ ఆర్డర్ కోసం బీహెచ్‌ఈఎల్, ఎల్ అండ్ టీ కంపెనీలు కూడా పోటీపడ్డాయి. అయితే నాణ్యత, ధరల ఆదారిత ఎంపిక (క్వాలిటీ కమ్ కాస్ట్ బేస్డ్ సెలక్షన్) పద్ధతిలో ఎన్‌పీసీఐఎల్ మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీని ఎంపిక చేసింది. ఈ ఆర్డర్ పత్రాలను ఎన్‌పీసీఐఎల్ అధికారులు ముంబైలోని తమ ప్రదాన కార్యాలయంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) సీహెచ్ సుబ్బయ్యకు అందజేశారు. ఈపీసీ పద్ధతిలో నిర్ణీత సమయానికి ఈ ఆర్డర్ పూర్తి చేస్తామని ఎంఈఐఎల్ తెలిపింది.

## బ్యాంకులో రూ.50 వేలు మించి డిపాజిట్ చేస్తే మీకు నోటీసు తప్పదు




మనందరికీ సేవింగ్స్ అకౌంట్స్ ఉంటాయి. ఎక్కువ మంది డబ్బు లావాదేవీలు ఈ అకౌంట్స్ నుంచే చేస్తారు. అయితే ఇటీవల బ్యాంకులో నగదు జమ చేయడానికి సంబంధించి నియమాలు మారాయి. వీటి ప్రకారం ఒక ఆర్థిక సంవత్సరంలో ఒక బ్యాంక్ ఖాతాలో పరిమితికి మించి నగదు జమ చేస్తే ఆదాయపు పన్ను శాఖ మిమ్మల్ని ప్రశ్నిస్తుంది. బ్యాంకులు కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో రిజర్వ్ బ్యాంకు జారీ చేసిన మార్గదర్శకాలను పాటిస్తాయి. ఇటీవల డబ్బు డిపాజిట్ కి సంబంధించి మరింత పారదర్శకత ఉండాలని రూ.50 వేలు అంతకంటే ఎక్కువ నగదును డిపాజిట్ చేస్తే పాన్ నంబర్ తెలియజేయాలి.ప్రస్తుత నిబంధనల ప్రకారం ఒక ఫైనాన్షియల్ ఇయర్ లో రూ.10 లక్షల వరకు నగదును ఎలాంటి హెచ్చరిక లేకుండా డిపాజిట్ చేయవచ్చు. కానీ మీ అన్ని ఖాతాల్లో మొత్తం నగదు డిపాజిట్లు ఈ రూ.10 లక్షల లిమిట్ దాటితే లావాదేవీల వివరాలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాల్సి ఉంటుంది. నిబంధనల మేరకు నగదు డిపాజిట్ లిమిట్ దాటితే మిమ్మల్ని ఆదాయపు పన్ను రిటర్న్ వివరాలు తెలియజేయాలి. మీరు సరైన వివరాలు సబ్మిట్ చేయకపోతే ఆదాయపు పన్ను శాఖ మీ ట్రాన్సాక్షన్స్ ని ట్రాక్ చేస్తుంది. అందులో లోటుపాట్లు ఉన్నట్లు తేలితే మీరు భారీ జరిమానాలు లేదా చట్టపరమైన చర్యలను ఎదుర్కోవలసి వస్తుంది. మీ అకౌంట్లో పెద్ద మొత్తంలో నగదు డిపాజిట్ చేసినప్పుడు అవి చట్టబద్ధంగా సంపాదించినవైతే ఎటువంటి ఇబ్బంది ఉండదు. లేకపోతే మీకు భారీ జరిమానాలు, శిక్షలు తప్పవు. ఒకవేళ మీ దగ్గర ఎక్కువ డబ్బు ఉంటే సేవింగ్స్ ఖాతాలో ఉంచుకోవడం బదులు ఫిక్స్ డ్ డిపాజిట్లు మ్యూచువల్ ఫండ్స్ లేదా మెరుగైన రాబడిని అందించే ఇతర వాటిల్లో పెట్టుబడులు పెట్టడం మంచిది.

## ఈ బ్యాంకుల్లో ఎఫ్‌డిలపై అత్యధిక వడ్డీ..




ఫిక్స్‌డ్ డిపాజిట్: రెపో రేటు తగ్గిన తర్వాత పెద్ద బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు తగ్గించినా, కొన్ని చిన్న ఫైనాన్స్ బ్యాంకులు 9.10% వరకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు ఇస్తున్నాయి. సీనియర్ సిటిజన్లకు ఇది మంచి సమయం.చిన్న బ్యాంకులు అధిక వడ్డీని అందిస్తున్నాయిపెద్ద బ్యాంకుల మాదిరిగా కాకుండా, కొన్ని చిన్న ఫైనాన్స్ బ్యాంకులు ఇంకా 8% నుండి 9.10% వరకు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. కానీ పెట్టుబడి పెట్టే ముందు, సంబంధిత బ్యాంక్ గుర్తింపు పొందిందో లేదో తనిఖీ చేసుకోండి.

## పాన్ కార్డ్ పోయిందా టెన్షన్ వద్దు..



నేటి ఆర్థిక ప్రపంచంలో పాన్ కార్డు అత్యవసరం. బ్యాంక్ ఖాతా తెరవడం నుండి ఫైలింగ్, రుణాలు, క్రెడిట్ కార్డ్ దరఖాస్తుల వరకు అన్నింటికీ ఇది అవసరం. మనం చేసే ప్రతి ఆర్థిక లావాదేవీలు ఇందులో నిక్షిప్తం అయి ఉంటాయి.పాన్ కార్డ్ పోయినా లేదా దొంగిలించబడినా, ముందుగా దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. ఎవరైనా మీ పాన్ కార్డ్‌ను దుర్వినియోగం చేయకుండా ఉండటానికి ఇది చాలా ముఖ్యం.డూప్లికేట్ పాన్ కార్డ్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడం చాలా సులభం. వెబ్‌సైట్‌ను తెరిచి "పాన్ కార్డ్ పునఃముద్రణ" విభాగానికి వెళ్లండి. పాన్ నంబర్, ఆధార్ నంబర్, పుట్టిన తేదీ, (ఉంటే) మరియు కాప్చా నమోదు చేయాలి. చిరునామా ధృవీకరణ అయిన తర్వాత, మీ రిజిస్టర్డ్ మొబైల్‌కు వస్తుంది. దాన్ని నమోదు చేస్తే మీ సమాచారం ధృవీకరించబడుతుంది.డూప్లికేట్ పాన్ కార్డ్ కోసం ?50 రుసుము ఉంటుంది. డెబిట్ కార్డ్ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మీరు వెంటనే చెల్లించవచ్చు. చెల్లింపు తర్వాత మీకు రసీదు లభిస్తుంది. పోర్టల్ నుండి మీ దరఖాస్తు స్థితిని కూడా తనిఖీ చేయవచ్చు.

మీరు ఆఫ్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. సైట్ నుండి దరఖాస్తును డౌన్‌లోడ్ చేసి, పూరించండి. ఆధార్ కార్డ్, చిరునామా రుజువు వంటి అన్ని డాక్యుమెంట్లను మరియు పూర్తి చేసిన ఫారమ్‌ను తీసుకొని పాన్ కార్డ్ కేంద్రానికి వెళ్లండి. అక్కడ ప్రక్రియ పూర్తి చేసి రసీదు పొందండి.ప్రక్రియ పూర్తయిన 10–15 రోజుల్లో మీ పాన్ కార్డ్ మీ చిరునామాకు చేరుతుంది. వెబ్‌సైట్ నుండి మీరు ఆధార్ నంబర్‌తో ఇ–పాన్ కార్డ్‌ను ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇది చెల్లుబాటు అయ్యే డాక్యుమెంట్.

## కారుల్లో మసాజ్ సీట్లు ఇక ఎంత దూరమైనా హాయిగా ప్రయాణం



సాధారణంగా లాంగ్ జర్నీలు చేసేటప్పుడు బాగా అలసిపోతారు. అందుకే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో మసాజ్ కుర్చీలు ఉంటాయి. ప్రయాణ అలసట తీర్చుకోవడానికి ఈ మసాజ్ కుర్చీలు బాగా ఉపయోగపడతాయి. అందుకే మసాజ్ సీట్లు కలిగిన కొన్ని కార్లు మార్కెట్ లోకి వచ్చేశాయి. ఇవి మీ నడుము నొప్పిని తగ్గిస్తాయి. మసాజ్ సీట్లు ప్రధానంగా హై ఎండ్ వాహనాల్లో కనిపిస్తాయి. మాల్స్, బస్టాండ్, రైల్వే స్టేషన్, విమానాశ్రయాల్లో మీరు చూసే మసాజ్ కుర్చీల మాదిరిగానే ఈ కార్లలో సీట్లు పనిచేస్తాయి.ఈ కార్లలో ప్రయాణీకుల సీట్లన్నీ అంతర్నిర్మిత మసాజ్ మెకానిజమ్‌లతో పని చేస్తాయి. ఈ ఫీచర్ కలిగిన కారుల్లో స్కోడా కోడియాక్, వోక్స్ వ్యాగన్ టిగువాన్ ఆర్ లైన్ వంటి ప్రముఖ మోడల్స్ మార్కెట్ లో అమ్మకాల్లో ముందంజలో ఉన్నాయి. ఈ రెండు కంపెనీల కార్లు దాదాపు రూ.50 లక్షల ధరలో ఉన్నాయి.ఒక వేళ మీరు తక్కువ ధరలో మసాజ్ సీట్లున్న కారు కావాలనుకుంటే గ్లోస్టర్ తీసుకోండి. దీని ధర రూ.39.57 లక్షలతో ప్రారంభమవుతుంది. హై ఎండ్ ధర రూ.44.74 లక్షల వరకు ఉంటుంది.మీ బడ్జెట్ రూ.20 లక్షల లోపు అయితే అనేక కార్లలో అందుబాటులో ఉన్నాయి. ఈ సీట్లలో సీట్ కుషన్ ద్వారా చల్లటి గాలిని ప్రసరింపజేసే అంతర్నిర్మిత హోల్స్ ఉన్నాయి. అవి అలసటను తగ్గిస్తాయి.

దీంతో లాంగ్ డ్రైవ్ మరింత హాయిగా, భద్రంగా చేయవచ్చు.తక్కువ ధరలో వెంటిలేటెడ్ సీట్లను అందించే కార్లలో టాటా పంచ్ టాటా నెక్సాన్, కియా సోనెట్, కియా కారెన్స్ (సైరస్), మారుతి సుజుకి హ్యుందాయ్ వెర్నా, స్కోడా స్లావియా వంటి మోడల్స్ ఉన్నాయి. అవి పూర్తి మసాజ్ ఫంక్షన్‌లను అందించకపోయినా, ఈ వెంటిలేటెడ్ సీట్లు రోజువారీ డ్రైవర్లకు ఉత్తేజకరమైన రిలాక్సింగ్ అనుభవాన్ని అందిస్తాయి.


## గౌతమ్ గంభీర్‌ను చంపేస్తాం ఉగ్రవాదుల హెచ్చరిక



బెదిరింపుల నేపథ్యంలో, గంభీర్ బుధవారం ఢిల్లీ పోలీసులను ఆశ్రయించి, తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. రాజీందర్ నగర్ పోలీస్ స్టేషన్ , ఢిల్లీ సెంట్రల్ ప్రకారం, గంభీర్ నమోదు చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన కుటుంబానికి భద్రత కల్పించాలని కూడా ఆయన పోలీసులను కోరారు. బెదిరి ంపుల తీవ్రత దృష్ట్యా, ఢిల్లీ పోలీసులు ఈ విషయాన్ని పూర్తిగా దర్యాప్తు చేసి, గంభీర్, ఆయన కుటుంబానికి తగిన భద్రతా ఏర్పాట్లు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఏప్రిల్ 22న గంభీర్‌కి రెండు బెదిరింపు ఈమెయిళ్లు వచ్చాయి. ఒకటి మధ్యాహ్నం, మరొకటి సాయంత్రం ం రెండింటిలోనూ అనే సందేశం ఉంది. గంభీర్‌కి ఇలాంటి బెదిరింపులు రావడం ఇదే మొదటిసారి కాదుబీ 2021 నవంబర్‌లో, పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడు కూడా ఆయనకు ఇలాంటి ఈమెయిల్ వచ్చింది.ఇదిలా ఉండగా, మంగళవారం జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని గంభీర్ ఖండించారు. పహల్గాంలో మంగళవారం జరిగిన దారుణ దాడిలో ఉగ్రవాదులు బైసరన్ మైదానంలో పర్యాటకులపై కాల్పులు జరపడంతో 26 మంది పౌరులు మరణించారు, ఇది 2019 పుల్వామా ఉగ్రదాడి తర్వాత జరిగిన అత్యంత దారుణమైన సంఘటనలలో ఒకటి.

## కథని కిచిడీ చేసేశారా, గేమ్ ఛేంజర్ డిజాస్టర్ పై కార్తీక్ సుబ్బరాజ్ సంచలన వ్యాఖ్యలు



మెగా పవర్ స్టార్ రాంచరణ్ నటించిన గేమ్ ఛేంజర్ చిత్రం ఫ్యాన్స్ కి ఊహించని షాక్ ఇచ్చింది. రాంచరణ్, శంకర్, దిల్ రాజు కెరీర్ లోనే బిగ్గెస్ట్ డిజాస్టర్ గా నిలిచింది. 350 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. ఈ మూవీ ఫెయిల్యూర్ కి అనేక కారణాలు వినిపించాయి. ఆర్ఆర్ఆర్ లాంటి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ తర్వాత రాంచరణ్ చేయాల్సింది ఇలాంటి కథ కాదు అని ఫ్యాన్స్ కామెంట్స్ చేశారు. మొత్తంగా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. చరణ్ తన నెక్స్ట్ మూవీ పెద్దిపై ఫోకస్ పెట్టారు. ఇలాంటి తరుణంలో మరోసారి గేమ్ ఛేంజర్ ఫెయిల్యూర్ చర్చనీయాంశంగా మారింది. ఈ చిత్రానికి కథ అందించింది డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజ్. ఆయన కథని శంకర్ తన విజన్ తో నెక్స్ట్ లెవల్ కి తీసుకెళ్లాలి అనుకున్నారు. కానీ అది జరగలేదు.

## నేను పాకిస్తానీ కాదంటూ ప్రభాస్ హీరోయిన్ ఎమోషనల్ పోస్ట్..

రెబల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. హను రాఘవపూడి దర్శకత్వంలో ఆయన ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాకి 'ఫౌజీ' అనే టైటిల్ ప్రచారంలో ఉండగా ఇంత వరకు అయితే మూవీ యూనిట్ నుంచి ఏ అప్డేట్ రాలేదు. ఈ సినిమాతో ఇమాన్ ఇస్మాయిల్ హీరోయిన్ గా టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయ్యింది. అయితే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఇమాన్విని మూవీ నుంచి తొలగించాలనే సోషల్ మీడియా వేదికగా విమర్శలలు గుప్పిస్తున్నారు. ఇమాన్వీ ఢిల్లీలో జన్మించినప్పటికీ.. ఆమె కుటుంబం పాకిస్థాన్ లోని కరాచీకి చెందినది అంటూ ఇంటర్నెట్ లో వివరాలు ఉన్నాయి. ఆమె తండ్రి ఇక్బాల్ ఇస్మాయిల్ ఖాన్ ఒక పాకిస్తాన్ సైనిక అధికారి అని.. గతంలో ఆయన పాక్ ఆర్మీలో పని చేసి ఆ తర్వాత అమెరికా వెళ్లి స్థిరపడినట్టు అందులో ప్రస్తావించారు. దాంతో జమ్మూకాశ్మీర్ టెర్రర్ అటాక్ నేపథ్యంలో.. పాకిస్తాన్ కి చెందిన ఇమాన్వీని ప్రభాస్ సినిమాలో తీసేయాలని.. ఇండియన్ సినిమాల్లో ఆమెకు ఛాన్స్ ఇవ్వొద్దంటూ ట్రోల్ చేస్తున్నారు.



ఈ క్రమంలోనే ఈ వ్యవహారంపై సోషల్ మీడియా వేదికగా రియాక్ట్ అయ్యింది ఇమాన్వీ. తాను హిందీ, తెలుగు, గుజరాతీ, ఇంగ్లీష్ మాట్లాడే గర్వించదగ్గ భారతీయ అమెరికన్‌ని అంటూ ఒక ఎమోషనల్ లెటర్ ను పోస్ట్ చేసింది. ఈ మేరకు ఈ లెటర్లో.. పహల్గాంలో జరిగిన విషాద సంఘటన పట్ల హృదయపూర్వక సంతాపాన్ని తెలియ జేస్తున్నానని వెల్లడించింది. మృతులకు, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచింది. ఈ తరహా హింసాత్మక చర్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నట్టు స్పష్టం చేసింది.అంతే కాకుండా తనకు పాకిస్థాన్ తో సంబంధం లేదని క్లారిటీ ఇచ్చింది ఇమాన్వీ. కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను ఆపేందుకు ఈ పోస్ట్ చేస్తున్నట్టు చెప్పుకొచ్చింది. తన కుటుంబంలో ఎవరూ పాకిస్తాన్ సైన్యంతో ఏ విధంగానూ సంబంధం కలిగి లేరని చెప్పింది. తన తల్లిదండ్రులు యవ్వనంలో చట్టబద్ధంగా అమెరికాకు వలస వచ్చిన తర్వాత తాను కాలిఫోర్నియాలోని లాస్ ఏంజిల్స్‌లో జన్మించానని పేర్కొంది. విద్యను పూర్తి చేసిన తర్వాత నటిగా, కొరియోగ్రాఫర్‌గా, డాన్సర్ గా వృత్తిని కొనసాగించానని తెలిపింది.ఆ తర్వాత భారతీయ చలనచిత్ర పరిశ్రమలో పనిచేసే అవకాశం వచ్చిందని.. అందుకు తానువివరించింది.

## మళ్లీ అదే తంతు.. అనుష్క మూవీ నుంచి కూడా డైరెక్టర్ క్రిష్ సైడయ్యారా

ప్రముఖ తెలుగు దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తనదైన శైలిలో సినిమాలు తెరకెక్కించి ప్రేక్షకుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆయన చేసిన వేదం, కంచె సినిమాలకి ఇప్పటికీ ఒక సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది.అంతే కాకుండా చిత్రాన్ని తెరకెక్కించే స్టైల్ లోనూ ఆయనకి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. గౌతమీపుత్ర శాతకర్ణి లాంటి హిస్టారికల్ సినిమాను 80 రోజుల్లో.. ఎన్టీఆర్ బయోపిక్ రెండు భాగాలను 79 రోజుల్లోనే పూర్తి చేశారు. అలానే కరోనా కష్ట కాలంలో కూడా కొండపొలం సినిమాను 45 రోజుల్లోనే పూర్తి చేశారు.అయితే గత కొంత కాలంగా మాత్రం క్రిష్ ట్రాక్ తప్పారని టాక్ వినిపిస్తోంది. రీసెంట్ గా డ్రగ్స్ కేసు వ్యవహారంలో సైలెంట్ అయిపోయిన ఆయన సినిమాలను కూడా సైలెంట్ గా తెరకెక్కిస్తున్నట్టు భావించారు. కానీ ఇప్పుడు మాత్రం క్రిష్ వ్యవహారశైలి చూస్తుంటే మళ్లీ అదే తంతు అన్నట్టు చేస్తున్నారని సినీ వర్గాల్లో జోరుగా చర్చ నడుస్తోంది. పవర్ స్టార్ పాన్ కళ్యాణ్ హీరోగా 'హరిహర వీరమల్లు' అనౌన్స్ చేశారు క్రిష్. భారీ బడ్జెట్ తో పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని మొదట్లో క్రిష్ దర్శకత్వం వహించగా పలు కారణాలతో ఆయన చిత్రం నుంచి వైదొలిగారు. ప్రస్తుతం ఈ మూవీకి జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తుండగా.. షూటింగ్ చివరి దశకు చేరుకుంది.దాంతో లేడి సూపర్ స్టార్ అనుష్కతో 'ఘాటి' మొదలుపెట్టాడు క్రిష్. ఈ చిత్రంలో కోలీవుడ్ నటుడు విక్రమ్ ప్రభు కీలక పాత్రలో నటిస్తుండగా.. మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, స్పెషల్ వీడియో ప్రేక్షకులను బాగా కనెక్ట్ అయ్యింది. గతంలో క్రిష్ డైరెక్షన్ లో వేదం సినిమాలో వేశ్యగా నటించిన అనుష్క.. ఈ సినిమాతో మళ్లీ గట్టి కం బ్యాక్ ఇస్తుందని ఆశించారు. సినిమాలను తగ్గించేసిన అనుష్క.. రెండేళ్ల క్రితం మిస్ శెట్టి మిస్టర్ శెట్టితో ప్రేక్షకులను పలకరించింది. దాంతో ఈ చిత్రం టీజర్ చూసిన ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడు ఈ సినిమా రిలీజ్ అవుతుందా అని తెగ ఎదురుచూస్తున్నారు.ఇక ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ కంప్లీట్ అవ్వగా.. పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోందని అంటున్నారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 18న రిలీజ్ చేయబోతున్నట్టు మేకర్స్ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న తరుణంలో కూడా మూవీ పడ్డారు.




## అజిత్, షాలిని 25వ వివాహ వార్షికోత్సవం..

ఆమె చేతికి గాయం కావడంతో, ఇద్దరి మధ్య ప్రేమ ఎలా మొదలైందంటేనటుడు అజిత్ కుమార్, నటి షాలినిల వివాహం జరిగి 25 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈరోజు వారి 25వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు.25 ఏళ్ల ప్రేమ: అజిత్, షాలినిల వివాహ వార్షికోత్సవ వేడుక! సినిమా చాలా మంది ప్రేమకు వారధిగా నిలిచింది. ఆ సినిమాల్లో నటించిన నటులు, నటీమణులే ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. అలా కోలీవుడ్‌లో స్టార్ ప్రేమ జంటల జాబితాను తీసుకుంటే అందులో మొదట ఉండేది అజిత్–షాలిని జంటే. వీరిద్దరూ జంటగా నటించింది ఒకే సినిమాలో. అప్పుడే ప్రేమ చిగురించి, ఆ సినిమా పూర్తయిన వెంటనే పెళ్లి చేసుకున్నారు.అజిత్–షాలిని జంటకు 2000 ఏప్రిల్ 24న వివాహం జరిగింది. వీరికి పెళ్లై 25 ఏళ్లయినా, ఇప్పటికీ వారి మధ్య ప్రేమ తగ్గలేదు. అధిక ప్రేమతో, వయసు పెరుగుతున్నా ఇద్దరూ యవ్వనంగానే కనిపిస్తున్నారు. ఈరోజు అజిత్–షాలిని జంట తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నారు. సోషల్ మీడియాలో వారికి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

వీరి ప్రేమకథ గురించి ఇప్పుడు చూద్దాం. శరణ్ దర్శకత్వంలో వచ్చిన 'అమర్కళం' సినిమాలో నటించినప్పుడు అజిత్–షాలినిల మధ్య ప్రేమ చిగురించింది. షాలినిని చూసిన మొదటి రోజే ఆమెపై ప్రేమలో పడ్డారట అజిత్. కానీ ఆ ప్రేమను బయటపెట్టకుండా ఉన్నారట. ఒక



సన్నివేశం చిత్రీకరణ సమయంలో, అనుకోకుండా షాలిని చేతిని కట్ చేశారట అజిత్. ఆమె చేతి నుండి రక్తం రావడంతో భయపడిన అజిత్ ఆమెను ఆసుపత్రిలో చేర్పించడమే కాకుండా, ఆమెతోనే ఉండి జాగ్రత్తగా చూసుకున్నారట.అజిత్ తనపై శ్రద్ధ చూపడం చూసి షాలినికి కూడా అతనిపై ప్రేమ చిగురించింది. షాలినిని ప్రేమించేస్తానేమోనని దర్శకుడు శరణ్ దగ్గరే అజిత్ బాహాటంగా చెప్పారట. తర్వాత షాలిని పాడిన 'సొంత కంఠంలో పాట' అనే పాట విడుదల కాకముందే అజిత్‌కు వినిపించారట. ఆ పాట అజిత్‌కు నచ్చడంతో దాన్ని రిపీట్ మోడ్‌లో వినడం మొదలుపెట్టారట. షాలినిపై అజిత్‌కు ప్రేమ పెరగడానికి ఈ పాట కూడా ఒక కారణమట.

తర్వాత వేరే మార్గం లేక షాలిని దగ్గరికే వెళ్లి ప్రపోజ్ చేశారట అజిత్. ఆమె కూడా ఓకే చెప్పి, తన తండ్రి దగ్గరకు వచ్చి మాట్లాడమని చెప్పిందట. తర్వాత ఇద్దరూ ఇంట్లో అంగీకారం తీసుకున్న తర్వాత 2000 ఏప్రిల్ 24న వీరిద్దరికీ వివాహం జరిగింది. ఇందులో మొత్తం సినీ పరిశ్రమ పాల్గొని అజిత్–షాలినిలను ఆశీర్వదించింది. ఈ జంటకు అనోష్క అనే కుమార్తె, ఆద్విక్ అనే కుమారుడు ఉన్నారు. ఇటీవల కార్ రేసుల్లో వరుసగా 3 విజయాలు సాధించి కప్పును గెలుచుకున్న ఆనందంలో తన 25వ వివాహ వార్షికోత్సవాన్ని కూడా సంతోషంగా జరుపుకుంటున్నారు అజిత్ కుమార్.

## జీవితంలో బిగ్ బాస్ జోలికి వెళ్ళను ఆ చాప్టర్ ముగిసింది



నేచురల్ స్టార్ నాని నటించిన మోస్ట్ వయలెంట్ మూవీ హిట్ 3 మే 1 న గ్రాండ్ రిలీజ్ కి రెడీ అవుతోంది. దీనితో నాని హిట్ 3 చిత్రాన్ని ప్రమోట్ చేస్తూ బిజీగా గడుపుతున్నారు. హిట్ 3 ప్రమోషన్స్ లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో నాని బిగ్ బాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. నాని గతంలో బిగ్ బాస్ సీజన్ 2కి హోస్ట్ గా చేసిన సంగతి తెలిసిందే.బిగ్ బాస్ సీజన్ 1కి యంగ్ టైగర్ ఎన్టీఆర్ హోస్ట్ గా చేశారు. ఆ తర్వాత సీజన్ 2కి హోస్ట్ గా నాని చేయడం విశేషం. సీజన్ 3 నుంచి కింగ్ నాగార్జున హోస్ట్ గా కొనసాగుతున్నారు. ఇప్పటి వరకు బిగ్ బాస్ తెలుగు షో 8 సీజన్లు పూర్తి చేసుకుంది. త్వరలో సీజన్ 9 ప్రారంభం అవుతుంది. ఈ టైంలో నాని బిగ్ బాస్ గురించి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. గతంలో బిగ్ బాస్ షోకి హోస్ట్ గా చేశారు. మళ్ళీ బిగ్ బాస్ హోస్ట్ గా మారే ఛాన్స్ ఉందా అని యాంకర్ ప్రశ్నించగా నాని రియాక్ట్ అయ్యారు. నాని మాట్లాడుతూ..బిగ్ బాస్ చాప్టర్ ముగిసింది.. ఇక దాని జోలికి వెళ్ళను. నా జీవితంలో బిగ్ బాస్ అనేది ఒక ఎక్స్పీరియన్స్. బయట ప్రపంచాన్ని నాకు బిగ్ బాస్ డిఫెరెంట్ గా చూపించింది. నేను నార్మల్ గేమ్ అనుకుని బిగ్ బాస్ 2 హోస్ట్ గా వెళ్ళా. కానీ దానిలో చాలా ఎమోషన్స్ ఇన్వాల్వ్ అయి ఉన్నాయి.

నాని హోస్ట్ చేసిన బిగ్ బాస్ సీజన్ 2లో కౌశల్ విజేతగా నిలిచారు. రన్నరప్ గా సింగర్ గీతా మాధురి నిలిచారు. నాని నటించిన హిట్ 3 చిత్రం శైలేష్ కొలను దర్శకత్వంలో రూపొందింది. ఈ మూవీలో కెజిఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటించారు. హిట్ ఫ్రాంచైజీలో భాగంగా హిట్ 3 రూపొందింది. నాని హిట్ 3లో మోస్ట్ వయలెంట్ అవతార్ లో కనిపించబోతున్నారు. నాని పాత్ర పేరు అర్జున్ సర్కార్. ఇటీవల విడుదలైన ట్రైలర్ అంచనాలు పెంచేసింది. ఈ చిత్రంలో ఉన్న వయలెంట్ సీన్స్ వల్ల చిన్నపిల్లలతో చూడవద్దని నాని ముందే చెప్పారు.


## పాకిస్తానీ నటుడితో రొమాన్స్
### వాణి కపూర్ సినిమాపై నిషేధం

వాణీ కపూర్ సరసన పాకిస్థానీ నటుడు ఫవాద్ ఖాన్ 'అబీర్ గులాల్'తో బాలీవుడ్‌లోకి రీఎంట్రీ ఇవ్వనున్నారు. ఈ సినిమా మే 9, 2025న విడుదల కావాల్సి ఉండగా, పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్‌లో విడుదల కావడం కష్టమే. ఈ ప్రాజెక్ట్ పట్ల ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా మారింది. సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి.'అబీర్ గులాల్' నుంచి 'ఖుదాయా ఇష్క్', 'ఆంగ్రేజీ రంగరసియా' పాటలను యూట్యూబ్ ఇండియా నుంచి తొలగించారు. ఈ రెండు పాటలకు అధికారిక సంగీత హక్కులు కలిగిన సరిగమ వీటిని విడుదల చేసింది. అలాగే, నిర్మాణ సంస్థ ఎ రిచర్ లెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ కూడా తన అధికారిక ఛానెల్ నుంచి ఈ పాటలను తొలగించింది. ఈ పాటల తొలగింపుపై నిర్మాతలు లేదా ప్రధాన నటులు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.వాణీ కపూర్, ఫవాద్ ఖాన్ ఉన్న ప్రమోషనల్ వీడియోను తొలగించారు. పహల్గాం దుర్ఘటన జరిగిన ఏప్రిల్ 22న ఆమె ఈ వీడియోను షేర్ చేశారు. మొదట ఆమె మౌనం వహించడంపై విమర్శలు వచ్చాయి. బాధితుల కుటుంబాలకు మద్దతుగా ఆమె ప్రకటన విడుదల చేశారు. హ్యాష్‌ట్యాగ్‌తో బహిష్కరణ ఉద్యమం తీవ్రమైంది. అధ్యక్షుడు బిఎన్ తివారీ సినిమా విడుదలను వ్యతిరేకించారు. పాకిస్థానీ నటులతో కలిసి పనిచేసే భారతీయ కళాకారులకు పరిశ్రమ నుంచి వ్యతిరేకత ఎదురవుతుందని అధ్యక్షుడు అశోక్ పండిట్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో 'అబీర్ గులాల్' భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది.



## మెగాస్టార్ చిరంజీవి సినిమాలో విలన్ గా టాలీవుడ్ యంగ్ హీరో

మెగాస్టార్ చిరంజీవి – డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబోలో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. రీసెంట్ గానే ఉగాది పర్వదినం సందర్భంగా పూజా కార్యక్రమాలతో ఈ చిత్రాన్ని ప్రారంభించారు. కామెడీ ఎంటర్ టైనర్ గా ఈ చిత్రం రూపొందనున్న ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇక ఈ మూవీకి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా.. ఈ చిత్రంలో ఇద్దరు హీరోయిన్స్ ఉంటారని టాక్ నడుస్తోంది.అలానే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ మాత్రం జూన్ నుంచి ప్రారంభం కానున్నట్లు సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. వచ్చే సంక్రాంతికి ఈ సినిమాను విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఈ మూవీ కోసం చిరు 90 రోజుల కాల్ షీట్ ఇచ్చినట్లు చెబుతున్నారు. వరుస హిట్స్ తో ఉన్న అనిల్ రావిపూడి మెగాస్టార్ తో సినిమా కోసం గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. సంక్రాంతికి వస్తున్నాం మూవీతో భారీ హిట్ అందుకున్న అనిల్.. చిరు



సినిమాతో ఆ రికార్డులని బ్రేక్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికర వార్త ఫిల్మ్ వర్గాల్లో చక్కర్లు కొడుతుంది.ఈ చిత్రంలో మెగాస్టార్ తో వింటేజ్ కామెడీ పండించడంతో పాటు యాక్షన్ కూడా అదే రేంజ్ లో ఉండేలా డైరెక్టర్ అనిల్ రావిపూడి జాగ్రత్తలు తీసుకుంటున్నారట. అందులో భాగంగానే మెగాస్టార్ పాత్రకు ధీటుగా విలన్ పాత్ర ఉండబోతుందని సినీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది. ఈ మేరకు ఈ సినిమాలో యంగ్ హీరో కార్తికేయ విలన్ పాత్రలో నటించనున్నట్లు టాక్ వినిపిస్తుంది. కార్తికేయ చిరంజీవికి వీరాభిమాని అని అందరికీ తెలిసిందే. అవార్డ్ ఫంక్షన్ లోనూ ఆయన ఎంత భావోద్వేగానికి లోనయ్యారూ గుర్తు ఉండే ఉంటుంది. అలానే కార్తికేయ పెళ్లిలో సైతం చిరు సందడి చేశారు. దీంతోనే అనిల్ చెప్పిన స్క్రీపట కూడా నచ్చడంతో కార్తికేయ సినిమాకు ఓకే చెప్పారని అంటున్నారు. అయితే దీనిపై ఇంకా సరైన క్లారిటీ రావాల్సి ఉంది.ఇక ఆర్ఎక్స్ 100 సినిమాతో హీరోగా టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చాడు కార్తికేయ. ఫస్ట్ మూవీతోనే భారీ హిట్ కొట్టిన ఈ యంగ్ హీరో.. ఆ తర్వాత పలు చిత్రాలతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.

## హీరోయిన్ త్రిషతో పాటు రెండు నెలలు పహల్గాంలోనే ఉన్న స్టార్ హీరో



విజయ్ బ్లాక్‌బస్టర్ మూవీ పహల్గాంలో చిత్రీకరణ : చిన్న స్విట్జర్లాండ్ అని పిలువబడే కాశ్మీర్‌లో ప్రధాన పర్యాటక ప్రదేశం పహల్గాం. అక్కడే ఇటీవల ఉగ్రవాదులు దాడి చేశారు. ఈ దాడిలో 26 మంది పర్యాటకులు దుర్మరణం చెందారు. ఈ దారుణ ఘటన దేశాన్నే కుదిపేసింది. ఈ దాడి కారణంగా కాశ్మీర్‌లో భద్రత కట్టుదిట్టం చేశారు. అలాగే అక్కడికి వెళ్లిన పర్యాటకులు కూడా తమ పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వస్థలాలకు తిరిగి వస్తున్నారు. దీంతో రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాల్లో జనం కిక్కిరిసిపోయారు.వేసవిలో కాశ్మీర్‌కు వచ్చే పర్యాటకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. కానీ ఈ దాడి వల్ల పర్యాటకుల సంఖ్య తగ్గింది. కాశ్మీర్ అందాలే దీనికి కారణం. పహల్గాంలో పర్యాటకులను ఆకర్షించే ప్రదేశాలున్నాయి. అక్కడ చాలా సినిమాలు చిత్రీకరించారు.లియో మూవీ పహల్గాంలో చిత్రీకరణపహల్గాంలో చిత్రీకరించిన విజయ్ సినిమావిజయ్ నటించిన బ్లాక్‌బస్టర్ హిట్ సినిమా లియో కాశ్మీర్‌లోని పహల్గాంలో చిత్రీకరించబడింది. 2023లో లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలోని చాలా సన్నివేశాలు కాశ్మీర్‌లో చిత్రీకరించారు. చిత్ర బృందం రెండు నెలలు కాశ్మీర్‌లో ఉన్నారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com